# <u>సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.30-09-2021 గురువారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c,
విజయవాడ, తేది.22-09-2021. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/430- ది.15-07-2021 గురువారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు, ది.19-07-2021న గల ఆస్తిపన్ను పై ప్రత్యేక సమావేశము, ది.28-07-2021న ఆస్తిపన్ను పై జరిగిన ప్రత్యేక సమావేశము, ది.30-07-2021న 2వ డిప్యూటీ మేయరు ఎన్నిక కొరకు ప్రత్యేక సమావేశము మరియు ది.28-08-2021న కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక కొరకు జరిగిన ప్రత్యేక సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/431- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/432- విజయవాడ నగరపాలక సంస్థ నందలి 23వ డివిజన్ గవర్నర్ పేట నందు నగర నడిబొడ్డున గల సి.వి.ఆర్ షాపింగ్ కాంప్లెక్స్ ను 2002వ సంవత్సరము నందు నిర్మించుట జరిగినది. ప్రస్తుతము వున్న కాంప్లెక్స్ కేవలం సెల్లార్ పార్కింగ్ కొరకు మరియు గ్రౌండ్ ఫ్లోర్ 40 షాపులు నిర్మాణము జరిగియున్నది.

అధికారుల ఆదేశముల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థికాభివృద్ధి కొరకు మరియు భవిష్యత్తు అవసరముల దృష్ట్యా మొదటి అంతస్తు షాపుల నిర్మాణము కొరకు అంచనాలు తయారు చేయబడినవి.

ఈ ప్రతిపాదిత మొదటి అంతస్తు నిర్మాణము నందు తూర్పు వైపు 22 షాపులు మరియు పడమర వైపు 24 షాపులు వెరసి మొత్తము 46 షాపులకు (ఒక్కొక్క షాపు సైజు 3.35m x 5.10m) అంచనాలు రూ.156.17 లక్షలకు తయారు చేయబడినవి.

| Sl.No. | Name of the Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of 1st Floor Building on CVR Shopping Complex in Governorpet in 23rd Division | 156.17 |

కావున పైన తెలుపబడిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణమునకు అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదము మరియు e-ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలుచుటకు ప్రతిపాదన ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc. E11-100633/2021)

(కౌన్సిల్ వారి తీర్మానము నెంబర్లు 2, తేది.17-04-2021 మరియు 280, తేది.15-07-2021 లందు వాయిదా వేయడమైనది.)

4/433- విజయవాడ నగరపాలక సంస్థ వర్కు డివిజన్-3 పరిధిలో హైటెన్షన్ లైన్ రోడ్డు కరెన్సీ నగర్ మెయిన్ రోడ్డు నుండి ఏపిఐఐసి కాలనీ మెయిన్ రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మాణం జరిగినది. మరియు ఏపిఐఐసి కాలనీ మెయిన్ రోడ్డు నుండి గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు వరకు స్థల వివాదాలు మరియు ఆటంకములు వుండుట వలన రోడ్డు నిర్మాణం జరిగియుండలేదు మరియు హైటెన్షన్ రోడ్డు ట్రాఫిక్ మళ్లించుటకు ప్రధాన రహదారి.

కావున ఇందు నిమిత్తం ఎగ్జిక్యూటివ్ అధికారివారు హైటెన్షన్ రోడ్డు ఏపిఐఐసి కాలనీ మెయిన్ రోడ్డు నుండి గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు వరకు వున్న ఆటంకములను మరియు స్థల వివాదములను పరిష్కరించి తారు రోడ్డు వేయవలసిందిగా చీఫ్ ఇంజనీర్ గారికి, సిటి ప్లానర్ గారికి ఆదేశములు ఇవ్వటం జరిగినది.

ఇందు నిమిత్తం చీఫ్ ఇంజనీర్ గారు, సిటి ప్లానర్ గారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారు మరియు స్థల యజమాని గారితో ఏపిఐఐసి కాలనీ మెయిన్ రోడ్డు నుండి గురునానక్ కాలనీ వరకు వున్న రోడ్డును పరిశీలించి స్థల యజమాని గారితో చర్చలు జరిపి ఆ రోడ్డు వేయుటకు అనుమతి కోరియున్నారు.

కావున ఇందు నిమిత్తం ఎగ్జిక్యూటివ్ అధికారి వారి ఆదేశాలు అనుసరించి ఏపిఐఐసి కాలనీ మెయిన్ రోడ్డు నుండి గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు వరకు ఈ క్రింది విధముగా తెలుపబడిన పనులు, ఆయా పనులకెదురుగా చూపబడిన అంచనాల విలువ ప్రకారము ప్రతిపాదనలు తయారు చేసి కౌన్సిల్ వారి ముందువుంచడమైనది.

| S. No | Div no | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 2 | Providing B T Road with hot mix process to High Tension Line Road from APIIC Colony main road to Gurunanak colony main road (Besides NAC Kalyanamandapam) in 2nd Division | 106,56,000.00 |
| | | **Total** | **106,56,000.00** |

పైన తెలుపబడిన పనులు చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా సదరు పనులు ఆయా పనులు ఎదురుగా చూపబడిన అంచనా విలువల ప్రకారము పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది. సదరు ఖర్చు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి భరించుటకు అనుమతి కోరడమైనది.

(Rc.EE-III-115637/2020)

(కౌన్సిల్ వారి తీర్మానము నెంబర్లు 3, తేది.17-04-2021 మరియు 281, తేది.15-07-2021 లందు వాయిదా వేయడమైనది.)

5/434- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన NTR కమర్షియల్ కాంప్లెక్స్ నందలి మొదటి అంతస్తులో నిర్మించిన షాపులలో ఇంకనూ లీజుకు ఇవ్వవలసిన 43 షాపులకు ప్రభుత్వము వారు G.O.Ms.No.21, M.A. & U.D. (J2) Department, dt.18-01-2013 నందు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారము నిర్మాణము చేయబడిన ఏరియా మరియు నిర్మాణమునకు అయిన ఖర్చు ప్రాతిపదికన లెక్కించగా గుడ్ విల్ అప్ సెట్ వాల్యూ చ.అ.కు రూ.2,454.44 పై. లుగా మరియు రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు నిర్ణయించిన ప్రకారము సదరు కాంప్లెక్స్ ప్రాంతము నందు గల స్థలము విలువ నందు 10% గా గల మొత్తమును నిర్మాణము చేసిన ఏరియాకు లెక్కించగా చ.అ.కు నెలకు అద్దె రూ.1,010.18 పై. లుగా వచ్చినందున సదరు రేట్ల ప్రకారము గుడ్ విల్ అప్ సెట్ వాల్యూ మరియు అద్దె నిర్ణయిస్తూ (గుడ్ విల్ మరియు అద్దె లెక్కింపు పత్రములను జత చేయడమైనది) ప్రస్తుతము ఖాళీ గా వున్న 43 షాపులకు టెండర్-కం-ఓపెన్ ఆక్షన్ నిర్వహించుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N3-135579/2016)

(కౌన్సిల్ వారి తీర్మానము నెంబర్లు 6, తేది.17-04-2021 మరియు 282, తేది.15-07-2021 లందు వాయిదా వేయడమైనది)

6/435- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల రామవరప్పాడు రింగ్ నుండి గన్నవరం విమానాశ్రయం వరకు గల జాతీయ రహదారి నెం.16కు ఉత్తరము మరియు దక్షిణము వైపు గల గ్రీన్ బెల్ట్ మరియు సెంట్రల్ మీడియన్ యందు ఎండిపోయిన మరియు పాడై పోయిన మొక్కల స్థానములో కొత్తగా మొక్కలను ఏర్పాటు చేసి, పచ్చదనమును పరిరక్షించుట మరియు వాటి నిర్వహణ చేపట్టవలసి యున్నది. తరుచుగా ఈ రహదారి నందు గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు, ఇతర ప్రముఖులు మొదలైన వారు గన్నవరం విమానాశ్రయమునకు ప్రయాణము చేయుచున్నందున, పచ్చదనమును పరిరక్షింపవలసి యున్నది. ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు సదరు పనిని చేయుటకు తయారు చేసిన అంచనాలలో మొక్కలు నాటుట, గోతులు తీయుట, మూడు నెలలకు నిర్వహణ చేయుటకు గాను పన్నులతో కలిపి రూ.200.00 లక్షలు వచ్చియున్నది. మొత్తము 9 కి.మీ.ల పొడవు గల రహదారి నందు, 8000 చ.మీ. ఉత్తరము వైపున, 6000 చ.మీ. దక్షిణం వైపున, 4200 చ.మీ. సెంట్రల్ మీడియన్ నందు పాడైపోయిన పచ్చదనమును పునరుద్ధరించ వలసియున్నది.

సదరు పనిని పునరుద్ధరించి మరియు వాటి నిర్వహణకు గాను తయారు చేయబడిన అంచనా విలువ మొత్తము రూ.200.00 లక్షలు. ఈ మొత్తమును నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు గాను ప్రతిపాదనలు కౌన్సిల్ వారి ముందు వుంచుచూ, తదుపరి ఈ పనికి అగు ఖర్చు మొత్తమును రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి రాబట్టుటకు అనుమతి కోరుచూ, సదరు పనిని ప్రస్తుతము నగరపాలక సంస్థ సాధారణ నిధుల

నుండి మంజూరు చేయుట కొరకు తగు చర్యలు నిమిత్తము కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది.

(Rc.E3-PD-III(Parks)-110021/2021)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.418, తేది.15-07-2021 నందు వాయిదా వేయడమైనది)

7/436- లేటు పరిషపోగు ఆనంద్ మరియు దాస్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సర్కిల్ -1 పరిధిలోని ఎ.ఇ-1 **(**ఎలక్ట్రికల్) వాటర్ సప్లై సెక్షన్ లోని డా.కె.ఎల్.రావు హెడ్ వాటర్ వర్క్స్ నందు ఫిల్టర్ బెడ్ ఆపరేటర్ గా అవుట్ సోర్సింగ్ ఉద్యోగము చేయుచు అనారోగ్య కారణం వలన ది.**13.05.2021** న మరణించినందున గవర్నమెంట్ ఆర్డర్ (ఎమ్.ఎస్)-**25,** తేది.**18.02.2019** ప్రకారం భార్య అయిన పరిషపోగు రాజకుమారి గారికి రూ.**2.00** లక్షలు ఎక్స్-గ్రేషియా ఇచ్చుటకు వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E6-111578/2021)

8/437- లేటు భీమన పాండురంగ పవన్ కుమార్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సర్కిల్-**1** పరిధిలోని ఎ.ఇ-**1 (**ఎలక్ట్రికల్) వాటర్ సప్లై సెక్షన్ లోని డా.కె.ఎల్.రావు హెడ్ వాటర్ వర్క్స్ నందు ల్యాబ్ టెక్నీషియన్ గా అవుట్ సోరింగ్ ఉద్యోగము చేయుచు అనారోగ్య కారణం వలన ది.**26.04.2021**న మరణించినందున గవర్నమెంట్ ఆర్డర్ (ఎమ్.ఎస్)**–25,** తేది.**18.02.2019** ప్రకారం భార్య అయిన గుడివాడ లక్ష్మీ సుజాత గారికి రూ.**2.00** లక్షలు ఎక్స్-గ్రేషియా ఇచ్చుటకు వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E6-110306/2021)

9/438- విజయవాడ నగరపాలక సంస్థ నందు ప్రతిరోజు సుమారుగా **550** నుండి 600 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పన్నమగుచున్నది. తదుపరి ఈ చెత్తను నగరములో వివిధ వార్డుల యందు ఉంచిన డంపర్ మరియు కంపాక్టర్ బిన్నులు నిండిన పిదప డంపర్ ప్లేసర్ మరియు కంపాక్టర్ వాహనముల ద్వారా సింగ్ నగర్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ మరియు ఆటోనగర్ ట్రాన్స్ ఫర్ స్టేషన్లకు తరలించి చెత్తను బిగ్ టిప్పర్ వాహనాల ద్వారా పాతపాడు డంపింగ్ యార్డ్ కు తరలించుట జరుగుచున్నది.

డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆదేశానుసారము పురపాలక సంఘము / నగరపాలక సంస్థల నుండి ఉత్పన్నమగు వ్యర్ధముల నుండి విద్యుత్ ఉత్పత్తి చేయు ప్రాజెక్ట్ ను స్థాపించుటకు గాను 06-02-2016 అగ్రిమెంట్ ప్రకారముగా జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్, (గుంటూరు) లిమిటెడ్ ను ఎంపిక చేయుట జరిగినది. కౌన్సిల్ వారి **C.R.No.**81/325, తేది.03-11-2015 ఆమోదము ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ లోని 64 డివిజన్ల నుండి రోజుకు ఉత్పన్నమగుచున్న సుమారుగా **525** మెట్రిక్ టన్నుల చెత్తను విజయవాడ నుండి జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్, (గుంటూరు) లిమిటెడ్ కు నగరపాలక సంస్థ స్వంత రవాణా ఖర్చులతో చెత్తను తరలించవలసి ఉన్నది. ప్రస్తుతం

నగరపాలక సంస్థ యొక్క సొంత బిగ్ టిప్పర్ వాహనములకు తరుచు రిపేర్లు వచ్చుచున్నందున రోజు ఉత్పన్నమగుచున్న చెత్తను జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్, (గుంటూరు) లిమిటెడ్ కు తరలించుట కష్టతరమగును. ఎందుకనగా వాహనాలు 2009 మరియు 2011 మోడల్ వాహనాలు / 2.50 లక్షల కిలోమీటర్ల పైన తిరిగిన వాహనాలు అగుటవలన.

కావున నగరంలో ఉత్పనమగుచున్న చెత్తను సింగ్ నగర్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ మరియు ఆటోనగర్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ల నుండి జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్, (గుంటూరు) లిమిటెడ్ కు అగ్రిమెంట్ 6.3 క్లాజ్ ప్రకారముగా నగరములో ఉత్పన్నమగుచున్న 150 **TPD** చెత్తను తరలించుట కొరకు, బిగ్ టిప్పర్ వాహనములకు అద్దె ప్రాతిపదికన 1 కిలోమీటర్ నకు 1 టన్ను నకు రూ.**8.80** లకు (అద్దె ఛార్జీలు, డ్రైవర్ల, క్లీనర్ల వేతనాలు మరియు అన్ని ఇంధనములు, టోల్ ఛార్జీలతో సహా) సప్లయర్ ల ద్వారా కొటేషన్ తీసుకొనగా, వాటిలో తక్కువ కోట్ చేసిన రేట్ ఆదారముగా **4** నెలలకు అంచనాలు తయారు చేయడమైనది. అంచనాల విలువ రూ.**7**9,20,000/- లుగా వచ్చియున్నది.

కావున పైన పేర్కొనబడిన విధంగా 150 **TPD** చెత్తను సింగ్ నగర్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ మరియు ఆటోనగర్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ల నుండి జిందాల్ ప్లాంట్ నాయుడు పేట, గుంటూరు జిల్లాకు బిగ్ టిప్పర్ ద్వారా 1 కిలోమీటర్ నకు 1 టన్ను నకు రూ.**8.80** లకు (అద్దె ఛార్జీలు, డ్రైవర్ల, క్లీనర్ల వేతనాలు మరియు అన్ని ఇంధనములు, టోల్ ఛార్జీలతో సహా) తరలించుటకు గాను అగు అంచనాల విలువ రూ.**79.20** లక్షలకు పరిపాలనా ఆమోదము కొరకు టెండర్ పిలుచుటకు మరియు ఈ అంచనా మొత్తం నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు చేపట్టిన ముందస్తు చర్యల ర్యాటిఫికేషన్ నిమిత్తం తయారు చేసిన ప్రియాంబులును ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.V1-112121/2021)

10/439- **కమిషనర్ మరియు** డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గుంటూరు, వారి ప్రొసీడింగ్స్ నెం.Roc.No.1175034/2020-Q2-2, తేది:05-05-2021 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు 15వ ఆర్థిక సంఘ నిధులు 2020-21 సం.II నకు 2nd Instalment (Air Quality) నకు గాను **రూ.31,00,00,000/-** కేటాయించినారు. సదరు నిధులతో వాయు కాలుష్య నివారణ మరియు పరిసరములలో గాలి నాణ్యతను పెంపొందించుటకు సంబంధించిన పనులకు అనగా కాలవ ప్రక్క రహదారుల వెంబడి బ్రిక్ లైనింగ్ ఏర్పాటు చేసి మొక్కలను పెంచుట మరియు యంత్రముల ద్వారా రోడ్లపైనున్న దుమ్మును తొలగించుట మొదలగు పనులను చేపట్టవలసినదిగా తెలియచేసినారు. అందుపై పనులు ప్రతిపాదించి సదరు ప్రతిపాదనలు **(A.D.P.)** పరిపాలనా మంజూరు నిమిత్తము ప్రభుత్వము వారికి సమర్పించవలసియున్నది.

కావున ఈ క్రింది తెలిపిన విధముగా నిర్దిష్టమైన ప్రతిపాదనలు, పనియొక్క పేరు మరియు వాటి అంచనా విలువతో సమర్పించడమైనది.

| Sector | S.No. | Name of the Work | Estimated Cost in Rupees |
|---|---|---|---|
| Air Quality improvement (RD 1.1) | 1 | Supply and delivery of 2 Nos of Tracked Excavator of 80HP and above capacity BS-IV Model with a bucket capacity of 0.65 Cum and above for sanitation purpose (i.e., Lifting of garbage and construction & demolition wate, Main stream drain cleaning etc.,) to Vijayawada Municipal Corporation | 104.00 |
| Air Quality improvement (RD 1.4) | 2 | Providing BT Road with hot mix process in Iron yard balance roads for Dust free roads | 300.00 |
| Air Quality improvement (RD 1.4) | 3 | Providing BT Road with hot mix process to Chaitanya apartment road in ward no 41 for Dust free roads | 25.00 |
| Air Quality improvement (RD 1.4) | 4 | Providing BT Roads with hot mix process in Kedereswarapeta 34th division for Dust free roads | 50.00 |
| Air Quality improvement (RD 1.4) | 5 | Providing BT Roads with hot mix process in Bommareddy Seetha Reddy Colony in 43rd division, 41st division Dargah plots Main Road and 45th division Joji Nagar Cross roads for Dust free roads | 109.00 |
| Air Quality improvement (RD 1.4) | 6 | Providing BT Roads with hot mix process to Internal roads of Vinayak Nagar in 30th division. | 175.00 |
| Air Quality improvement (RD 1.4) | 7 | Providing BT Roads with hot mix process to balance roads of GVR Nagar & Davu Buchaiah colony in 30th division. | 100.00 |
| Air Quality improvement (RD 1.4) | 8 | Providing BT With Hot mix process to balance roads of Bharat Matha internal roads in 58th division | 180.00 |
| Air Quality improvement (RD 1.4) | 9 | Providing BT With Hot mix process to Bund Road from Pipula road junction to UDA colony (Hosanna Mandir road) in 63rd division | 125.00 |
| Air Quality improvement (RD 1.4) | 10 | Providing BT With Hot mix process to internal Roads of Doctors Colony in 63rd division. | 120.00 |
| Air Quality improvement (RD 1.7) | 11 | Providing End to end road with Paver blocks to Mahita public School Road from A convention Road to railway reservation road and railway reservation continuation road up to (24X7) channel office road in 9th Division | 31.00 |
| Air Quality improvement (RD 1.7) | 12 | Providing End to end road with Paver blocks from Jyothi Convention Hall to ICICI bank back side road and Mythri Nagar main road in 9th Division | 32.00 |
| Air Quality improvement (RD 1.7) | 13 | Providing End to end road with Paver blocks from Paturi Naga Bhushanam park to Eenadu main road in 9th Division | 19.00 |
| Air Quality improvement (RD 1.7) | 14 | Providing End to end road with Paver blocks to Raja Rajeswari temple road from Darsipet junction to NSM school road and Venkateshwara swamy temple to NSM school gate in 14th Division | 29.00 |
| Air Quality improvement (RD 1.7) | 15 | Providing End to end road with Paver blocks to Donka Road from MG road to Yanamalakuduru Bridge in 14th Division | 25.00 |

| Sector | S.No. | Name of the Work | Estimated Cost in Rupees |
|---|---|---|---|
| Air Quality improvement (RD 1.7) | 16 | Providing End to end road with Paver blocks to JD Nagar main Road from MG road to Lakshmipati Nagar in 13th Division | 36.00 |
| Air Quality improvement (RD 1.7) | 17 | Providing End to end road with Paver blocks to Mega Township Road from Yanamala kuduru road to RTC colony road in 13th Division | 16.00 |
| Air Quality improvement (RD 1.7) | 18 | Providing End to end road with Paver blocks to New RTC colony main Road from MG road to VV Ramarao road in 13th Division | 16.00 |
| Air Quality improvement (RD 1.7) | 19 | Providing End to end road with Paver blocks to Siris Back side Road from Yanamalakuduru main road to Kanuru border and Chowdary pet main road from Siris back side road to Ayyappa Nagar main road in 12th Division | 105.00 |
| Air Quality improvement (RD 1.7) | 20 | Providing End to end road with Paver blocks to Nehru Road from Ayyappa Nagar main road to Dead End in 12th Division | 27.00 |
| Air Quality improvement (RD 1.7) | 21 | Providing End to end road with Paver blocks to Malaya swamy road from Yanamalakuduru road to Ramalayam in 12th Division | 29.00 |
| Air Quality improvement (RD 1.9) | 22 | Providing Water Fountain at major traffic intersections at various places in VMC area | 170.00 |
| Air Quality improvement (RD 1.10) | 23 | Widening and Providing Pavers to RTC work shop from NH-9 to By-pass Road for Dust free roads | 300.00 |
| Air Quality improvement (RD 1.10) | 24 | Widening and Providing Pavers to Telephone colony road from RTC work shop to dead end for Dust free roads | 40.00 |
| Air Quality improvement (RD 1.10 & RD 1.4) | 25 | Widening Road and Providing BT Road with hot mix process to Railway station West Bypass Road (Nehru Road) from Convent Road to Muslim Burial ground for Dust free roads | 30.00 |
| Air Quality improvement (RD 2.2) | 26 | Providing Paver Blocks to Widening portion of Service Road from Good Morning Hotel (Ranigari Thota) to Skew Bridge in 16th & 17th Divisions. | 165.00 |
| Air Quality improvement (RD 2.2) | 27 | Supply and Delivery of 4 Nos of BS-VI, 4-Cylinder Engine Chassis for bearing load capacity of 12.99 MT and above with 8000 Litres capacity of Tanker with water sprinkler for green buffers maintenance Vijayawada Municipal Corporation | 105.00 |
| Air Quality improvement (RD 2.2) | 28 | Supply and Delivery of 8 Nos Tractor with Trailer Mounted with Tanker of capacity 4000 KL with water sprinkler attached for green buffers maintenance in Vijayawada Municipal Corporation | 75.00 |
| Air Quality Improvement (VE 7.2) | 29 | Synchronize traffic movements/Introduce Intelligent traffic management system for lane-driving | 500.00 |
| Air Quality Improvement (CB 3.3 & | 30 | Capacity Building -Training & skill development and Assessment of sources (1%) | 31.00 |

| Sector | S.No. | Name of the Work | Estimated Cost in Rupees |
|---|---|---|---|
| CB 4.1) | | | |
| Air Quality Improvement (VE 8, PO 1.2, PO 1.4) | 31 | Public Outreach: Launch of public awareness campaigns (1%) for air pollution control, etc. | 31.00 |
| | | **Total** | **3100.00** |

కావున పైన తెలిపిన విధముగా 29 పనుల అంచనాల విలువ మొత్తము **రూ.31,00,00,000/- (ముప్పై ఒక్క కోట్ల రూపాయలకు)** తయారు చేయడమైనది.

ఈ యొక్క పనులను గౌII మేయర్ గారి యొక్క ముందస్తు అనుమతిని Dt:31.08.2021 న తీసుకొని ADP ని ప్రభుత్వము వారి పరిపాలన ఆమోదము కొరకు పంపడమైనది.

ఇందు పై తెలిపిన S.No.1 నుండి 29 పనులకు తయారుచేసిన అంచనాలను (Including Capacity Building & Public Out Reach) 15వ ఆర్ధిక సంఘము 2020-21 సంవత్సరమునకు విజయవాడ నగరపాలక సంస్థ వారికి మంజూరు చేసిన 2nd Instalment (Air Quality) **రూ.31,00,00,000/-** నిధులతో చేపట్టుటకు ADP ని పరిపాలన మంజూరు కొరకు ప్రభుత్వము వారికి పంపుటకు ముందస్తుగా తీసుకున్న చర్యలను ర్యాటిఫికేషన్ నిమిత్తము తయారుచేసిన ప్రియాంబుల్ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.CE-101682/2021)

11/440- విజయవాడ నగరపాలక సంస్థ నందు 2018-19 మరియు 2019-20 SCSP వర్క్సులకు సంబంధించి పెండింగ్ బిల్లులను విజయవాడ నగరపాలక సంస్థ యొక్క సాధారణ నిధుల నుండి ఖర్చుచేయుటకు కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు C.No.3195855/2021/01, తేది:16-07-2021 నందు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. అందుపై విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 2018-19 మరియు 2019-20 SCSP నిధుల క్రింద మంజూరు కాబడిన పనులు ఈ క్రింది విధముగా ఉన్నవి.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | మంజూరు కాబడిన పనులు | 531 nos. | వాటి విలువ | రూ.14485.45 లక్షలు |
| 2. | పూర్తయిన పనులు CFMS నందు సమర్పించబడినవి | 218 nos. | వాటి విలువ | రూ.2015.25 లక్షలు |
| 3. | పూర్తయిన పనులు CFMS నందు పేమెంట్ కాబడినవి. | 149 nos. | వాటి విలువ | రూ.1422.66 లక్షలు |
| 4. | పూర్తయిన పనులు CFMS నందు తిరస్కరించబడినవి | 96 nos. | వాటి విలువ | రూ.986.81 లక్షలు |

| | | | | |
|---|---|---|---|---|
| 5. | పూర్తయిన పనులు యొక్క పార్ట్ బిల్స్ CFMS నందు సమర్పించబడినవి | 66 nos. | వాటి విలువ | రూ.457.10 లక్షలు |
| 6. | పూర్తయిన పనులు యొక్క పార్ట్ బిల్స్ CFMS నందు పేమెంట్ కాబడినవి | 33 nos. | వాటి విలువ | రూ.174.84 లక్షలు |
| 7. | పూర్తయిన పనులు యొక్క పార్ట్ బిల్స్ CFMS నందు తిరస్కరించబడినవి | 33 nos. | వాటి విలువ | రూ.282.26 లక్షలు |
| 8. | పురోగతిలో ఉన్న పనులు CFMS నందు సమర్పించబడినవి | 13 nos. | వాటి విలువ | రూ.177.23 లక్షలు |
| 9. | పురోగతిలో ఉన్న పనులు CFMS నందు తిరస్కరించబడినవి | 30 nos. | వాటి విలువ | రూ.559.75 లక్షలు |
| 10. | ప్రభుత్వము వారు రద్దు పరిచిన పనులు (పనులు మొదలు కానివి) | 135 nos. | వాటి విలువ | రూ.8205.56 లక్షలు |
| 11. | CFMS నందు మొత్తము పేమెంట్ కాబడిన పనులు | 182 nos. | వాటి విలువ | రూ.1597.50 లక్షలు |
| 12. | నగర పాలక సంస్థ యొక్క సాధారణ నిధుల నుండి చెల్లించవలసిన పనులు | 159 nos. | వాటి విలువ | రూ.1828.82 లక్షలు |

సర్కిల్ -1,2 & 3 పరిధిలో 159 పనులకు సంబంధించి రూ.1828.82 లక్షల బిల్లులు చెల్లించవలసివున్నవి. ప్రభుత్వము వారి ఉత్తర్వులను అనుసరించి ఆ బిల్లులను కౌన్సిల్ వారి ఆమోదముతో నగరపాలక సంస్థ యొక్క సాధారణ నిధుల నుండి చెల్లించవలసి యున్నందున, ఆ బిల్లులను చెల్లించుటకు ఆమోదము నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.SE-114661/2021)

(ఆ పనులు యొక్క వివరములు జత పరచడమైనది)

12/441- పాఠశాల విద్యా శాఖ వారి ప్రభుత్వ ఉత్తర్వులు నెం.53, తేది.12.10.2020 ద్వారా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను అనుసరించి ఉపాధ్యాయులు ఉండవలసిన సంఖ్యను నిర్ణయించుట జరిగినది. సదరు ఉత్తర్వులను అనుసరించి విజయవాడ మునిసిపల్

కార్పోరేషన్ నందు ఉన్న 104 మునిసిపల్ స్కూళ్లలో 2021-22 విద్యా సంవత్సరమునకు గాను 221 విద్యా వాలంటీర్లను కాంట్రాక్టు పద్ధతిపై ఏప్రిల్, 2022 వరకు అనగా 7 నెలల కొరకు తీసుకొనవలసి యున్నది.

ఆయా పాఠశాలల హెడ్ మాస్టర్లు తమ తమ పాఠశాలల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉన్నత పాఠశాలల యందు 116 మందిని మరియు ఎలిమెంటరీ / అప్పర్ ప్రైమరీ స్కూళ్లలో 105 మందిని రెగ్యులర్ ఉపాధ్యాయుల కొరత ఉన్నందున విద్యా వాలంటీర్లను కాంట్రాక్టు పద్ధతిపై తీసుకొని గౌరవ వేతనం నెలకు Rs.8000/-లు (రూపాయలు ఎనిమిది వేలు మాత్రమే) చెల్లించవలసి ఉన్నది.

అంచనా వ్యయము మొత్తం :

1) ఎలిమెంటరీ మరియు ప్రైమరీ పాఠశాలలకు

105 Nos x Rs.8000/- x 7 నెలలకు : **Rs.58,80,000/-**

2) హై స్కూళ్ల కొరకు

116 Nos. x Rs.8000/- x 7 నెలలకు: **Rs.64,96,000/-**

**మొత్తం అంచనా ఖర్చు** : **Rs.1,23,76,000/-**

(రూపాయలు ఒక కోటి ఇరవై మూడు లక్షల డెబ్బై ఆరు వేలు మాత్రమే)

కావున పై తెలుపబడిన ప్రతిపాదనలు మరియు సుమారుగా వేసిన మొత్తమును విద్యా వాలంటీర్లను తాత్కాలికంగా కాంట్రాక్టు పద్ధతిపై 7 నెలల కొరకు నియమించుటకు మరియు వారి గౌరవ వేతనం నిమిత్తం Rs.1,23,76,000/-(రూపాయలు ఒక కోటి ఇరవై మూడు లక్షల డెబ్బై ఆరు వేలు మాత్రమే) లను మునిసిపల్ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు కౌన్సిల్ అనుమతి కొరకు సమర్పించడమైనది.

(ఆర్.సి.K1-127474/2018)

13/442- మునిసిపల్ కౌన్సిల్, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నకు తెలియచేయునది ఏమనగా శ్రీమతి ఆల్తి జ్యోతి, భర్త: ఇందుర్తి వెంకట కిరణ్ కుమార్, సెకండరీ గ్రేడ్ టీచర్, పొందుగుల గ్రామం, మైలవరం మండలం, కృష్ణాజిల్లా తమ దరఖాస్తు తేది.12.07.2021 నందు తాను D.S.C. 2000 పరీక్ష నందు ఎంపిక కాబడి ప్రస్తుతం MPP స్కూల్, పొందుగుల గ్రామం, మైలవరం మండలం, కృష్ణాజిల్లా నందు SGT టీచర్ గా పనిచేయుచున్నాననియు మరియు తాను కొన్ని సంవత్సరములుగా ఆర్థరైటిస్ మరియు స్పాండిలైటీస్ వ్యాధులతో బాధపడుచున్నానియు మరియు తాను విజయవాడలో ఉంటున్న గుండెజబ్బుతో చికిత్స పొందుతున్న తన తండ్రి గారికి వైద్యం నిమిత్తం తరచుగా సహాయము అవసరమైనందున తనను మానవతా ధృక్పధంతో విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ లోని ఏదయినా పాఠశాలకు బదిలీ చేయవలసిందిగా కోరి ఉన్నారు. మండల విద్యాధికారి, మైలవరం మండలం గారు ఇచ్చిన సర్వీస్ ధృవపత్రమును అనుసరించి శ్రీమతి ఆల్తి జ్యోతి, భర్త: ఐ. వెంకట కిరణ్ కుమార్, DSC 2000 నందు ఎంపిక కాబడి ప్రస్తుతము dt.16.1.2021 నుండి మండల

పరిషత్ పాఠశాల, పొందుగుల గ్రామం, మైలవరం మండలం నందు పని చేయుచున్నారని తెలియుచున్నది.

శ్రీయుత దేవాదాయ శాఖమంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్ గారు తమ D.O.Lr.No. 3144/M (Endowments)/2021, dated: 26.07.2021 నందు శ్రీమతి ఏ. జ్యోతి, SGT టీచర్, పొందుగుల గ్రామం, మైలవరం మండలం, కృష్ణాజిల్లా గారిని మెడికల్ గ్రౌండ్స్ పై ఏదయినా పాఠశాలకు బదిలీ చేయవలసిందిగా మునిసిపల్ శాఖమంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గారిని కోరియున్నారు. ప్రస్తుతం సుమారుగా 39 SGT టీచర్ పోస్టులు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు ఖాళీగా ఉన్నాయి మరియు కొన్ని పాఠశాలలలో విద్యార్ధుల సంఖ్య ఎక్కువగా ఉండి టీచర్ల కొరత తీవ్రంగా ఉన్నందున మరియు డైరెక్ట్ రిక్రూట్మెంట్ పై కొత్తటీచర్లు నూతన DSA ద్వారా వచ్చుటకు ఇంకను సమయం పట్టు విషయమును అనుసరించి శ్రీమతి ఆల్తి జ్యోతి, SGT టీచర్ విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు ప్రస్తుతం ఉన్న SGT టీచర్ల సీనియారిటీ లిస్ట్ నందు చివరి ర్యాంకు నందు తీసుకొనుటకు సిద్ధంగా ఉన్న యెడల గౌరవ దేవాదాయశాఖ మంత్రివర్యుల సిఫార్సును అనుసరించి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు ఉన్న ఏదయినా ఎలిమెంటరీ పాఠశాలకు బదిలీ కొరకు మునిసిపల్ కౌన్సిల్, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారి ఆమోదం కొరకు సమర్పించడమైనది.

(**ఆర్.సి.**K2-112639/2021)

14/443- స్వచ్ఛఆంధ్ర కార్పోరేషన్ ద్వారా స్వీపింగ్ మెషీన్లు వాహనాలను విజయవాడ నగరపాలక సంస్థకు కేటాయించి సరఫరా చేశారు. స్వీపింగ్ యంత్రాలను ఉపయోగించి ప్రధాన రహదారులు మరియు చుట్టుప్రక్కల రహదారులను శుభ్రపరచుట జరుగుచున్నది. స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ & నిర్వహణ కొరకు టెండర్లు పిలవడం జరిగినది మరియు కేటాయించిన పనుల యొక్క కాంట్రాక్టు కాలం ముగియుచున్నది. నగరపాలక సంస్థ సర్కిల్-1, 2 & 3 ప్రాంతాలలో మరియు బందర్ రోడ్ మరియు ఏలూరు రోడ్లలో శుభ్రమైన, చక్కని రహదారులను నిర్వహించడం కొరకు స్వీపింగ్ మెషీన్లు వాహనములు అవసరమున్నందున అధికారులు స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ & నిర్వహణ కొరకు టెండర్లు పిలవవలసినదిగా ఆదేశాలు ఇచ్చియున్నారు.

ఇందుమూలముగా అధికారుల ఆదేశముల మేరకు తదుపరి నిర్వహణ కోసం 4 నెలల కాలానికి స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ & నిర్వహణ కొరకు మునుపటి కుదుర్చుకున్న ఒప్పందంలో ఉన్న రేటు ఆధారంగా అంచనా ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరములు | అంచనామొత్తము |
|---|---|---|
| 1 | డీజిల్, డ్రైవర్ కమ్ ఆపరేటర్, విడిభాగాలు మరియు వినియోగ వస్తువులు (కందెనలు, బ్రష్లు మరియు ధూళి వడపోతలు మొదలైనవి) సహా హాప్పర్ 1 క్యూబిక్ సామర్థ్యం కలిగిన హెవీ డ్యూటీ కాంపాక్ట్ మినీ రోడ్ స్వీపింగ్ మెషీన్ యొక్క ఆపరేషన్ & నిర్వహణ (ఇటలీకి చెందిన డ్యూలేవో కంపెనీ).<br><br>ఎ) స్వీపింగ్ చేయవలసిన గంటలు: (ప్రతి షిఫ్ట్ = 9 గంటలు అంటే 8 పని గంటలు మరియు 1 గంట విరామం).<br><br>బి) డిపార్ట్మెంటల్ అధికారుల ఆదేశాల మేరకు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా స్వీపింగ్ మెషీన్ ఎప్పుడైనా 8 గంటల షిఫ్ట్ కంటే ఎక్కువ సమయము స్వీపింగ్ చేయ్యవలెను.<br><br>సి) అవసరమైతే యంత్రం 8 గంటలు మరియు సెలవులలో కూడా పని చేయాలి.<br><br>డి) పని గంటల ప్రాతిపదికన మాత్రమే చెల్లింపు ఇవ్వబడుతుంది.<br><br>ఇ) ప్రతి 15 రోజులకు క్రమంతప్పకుండా తప్పనిసరిగా బ్రష్‌లను మార్చవలెను.<br><br>6 వాహనాలు x 8 గంటలు రోజుకు x 120 రోజులు x రూ.730/- లు ఒక గంటకు = రూ.42,04,800/- | 42,04,800.00 |
| 2 | డీజిల్, డ్రైవర్ కమ్ ఆపరేటర్, విడిభాగాలు మరియు వినియోగ వస్తువులు (డీజిల్, కందెనలు, ఛానల్ బ్రష్‌లు, సెంటర్ బ్రష్‌లు, రబ్బరు ఫ్లాప్‌లు, సీల్ కిట్లు, డస్ట్ ఫిల్టర్లు, హైడ్రాలిక్ మోటార్లు & ఇంజిన్ మెయింట్) సహా రైడ్-ఆన్ టైప్ రోడ్ స్వీపింగ్ యంత్రాల ఆపరేషన్ & నిర్వహణ. ప్రతి 15 రోజులకు క్రమం తప్పకుండా బ్రష్‌లను మార్చవలెను.<br><br>సంబంధిత అధికారులు నిర్దేశించిన విధంగా స్వీపింగ్ మెషిన్ ద్వారా ధూళి / చెత్త సేకరణను నగరపాలక సంస్థ పరిధిలో నిర్దేశించిన పాయింట్‌లో పారవేయవలెను.<br><br>2 వాహనాలు x 8 గంటలు రోజుకు x 120 రోజులు x రూ.740/- లు ఒక గంటకు = రూ.14,20,800/-<br><br>షిఫ్ట్ టైమింగ్స్: రోజుకు 8 గంటలు ఒక షిఫ్ట్ | **14,20,800.00** |
| | **మొత్తము** | **56,25,600.00** |
| | **Or say** | **56,26,000.00** |

కావున విజయవాడ నగరపాలక సంస్థలో Circle-I,II & III ప్రాంతాలలో 6 నెం.లు రోడ్ స్వీపింగ్ మెషీన్లు (చిన్న) వాహనాలను మరియు 2 నెం.లు రైడ్ ఆన్ టైప్ రోడ్ స్వీపింగ్ మెషీన్లు

4 నెలల కాలానికి ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు టెండర్ పిలుచుటకు తయారుచేసిన అంచనా విలువ రూ.56,26,000.00 పరిపాలనా ఆమోదము కొరకు మరియు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు ఇ-ప్రొక్యూర్ మెంట్ పద్దతిపై టెండర్లను పిలుచుటకు అనుమతిని కోరుతూ మరియు చేపట్టిన ముందస్తు చర్యల ర్యాటిఫికేషన్ నిమిత్తం తయారు చేసిన ప్రియాంబులును ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.V1-112435/2021)

15/444- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియం కాంప్లెక్స్ ప్రక్కన గల స్థలము నందు నిర్మించిన 320 చ.అ.ల విస్తీర్ణము కలిగిన షాపును శ్రీ డి.సువర్ణ రాజు మరియు నలుగురు యితరులుతో ఏర్పడిన దళిత స్వావలంబన కామన్ ఇంట్రెస్ట్ గ్రూపునకు కేటాయించు నిమిత్తము గుడ్ విల్ మొత్తముగా రూ.4,78,260/-లు మరియు నెలవారీ అద్దె రూ.800/-లుగా నిర్ణయించి ప్రతిపాదనను స్థాయీ సంఘము వారి ముందుంచగా, టెండరు ప్రక్రియ ద్వారా షెడ్యూల్ కులముల వారికి కేటాయించవలసినదిగా తీర్మానించిన తీర్మానము నెం.513, ది.10-03-2017ను చదవడమైనది.

సదరు తీర్మానము 3 నెలల కాలపరిమితిలో అమలు కానందున అప్పటి స్థాయీ సంఘు సభ్యులు సదరు తీర్మానమును పునఃపరిశీలన నిమిత్తము మరలా స్థాయీ సంఘము వారి ముందుంచవలసినదిగా కోరినందున, మరలా స్థాయీ సంఘము వారు ముందుంచగా, స్థాయీ సంఘు సభ్యులు ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఆఫీసు ప్రతిపాదనను స్థాయీ సంఘు తీర్మానము నెం.375, ది.01-12-2017 నందు ఆమోదించినారు. తదుపరి, సదరు తీర్మానమును నిలుపుదల చేయగోరుతూ శ్రీమతి నొంగ శాంతిశ్రీ గౌరవ హై కోర్టు నందు W.P.No.1492/2018 దాఖలు చేయగా, గౌరవ హైకోర్టు వారు Status-Quo ఉత్తర్వులను జారీ చేసినందున సదరు షాపును నగరపాలక సంస్థ అధీనములో ఉంచడమైనది.

తదుపరి, గౌరవ హైకోర్టు వారు W.P.No.1492/2018ను డిస్మిస్ చేసినందున, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.375, ది.01-12-2017 ప్రకారము సదరు షాపును దళిత స్వావలంబన కామన్ ఇంట్రెస్ట్ గ్రూపు వారికి కేటాయించుటకు ఉత్తర్వులు జారీ చేయగోరుచూ W.P.No.15923/2021 దాఖలు చేయగా, సదరు కేసును గౌరవ హైకోర్టు వారు విచారణకు స్వీకరించినారు కానీ, ఎటువంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసియుండలేదు.

అందుపై, ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియం కాంప్లెక్స్ ప్రక్కన నిర్మించిన 320 చ.అ.ల విస్తీర్ణములో గల షాపును టెండరు-కం-బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా లీజుకు కేటాయించుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N5-116012/2021)

16/445- విజయవాడ మధ్య నియోజకవర్గము 61వ డివిజన్ వాంబే కాలనీ H-బ్లాక్ హౌసింగ్ నందు గల తారు రోడ్లు బాగా పాడై వాహనములు తిరుగుటకు చాలా ఇబ్బందికరముగా ఉన్నదని స్థానిక ప్రజల ఫిర్యాదుపై విజయవాడ మధ్య నియోజకవర్గ శాసన సభ్యులు గౌ॥ శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా కోరియున్నారు. ఈ ప్రాంతములో తారు రోడ్లు సుమారు 10 సంవత్సరముల క్రితం వేయబడి, పెరిగిన వాహనముల రద్దీ దృష్ట్యా చాలా చోట్ల గుంతలు పడి పాడై ఉన్నవి.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింది విధముగా అంచనాలు తయారు చేయబడినవి.

| వరుస సంఖ్య | పని పేరు | అంచనా విలువ ( రూ. లక్షలలో) |
|---|---|---|
| 1 | Repairs and Renewal of BT Roads to H block of Vambay Colony in 61st division. | 69.00 |

పైన తెలుపబడిన పనిని, ఆ పనికి ఎదురుగా చూపబడిన అంచనా వ్యయముతో చేపట్టుటకు గాను, సాధారణ నిధుల నుండి పరిపాలనా ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-116013/2021)

17/446- శ్రీ అల్లంశెట్టి వెంకటేశ్వర రావు (లేటు) టైం స్కేల్ ఉద్యోగి విజయావాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 ఇంజనీరింగ్ సెక్షన్ పరిధిలోని AE-3 ఎలక్ట్రికల్ సెక్షన్ లోని శ్రీనగర్ కాలనీ రిజర్వాయరు నందు టైం స్కేల్ పద్దతిలో వాచ్ మెన్ గా పని చేయుచూ ది.25-04-2021 తేదిన కోవిడ్ కారణముగా మరణించినారని తమకు ఇద్దరు పిల్లలు కలరు అని పేదవారమని అతని ఆదాయము తప్ప వారికి ఎటువంటి ఆధారము లేదని ఆర్ధికముగా చాల ఇబ్బందులు పడుచున్నామని, కావున తన భర్త గారు అయిన శ్రీ అల్లంశెట్టి వెంకటేశ్వర రావు గారు మరణించినందున G.O.M.s.No.26, తేది.19-2-2019 ప్రకారము రూ.2-00 లక్షల రూపాయలు Exgratia ఇప్పించవలసినదిగా శ్రీమతి అల్లంశెట్టి లక్ష్మి ప్రసన్న గారు, W/o. (లేటు) అల్లంశెట్టి వెంకటేశ్వర రావు, దరఖాస్తు చేసుకొని యున్నారు.

శ్రీ. అల్లంశెట్టి వెంకటేశ్వర రావు గారు ఇంజనీరింగ్ సెక్షన్, AE-3 ఎలక్ట్రికల్ సెక్షన్ శ్రీనగర్ కాలనీ వాటర్ రిజర్వాయరు నందు టైం స్కేల్ పద్దతిలో వాచ్ మెన్ గా విధులు నిర్వహించియున్నారు. వారు ది.25-04-2021 వ తేదిన అనారోగ్య కారణము వలన మరణించినారు. వారి భార్య అయిన శ్రీమతి అల్లంశెట్టి లక్ష్మి ప్రసన్న గారు, వారి అర్జీ నందు కోరిన విధముగా G.O.M.s.No.26, తేది.19-2-2019 ప్రకారము రూ.2-00 లక్షల Ex-gratia ఇచ్చుటకు ప్రభుత్వ ఉత్తర్వుల నందు ఉదహరించిన ప్రకారము

1. శ్రీమతి అల్లంశెట్టి లక్ష్మి ప్రసన్న, W/o. deseased అల్లంశెట్టి వెంకటేశ్వర రావు, తన భర్త చనిపోయిన తేది అనగా 25-04-2021 నుండి 3 నెలల లోపు గానే అనగా తేది.11-06-2021 న Ex-gratia కొరకు దరఖాస్తు చేసుకొని యున్నారు. కావున అర్హత కలిగి ఉన్నారు.
2. చనిపోయిన వ్యక్తి శ్రీ అల్లంశెట్టి వెంకటేశ్వర రావు యొక్క death certificate మరియు అతని ఫ్యామిలీ మెంబెర్ సర్టిఫికేట్ పొందుపరచి యున్నారు.

G.O.M.s.No.26, తేది.19-2-2019 ప్రకారము చనిపోయిన వ్యక్తి నగరపాలక సంస్థ టైం స్కేల్ ఉద్యోగి గా పనిచేయుచు అనారోగ్య కారణము వలన మరణము పొందియున్నందున శ్రీ అల్లంశెట్టి వెంకటేశ్వర రావు గారి ఫ్యామిలీ మెంబెర్ సర్టిఫికేట్ ప్రకారము వారి భార్య అయిన శ్రీమతి అల్లంశెట్టి లక్ష్మి ప్రసన్న గారికి రూ.2.00 లక్షలు Ex-gratia మంజూరు చేయుటకుగాను, కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.
(Rc.E11-108018/2021)

18/447- విజయవాడ నగరపాలక సంస్థ నందలి 27వ డివిజన్ దుర్గాపురం నందు సాంబమూర్తి రోడ్డులో (సబ్-స్టేషన్) ప్రక్కన గల కమ్యూనిటి హాలును 198వ వార్డు సచివాలయముగా మార్చడం జరిగినది. గౌరవనీయులైన విజయవాడ మధ్య నియోజక వర్గ శాసన సభ్యులు తమ యొక్క నియోజక వర్గ పర్యటనలో భాగముగా అచ్చటి ప్రజలు కోరిన మీదట వారి ఉపయోగార్ధము ప్రత్యామ్నాయముగా కమ్యూనిటి హాలును నిర్మించవలసినదిగా కోరియున్నారు. అందుపై కమ్యూనిటి హాలు నిర్మించుట కొరకు రూ.55.85 లక్షలతో అంచనాలు తయారు చేయటమైనది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of Community hall near Sachivalayam No.198 in Durgapuram 27th Division. | 55.85 |

కావున పైన తెలుపబడిన కమ్యూనిటి హాలు నిర్మాణమునకు అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలనా ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E11-115842/2021)

19/448- మునిసిపల్ కౌన్సిల్ నకు తెలియజేయునది ఏమనగా శ్రీమతి పి.భాగ్యలక్ష్మి, సెకండరీ గ్రేడ్ టీచర్, మునిసిపల్ కార్పోరేషన్ ప్రైమరీ స్కూల్ – 108, గుంటూరు మునిసిపల్ కార్పోరేషన్ గారు తమ అర్జీ తేది.20-07-2021 నందు తాను సెకండరీ గ్రేడ్ టీచర్ గా ది.20-09-2021 నుండి పని చేయుచున్నానని మరియు తన భర్త: శ్రీ ఎమ్.శ్రీకాంత్, కానూరు మండల పరిషత్ పాఠశాల పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా నందు SGT గా ది.01-08-2017 నుండి పని చేయుచున్నారని తెలియచేసినారు. ఆమె ఇంకనూ తన భర్త పుట్టుకతో అంధుడు అవడం వలన మరియు గతంలో మూడు సంవత్సరాలు పూర్తి అవ్వాలనే నిబంధన వలన తనకు బదిలీ అవకాశము కోల్పోయాననియు మరియు ఇప్పుడు మూడు సంవత్సరముల సర్వీసు ఉన్నందున మరియు మెడికల్ గ్రౌండ్స్పై ఆమెను గుంటూరు మునిసిపల్ కార్పోరేషన్ నుండి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కు బదిలీ చేయవలసినదిగా కోరియున్నారు.

కావున పైన తెలిపిన కారణములను అనుసరించి ప్రస్తుతం విజయవాడ కార్పోరేషన్ నందు ఖాళీగా ఉన్న షుమారు 35 SGT ఖాళీ లందు శ్రీమతి పి.భాగ్యలక్ష్మి, SGT, గుంటూరు మునిసిపల్ కార్పోరేషన్ గారిని విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కు రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ కొరకు ఆమె భర్త విజయవాడ నగరమునకు దగ్గరలో ఉన్న మండల్ పరిషత్ ప్రైమరీ స్కూల్ నందు పని చేయుచున్నందున మరియు ఆమె భర్త అంధత్వాన్ని పరిగణన లోనికి తీసుకొని మెడికల్ గ్రౌండ్స్ పై బదిలీ కొరకు మరియు ఆమె తన సీనియారిటీ నందు చివరి ర్యాంకు తీసుకొను పద్ధతిపై విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కు బదిలీ కొరకు మునిసిపల్ కౌన్సిల్ No Objection Certificate కొరకు ఆమోదం నిమిత్తం సమర్పించడమైనది.

(Rc.K2-116053/2021)

20/449- కౌన్సిల్ నకు తెలియచేయునది ఏమనగా శ్రీమతి ఎం. నాగ కుసుమ, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) ఏ. ఎం. ఎం. మునిసిపల్ హై స్కూల్, గుడివాడ గారు తమ అర్జీ తేది.16.07.2021 నందు తాను

గుడివాడ పురపాలక సంఘము నందు ANM మునిసిపల్ హై స్కూల్ నందు స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) గా పని చేయుచున్నాననియు మరియు ఫిబ్రవరి, 2021 నందు ప్రభుత్వము జారీ చేసిన టీచర్ల బదిలీ ఉత్తర్వులలో తన పేరు వరుస సంఖ్య 46గా ఉన్నదనియు మరియు తన బదిలీకి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు గోవిందరాజులు మునిసిపల్ కార్పోరేషన్ హై స్కూల్, పటమట నందు బదిలీకి అనుమతి ఇచ్చారని తెలియచేసినారు. సదరు బదిలీ కొరకు అవసరమైన No Objection Certificate మంజూరు కొరకు శ్రీయుత కమీషనర్, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ గారిని కోరియున్నారు.

ఇందుపై కౌన్సిల్ నకు మనవి చేయునది ఏమనగా ప్రస్తుతము మూడు స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) ఖాళీలు ఉన్నవి కానీ సదరు మూడు ఖాళీలను అర్హత కలిగిన లాంగ్వేజ్ పండిట్స్ (తెలుగు) గార్లతో ప్రమోషన్ పై నింపవలసి యున్నదని, కావున సెప్టెంబర్, 2021 నెలాఖరున అనగా 30.09.2021 నాడు శ్రీ ఎం.ఎస్. ప్రసాద్, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) Post ఖాళీ రిటైర్మెంట్ ద్వారా వచ్చుచున్నందున సదరు ఖాళీ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా నింపవలసియున్నది. కావున ప్రభుత్వ ఉత్తర్వులు ఇప్పటికే శ్రీమతి నాగ కుసుమ, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) గారి బదిలీ కొరకు ఉత్తర్వులు విడుదల అయినందున, సెప్టెంబర్, 2021 నెలాఖరులో వచ్చు రిటైర్మెంట్ ఖాళీ నందు శ్రీమతి ఎం. నాగ కుసుమ, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) గారి ద్వారా భర్తీ చేయుటకు మరియు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు చివరి రాంక్ తీసుకొను పద్ధతిపై No Objection Certificate జారీ కొరకు కౌన్సిల్ అనుమతి కొరకు సమర్పించడమైనది.

(Rc.K2-116164/2021)

21/450- 1) కౌన్సిల్ నకు తెలియచేయునది ఏమనగా తన దరఖాస్తు తేది.25.3.2021 నందు శ్రీ అద్దంకి రాజేష్, సెకండరీ గ్రేడ్ టీచర్, MPPS వెదురు బీడెం, మైలవరం మండలం, కృష్ణా జిల్లా గారు తన భార్య శ్రీమతి నాగుల గాయత్రి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కు చెందిన ప్రశాంతి మునిసిపల్ కార్పోరేషన్ స్పెషల్ ఎలిమెంటరీ పాఠశాల నందు సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేయుచున్నారనియు మరియు పరస్పర అంగీకార బదిలీపై తన స్థానంలో వెదురు బీడెం విలేజ్ నకు సెకండరీ గ్రేడ్ టీచర్ గా బదిలీపై వెళ్ళుటకు అంగీకారము తెలిపినారని తెలియచేసినారు.

2) శ్రీమతి కె.సునీత, సెకండరీ గ్రేడ్ టీచర్ తన అర్జీ తేది.25.3.2021 నందు రాజీవ్ గాంధీ మునిసిపల్ కార్పోరేషన్ ఎలిమెంటరీ స్కూల్, రాజీవ్ నగర్, విజయవాడ నందు Dt.28.12.2012 నుండి పని చేయుచున్నానియు మరియు తాను పరస్పర అంగీకార బదిలీపై మైలవరం మండల పరిషత్ పరిధిలో గల MPPS వెదురు బీడెం పాఠశాల నందు పని చేయుచున్న శ్రీ అద్దంకి రాజేష్ గారి స్థానంలో బదిలీపై వెళ్ళుటకు సిద్ధంగా ఉన్నానని తెలియచేసినారు.

3) తమ లేఖ తేది.08.09.2021 నందు శ్రీ మల్లాది విష్ణు గారు, గౌ. శాసన సభ్యులు, విజయవాడ సెంట్రల్ నియోజక వర్గముగారు శ్రీ అద్దంకి రాజేష్ మరియు శ్రీమతి కంచర్ల సునీత, సెకండరీ టీచర్ల బదిలీ పరస్పర అంగీకార బదిలీపై MPPS పాఠశాల, వెదురు బీడెం, మైలవరం మండలం నుండి RGMC ఎలిమెంటరీ స్కూల్, రాజీవ్ నగర్, విజయవాడకు No Objection Certificate కౌన్సిల్ నుండి ఇవ్వవలసిందిగా శ్రీయుత కమీషనర్, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ గారిని కోరియున్నారు.

4) కావున శ్రీ అద్దంకి రాజేష్, సెకండరీ గ్రేడ్ టీచర్, MPPS వెదురు బీడెం, మైలవరం మండలం, కృష్ణా జిల్లా గారు పరస్పర అంగీకార బదిలీ పై విజయవాడ కార్పొరేషన్ కు బదిలీపై వచ్చుటకు మరియు సదరు దరఖాస్తుదారు యొక్క భార్య శ్రీమతి నాగుల గాయత్రి, సెకండరీ గ్రేడ్ టీచర్ గా విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కు చెందిన ప్రశాంతి మునిసిపల్ కార్పోరేషన్ స్పెషల్ ఎలిమెంటరీ స్కూల్ నందు పని చేయుచున్నందున Spouse Grounds పై No Objection Certificate కొరకు మరియు శ్రీమతి కంచర్ల సునీత, సెకండరీ గ్రేడ్ టీచర్, RGMC ఎలిమెంటరీ స్కూల్, రాజీవ్ నగర్, విజయవాడ వారికి Mutual Grounds పై MPPS వెదురు బీడెం, మైలవరం మండలం, కృష్ణా జిల్లాకు బదిలీ కొరకు No Objection Certificate కొరకు శ్రీ అద్దంకి రాజేష్, సెకండరీ గ్రేడ్ టీచర్ విజయవాడ నందు SGT లలో చివరి రాంక్ తీసుకోను పద్ధతిపై కౌన్సిల్, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారి అనుమతి కొరకు సమర్పించడమైనది.

(Rc.K2-104245/2021)

22/451- మునిసిపల్ కౌన్సిల్ విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నకు తెలియజేయునది ఏమనగా శ్రీమతి మీర్జా గౌసియా బేగం, భర్త: మొహమ్మద్ ఉస్మాన్, స్కూల్ అసిస్టెంట్ (హిందీ), SVKM జిల్లా పరిషత్ హై స్కూల్, చందర్లపాడు, కృష్ణా డిస్ట్రిక్ట్ తమ దరఖాస్తు తేది.15-04-2021 నందు తాను డిస్ట్రిక్ట్ స్కూల్ అసిస్టెంట్ (హిందీ) గా పని చేయుచున్నాననియు మరియు శ్రీమతి మీర్జా గౌసియా బేగం, భర్త: మొహమ్మద్ ఉస్మాన్, స్కూల్ అసిస్టెంట్ (హిందీ), SVKM జిల్లా పరిషత్ హై స్కూల్, చందర్లపాడు, కృష్ణా డిస్ట్రిక్ట్ స్కూల్ అసిస్టెంట్ (హిందీ) తనకు ఇద్దరు కుమార్తెలు అనియు, పెద్ద కుమార్తె కుమారి జేబా సాధికా శాశ్వత మానసిక వికలాంగత్వంతో బాధపడుచున్నందున తన మెడికల్ ట్రీట్మెంట్ కొరకు విజయవాడ నగరము నందు ఉండుట అత్యవసరము అని తెలియచేసినారు మరియు మునిసిపల్ కౌన్సిల్ నుండి No Objection Certificate కొరకు అభ్యర్ధించినారు.

శ్రీ మల్లాది విష్ణు, గౌరవ విజయవాడ సెంట్రల్ ఎమ్.ఎల్.ఏ గారు శ్రీమతి మీర్జా గౌసియా బేగం, స్కూల్ అసిస్టెంట్ (హిందీ), SVKM జిల్లా పరిషత్ హై స్కూల్, చందర్లపాడు, కృష్ణా డిస్ట్రిక్ట్ గారి అభ్యర్ధనను ఆమె కుమార్తె ఆరోగ్య పరిస్థితిని అనుసరించి విజయవాడ కార్పోరేషన్ కు రిక్వెస్ట్ బదిలీపై వచ్చుటకు గాను అవసరమైన No objection Ceritifcate ఇవ్వవలసినదిగా శ్రీయుత కమీషనర్, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ గారిని కోరుట జరిగినది.

కావున శ్రీమతి మీర్జా గౌసియా బేగం, స్కూల్ అసిస్టెంట్ (హిందీ) గారి కుమార్తె ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని చందర్లపాడు విలేజి నుండి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కు స్కూల్ అసిస్టెంట్ (హిందీ) గా బదిలీపై వచ్చుటకు గాను ఆమెను డైరెక్ట్ రిక్రూట్మెంట్ నకు ఉద్దేశించిన స్కూల్ అసిస్టెంట్ (హిందీ) ఖాళీ నందు చివరి ర్యాంకు తీసుకొను పద్ధతిపై ఆమెకు అవసరమైన No Objection Certificate ను ఇచ్చుటకు మునిసిపల్ కౌన్సిల్, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారి అనుమతి కొరకు సమర్పించడమైనది.

(Rc.K2-116175/2021)

23/452- కౌన్సిల్ నకు మనవి చేయునది ఏమనగా ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 34, తేది.10.2.2021 నందు సంఖ్య 55 మంది టీచర్లను ఒక పురపాలక సంఘము / మునిసిపల్ కార్పోరేషన్ నుండి వేరొక పురపాలక సంఘము / కార్పోరేషన్ లకు బదిలీ చేయుట జరిగినది. వాటిలో ఇతర టీచర్లతో పాటు వరుస సంఖ్య (41) నందు శ్రీమతి కె. ఉమా మహేశ్వరీ దేవి, స్కూల్అసిస్టెంట్ (ఫిజికల్ఎడ్యుకేషన్), ఆంధ్ర నలంద మునిసిపల్ హై స్కూల్, గుడివాడ పురపాలక సంఘము నుండి విజయవాడ

మునిసిపల్ కార్పోరేషన్ కు మరియు వరుస సంఖ్య (50) నందు శ్రీమతి సి.హెచ్. హవీల, (ఫిజికల్ ఎడ్యుకేషన్), రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పోరేషన్ నుండి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ ఇచ్చు No Objection Certificate ను అనుసరించి విజయవాడకు బదిలీ చేయుట జరిగినది.

ప్రస్తుతము ఒకే ఒక స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) ఎస్.పి.ఎస్. మునిసిపల్ కార్పోరేషన్ హై స్కూల్, ఎల్.బి.ఎస్. నగర్, విజయవాడ నందు 6/2019 నుండి ఖాళీగా ఉన్నది.

కావున పైన తెలిపిన ఇద్దరిలో ఒకరికి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కౌన్సిల్ నుండి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఇవ్వవలసి ఉన్నది.

ఈ విషయమై తెలియచేయునది ఏమనగా శ్రీమతి సి.హెచ్.హవీల, స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్), CJRM మునిసిపల్ హై స్కూల్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా గారు విజయవాడలో ఉన్న తమ తల్లితండ్రులు హృదయమునకు చెందిన మరియు బ్రెయిన్ సంబంధిత వ్యాధులతో బాధపడుచున్నందున రాజమండ్రి నుండి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ ఖాళీగా ఉన్నస్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) ట్రాన్స్ఫర్ కొరకు కోరగా సదరు ఉద్యోగి ట్రాన్స్ఫర్ విషయమును గౌరవ దేవాదాయశాఖా మంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు మునిసిపల్ మంత్రివర్యుల దృష్టికి తమ లేఖ ద్వారా తీసుకొని వెళ్లగా సదరు ట్రాన్స్ఫర్ ను ఆమోదిస్తూ ప్రభుత్వము తమ ఉత్తర్వులు నెం.34, తేది.10.02.2021 ద్వారా ఇతర ఉద్యోగుల బదిలీలతో పాటు శ్రీమతి హవీల, స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పోరేషన్ గారిని విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కు బదిలీ చేయుట జరిగినది.

శ్రీమతి కె.ఉమామహేశ్వరీ దేవి, స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) గుడివాడ మునిసిపాలిటీ నుండి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కు అదే ప్రభుత్వ ఉత్తర్వుల నందు వరుస సంఖ్య (41) నందు ట్రాన్స్ఫర్ నిమిత్తము ఆదేశములు జారీ చేయబడినవి. శ్రీమతి కె.ఉమా మహేశ్వరీ దేవి, స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్), గుడివాడ పురపాలక సంఘం గారు తమ దరఖాస్తు తేది.06-09-2021 నందు తాను DSC 2000 ద్వారా ఎంపిక కాబడి గుడివాడ పురపాలక సంఘము నందు 13 సం.ల నుండి పని చేయుచున్నానని మరియు తన తండ్రి గారు క్యాన్సర్ తో బాధ పడుచున్నందున విజయవాడలో హాస్పిటల్ నందు ట్రీట్మెంట్ నిమిత్తము తను విజయవాడలో ఉండుట అత్యవసరముగా తెలియచేసినది. తనకు గతంలో మునిసిపల్ కౌన్సిల్ విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ No Objection Certificate ఇవ్వబడినదని తెలియజేసి G.O.34 ద్వారా ట్రాన్స్ఫర్ ఇప్పుడు ఇవ్వబడినదని కౌన్సిల్ నుండి No Objection Certificate OC కొరకు అభ్యర్ధించి యున్నారని కౌన్సిల్ నకు తెలియజేయడమైనది.

ప్రస్తుతము విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు తేది.17-06-2019 నుండి ఒకే ఒక స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) పోస్టు ట్రాన్స్ఫర్ వేకెన్సీ ఉన్నది. ప్రస్తుతము సదరు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్ట్ నకు ప్రమోషన్ అర్హత కలిగిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు ఎవరూ లేరు. కావున సదరు స్కూల్ అసిస్టెంట్ (PE) ఖాళీని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శ్రీమతి కె.ఉమా మహేశ్వరీ దేవి, స్కూల్ అసిస్టెంట్ (PE) ఆంధ్ర నలంద మునిసిపల్ హై స్కూల్ గుడివాడ లేదా శ్రీమతి హవీల, స్కూల్ అసిస్టెంట్ (PE), రాజమహేంద్రవరం గారి బదిలీతో నింపుటకు కౌన్సిల్ వారి ఆమోదం నిమిత్తం NOC ఇచ్చుటకు అనుమతి కొరకు సమర్పించడమైనది.

(Rc.K3-121150/2021)

24/453- విజయవాడ కార్పోరేషన్ తమ సాధారణ సమావేశము తేది.22.06.2019 నందు తీర్మానం No.51, తేది.22.06.2019 ద్వారా ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్లకు ప్రభుత్వ ఉత్తర్వులు No.142, తేది.27.08.2018లను అమలు చేయుటకు గాను తగు చర్యలు చేపట్టుటకు అనుమతించుట జరిగినది. కావున ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన ఉత్తర్వులు G.O.No.142, Dt.27.08.2018ను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థలో పని చేయుచున్న ఈ దిగువ తెలిపిన ఇద్దరు పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్ల మరియు ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగులకు వారి వేతనములను పైన తెలిపిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సవరించుటకు గాను మరియు సదరు ఉత్తర్వులు G.O.Ms.No.142, Dt.27.08.2018లను అనుసరించి సదరు ప్రభుత్వ ఉత్తర్వుల నందు సూచించిన విధంగా ఉత్తర్వులు వచ్చిన తేది.27.08.2018 నుండి వేతనములు అమలు పరచుటకు గాను ప్రతిపాదనలు ప్రభుత్వమునకు పంపుటకు మరియు తగు ఉత్తర్వులు విడుదల చేయుటకు ప్రభుత్వమును కోరుటకు కౌన్సిల్ అనుమతి కొరకు ప్రతిపాదించడమైనది.

| *వరుస సంఖ్య* | *విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు వివిధ మునిసిపల్ స్కూళ్లలో పని చేయుచున్న పార్ట్ టైం / ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగి పేరు* | *ప్రస్తుత నెలసరి వేతన వివరములు* | *రివైజ్డ్ పే స్కేల్స్, 2015 లను అనుసరించి కనీస వేతనం మొత్తము* |
|---|---|---|---|
| 1 | వారాల కృష్ణ, పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్ (Night Watchman, VMRR MC UP School) | రూ.8000/- per month | Rs.13,000/- |
| 2 | కె. త్రినాథ రావు, పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్ (Night Watchman, KAR MC UP School) | రూ.8000/- per month | Rs.13,000/- |
| 3 | డి.పాపా రావు, ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్ | రూ.10,500/- @ రూ.350/- రోజునకు | Rs.13,000/- |
| 4 | వి. నాగ శ్రీనివాసు, ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్ | రూ.10,500/- @ రూ.350/- రోజునకు | Rs.13,000/- |
| 5 | దామెర్ల ఆనంద్, ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్ | రూ.10,500/- @ రూ.350/- రోజునకు | Rs.13,000/- |
| 6 | జాడ కనక రత్నం, ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్ | రూ.10,500/- @ రూ.350/- రోజునకు | Rs.13,000/- |
| 7 | కన్నా కనకాంబరం, ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్ | రూ.10,500/- @ రూ.350/-రోజునకు | Rs.13,000/- |
| 8 | కొట్టు రంగమ్మ, ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్ | రూ.10,500/- @ రూ.350/- రోజునకు | Rs.13,000/- |
| 9 | పి. జ్యోతి, ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్ | రూ.10,500/- @ రూ.350/- రోజునకు | Rs.13,000/- |

కావున పై తెలిపిన 9 మంది పార్ట్ టైం/ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్లకు ప్రభుత్వ ఉత్తర్వులు No.142, Dated: 27.8.2018ను అనుసరించి రివైజ్డ్ పే స్కేల్స్, 2015 నందు మినిమం పే వర్తించు విధంగా ఉత్తర్వులు ఇచ్చు నిమిత్తము ప్రభుత్వమునకు ప్రతిపాదనలు పంపుటకు మరియు ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్న విధంగా పెరిగిన వేతనములను మునిసిపల్ సాధారణ నిధులనుండి చెల్లించు నిమిత్తము విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ ఆమోదం కొరకు సమర్పించడమైనది.

(Rc.K5-131142/2011)

25/454- విజయవాడ నగరపాలక సంస్థ హార్టికల్చర్ విభాగము నందు 146 పార్కులు ఉన్నవి. అవి విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ నిర్వహణలో ఉన్నాయని సమర్పించబడింది. విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ గార్డెనర్లు వారి పని వేళలలో పార్క్ నిర్వహణ పని చేస్తున్నారు. కానీ ఇతర సమయాల్లో అవాంఛిత వ్యక్తులు, సంఘ వ్యతిరేక వ్యక్తులు పార్కుల్లోకి ప్రవేశించి పార్క్ ఆస్తులకు నష్టం కలిగించడం, ప్రజలను బెదిరించడం మరియు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు చేయడం చేస్తున్నారు. అందుకని పార్కుల ఆస్తులను సురక్షితమైన స్థితిలో ఉంచడానికి మరియు ప్రజా ఆస్తులను రక్షించడంలో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి మరియు ఈ విషయంలో వారిని బాధ్యతాయుతంగా చేయడానికి ప్రజల సహాయంతో పార్కుల నిర్వహణ అవసరమని గుర్తించబడింది.

దీనికోసం, స్థానిక రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు పార్క్ ఆస్తులను పరిరక్షించడంలో మరియు పార్క్ కార్యకలాపాలను అనుసరించడంలో పాలుపంచుకోవాలని ప్రతిపాదించబడ్డాయి. RWA లేని చోట స్థానిక ప్రజలు ఒక పార్క్ కమిటీని ఏర్పాటు చేస్తారు. అన్ని RWA లు మరియు పార్క్ కమిటీలు ప్రజా సంక్షేమం మరియు పార్క్ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి స్థానిక కార్పొరేటర్ గారిని వారి ఎక్స్‌ఫీషియో అధ్యక్షుడిగా తీసుకోవాలి. ఈ విధముగా ఏర్పడిన ఫోరం పార్క్ రక్షణ, నిర్వహణ బాధ్యతలలో విజయవాడ నగరపాలక సంస్థ కి సహాయకారిగా ఉంటుంది.

పైన పేర్కొన్న వాటిని సరిగ్గా అమలు చేయడానికి, మార్గదర్శకాలు రూపొందించబడ్డాయి, వీటిని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, పార్క్ కమిటీలు అనుసరించాలి. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌తో అసోసియేషన్లు ఒక అవగాహనకు వస్తాయి మరియు ఈ క్రింది విధంగా MOU పై సంతకం చేస్తాయి.

***<u>రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ –MOU</u>***

**<u>నిబంధనలు మరియు షరతులు:-</u>**

1. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ పార్క్ /కమిటీ వారు పార్క్ యొక్క వాచ్ అండ్ వార్డ్ కోసం ఒక వాచ్‌మన్ లేదా సెక్యూరిటీ గార్డుని నియమించాలి.
2. నియమించబడిన వ్యక్తి పార్క్ యొక్క భద్రతను చూడాలి మరియు అతను ఉదయం 8.00 AM తరువాత మరియు సాయంత్రం 7.00 PM తర్వాత అవుటర్ లను అనుమతించకూడదు.
3. పార్క్ ప్రాంగణంలో ఎలాంటి సామాజిక మరియు సంఘ వ్యతిరేక కార్యకలాపాలు అనుమతించబడవు.
4. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ / పార్కు కమిటీ ద్వారా నియమితుడైన వ్యక్తి సందర్శకుల నుండి ఎటువంటి మొత్తాన్ని సేకరించకూడదు.

5. పార్కుల్లో లభ్యమయ్యే పరికరాలు లేదా సామగ్రిని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా నియామితుడైన వ్యక్తి సరిగ్గా మెయిన్ టైన్ చెయ్యాలి మరియు దుర్వినియోగం చేయకూడదు. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ / పార్క్ కమిటీ ద్వారా నియామితుడైన వ్యక్తి సందర్శకుల నుండి ఎటువంటి మొత్తాన్ని సేకరించకూడదు.

6. 2000 చదరపు మీటర్లు గల పార్క్ కు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ / పార్క్ కమిటీ ద్వారా నియమితుడైన వ్యక్తికి రూ.10,000/-లు ఇవ్వబడుతుంది. ఈ సొమ్ము 60:40 నిష్పత్తి ప్రాతిపదికన అంటే VMC నుండి రూ.6,000/-లు భరిస్తుంది మరియు రూ.4,000/-లు రెసిడెంట్ అసోసియేషన్ భరించాలి. ఈ రేటు ప్రతి 2000 చ. మీటర్ల విస్తీర్ణం గల పార్కుకు వర్తిస్తుంది. పార్క్ సైజు చిన్నది అయినచో ఆ దామాషా లో సొమ్ము ఇవ్వబడుతుంది.

ఉదాహరణ :1) 2000 Sq.mts – రూ .10000/-
2) 1000 Sq.mts – రూ.5000/-
3) 500 Sq.mts – రూ.2500/-

7. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ / పార్క్ కమిటీ ద్వారా నియమితుడైన వ్యక్తి ఊడవటం, నీళ్ళు పెట్టటం, కాపలా కాయటం వంటి పనులు నిర్వర్తించాలి. విజయవాడ నగరపాలక సంస్థ మొక్కలు ట్రిమ్ చేయటం, కత్తిరింపు, మొక్కల ట్రైనింగ్, లాన్ మోవింగ్, స్ప్రేయింగ్ మొదలైన వాటి కోసం విజయవాడ నగరపాలక సంస్థ ఒక నైపుణ్యం కలిగిన తోటమాలిని ఏర్పాటు చేస్తుంది. ఈ ఇద్దరు కూడా సంబంధిత పార్కు సూపర్వైజర్ పర్యవేక్షణలో పని చేస్తారు.

8. ఈ ప్రాంతంలోని పార్క్ సూపర్వైజర్ 15 రోజులకు ఒకసారి రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ లతో / పార్క్ కమిటీలతో పార్కులను పర్యవేక్షిస్తారు మరియు సూపర్వైజర్ నుండి సర్టిఫికేషన్ పొందిన తరువాత మాత్రమే పార్కు సెక్యూరిటీకి సంబంధించిన మ్యాచింగ్ మొత్తాన్ని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ / పార్క్ కమిటీకి విడుదల చేయటం జరుగుతుంది. పార్క్ సూపర్వైజర్ యొక్క కాలానుగుణముగా తనిఖీలు RWA / PC లు అభ్యంతరం చెప్పకూడదు.

9. RWA / PC లు పార్క్ స్థలంలో అనధికార నిర్మాణాలు చేయరాదు. సివిల్ స్ట్రక్చర్ లేదా ప్లానిటేషన్ కు సంబంధించి ఎలాంటి మార్పులు చేయరాదు. పార్కుకు పెట్టిన పేర్లను మార్చరాదు.

10. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు / పార్క్ కమిటీ లు సంబంధి ADH తో కాలానుగుణ సమావేశం నిర్వహించాలి మరియు సమావేశంలో చర్చించిన అంశాలు మరియు తీసుకున్న నిర్ణయాలు తదుపరి కార్యాచరణ ప్రణాళిక కోసం తీర్మానాల్లో నమోదు చేయాలి.

11. పైన పేర్కొన్న ఏవైనా షరతులను రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ / పార్క్ కమిటీలు ఉల్లఘించిన యెడల వారి నుండి తగిన పెనాల్టీ సొమ్ముని సరైన విధానం ద్వారా రికవరీ చేయడం జరుగుతుంది. మరియు తీవ్రమైన సందర్భాలలో రెసిడెంట్ వెల్ఫేర్

| |
|---|
| అసోసియేషన్ / పార్క్ కమిటీలకు పెద్ద ఎత్తున జరిమానా విధించబడుతుంది.<br>12. VMC ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా MoU ను రద్దు చేస్తుంది. మరియు VMC కోరినప్పుడు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ లు పార్కుల నిర్వహణను బేషరతుగా కార్పోరేషన్ కు అప్పగించాలి.<br>కార్యదర్శి/అధ్యక్షుడు,<br>____________________ (RWS) |

కావున రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌లు మరియు పార్క్ కమిటీ ల ద్వారా పార్కుల నిర్వహణ తదనుగుణంగా క్రమబద్ధీకరించబడుతుంది. అని తెలుపుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.H1-112527/2021)

26/455- విజయవాడ నగరపాలక సంస్థ నందు టెండర్లను మునుపు G.O.Ms.No.94, Irrigation and CAD (PW-COD) Dept., Dt.01-07-2003 ప్రకారము ఆహ్వానించి టెండర్లను ఆమోదము చేయుట జరిగినది. 2019 సంవత్సరములో ప్రభుత్వము ఏర్పడిన పిమ్మట G.O.Ms.No.94, Irrigation and CAD (PW-COD) Dept., Dt.01-07-2003 తో పాటుగా G.O.Ms.No.67, Water Resources (Reforms) Dept., Dt.16-08-2019ను రివర్స్ ఆక్షన్ ప్రక్రియను ప్రభుత్వ ధనము మిగులు ఉద్దేశముతో టెండర్ల విధానములో ఆచరించవలసినదిగా ఆదేశించియున్నారు. పై తెలిపిన G.O.కు సవరణగా G.O.Ms.No.50, Water Resources (Reforms) Dept., Dt.15-10-2020 కూడా ప్రభుత్వము జారీ చేయుట జరిగినది.

G.O.Ms.No.50, Water Resources (Reforms) Dept., Dt.15-10-2020 ప్రకారము టెండర్లు వేసిన బిడ్డర్ల యొక్క సాంకేతిక అర్హతను మొదట మూల్యంకనం (Evaluate) చేసి అందు అర్హత పొందిన వారి యొక్క Price Bid ను తెరిచి, పిమ్మట, రివర్స్ ఆక్షన్ చేయుట జరుగుచున్నది. ఈ మధ్య కాలములో జరుగు టెండరు ప్రక్రియ నందు, పోటీదారులు ఒకరు లేదా ఇద్దరు మాత్రమే ప్రైస్ బిడ్ తెరచుటకు అర్హత పొందుచున్నారు. దీనిమూలముగా రివర్స్ ఆక్షన్ ప్రక్రియ చేయుటకు అవకాశము లేని పరస్థితి ఏర్పడుచున్నది.

పై తెలిపిన పరిస్థితి దృష్ట్యా మరలా టెండర్లు ఆహ్వానించుట జరుచున్నది. దీని వలన విలువైన సమయము మరియు పైకము వృధా అగుచున్నవి. ఇందు మూలముగా ఇకపై ఆహ్వానించు టెండర్ల యందు రెండు కాల్స్ దాటి మూడో కాల్ యందు కూడా ఒక పోటీదారుడు మాత్రమే Price Bid తెరుచుటకు అర్హత పొందినచో పై తెలిపిన G.O ల ప్రకారము, ఒక పోటీదారు మిగిలిన యెడల రివర్స్ ఆక్షన్ ప్రక్రియను ఆచరించకుండా G.O.Ms.No.94, Irrigation and CAD (PW-COD) Dept., Dt.01-07-2003 ప్రకారము టెండరు ప్రక్రియను ముందుకు కొనసాగించుటకు గాను ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.CE-110244/2021)

27/456- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సరాసరి ప్రతి రోజూ 550 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అగుచున్నది. ఆ చెత్తను సేకరించి సింగ్ నగర్ మరియు ఆటోనగర్ ట్రాన్స్ఫర్ స్టేషన్ల నుండి కొంత

మొత్తములో ఎక్సెల్ ప్లాంట్ లోని ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఫెసిలిటీ లో భాగముగా చెత్తను ప్రాసెస్సింగ్ చేయబడుతుంది.

కావున అధికారుల ఆదేశాల ప్రకారము ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంటుకు మూడు వైపులా ప్రహరీ గోడ నిర్మాణమునకు అంచనాలను తయారు చేయగా మొత్తము రూ.129.50 లక్షలు వచ్చి యున్నది.

| వరుస సంఖ్య | పని వివరములు | అంచనా విలువ రూ. |
|---|---|---|
| 1 | విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ లోని అజిత్ సింగ్ నగర్ 60వ డివిజన్ పరిధిలో గల ఎక్సెల్ ప్లాంట్ లో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సౌకర్యం కోసం కాంపౌండ్ వాల్ నిర్మాణము:<br>A) కాంపౌండ్ వాల్ పొడవు: 1.208 మీ.<br>B) ఎత్తు: 1.80 మీ. | 1,29,50,000 |
| **అంచనా మొత్తము:** | | **129.50 లక్షలు** |

కావున విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ లోని అజిత్ సింగ్ నగర్ 60వ డివిజన్ పరిధి లో గల ఎక్సెల్ ప్లాంట్ లో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సౌకర్యం కోసం కాంపౌండ్ వాల్ నిర్మాణము అగు వ్యయము రూ.129.50 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ వారి జనరల్ నిధుల నుండి ఖర్చు చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ మరియు "e" ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్స్ పిలుచుటకు వ్రాసిన కౌన్సిల్ ప్రియాంబుల్ ఆమోదము కొరకు ఉంచడమైనది.

28/457- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు సచివాలయాలకు నిర్వహణ ఏర్పాటు చేయటము జరిగినది. కొన్ని సచివాలయములు ప్రభుత్వ భవనములలో మరియు కొన్ని సచివాలయాల నిర్వహణ అద్దె భవనములలో జరుగుచున్నది.

ఇందు నిమిత్తము విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరు గారు విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించి ఉన్న స్థలములలో కొత్త భవనములు నిర్మించుటకు అంచనాలు తయారు చేయవలసినదిగా ఆదేశాలు ఇచ్చియున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరు గారు ఆదేశములు ప్రకారము 19వ డివిజన్ లో బృందావన కాలనీలో సిరీస్ రాజ్ వీధిలో సింధు భవన్ ఎదురుగా విజయవాడ నగరపాలక సంస్థకు చెంది ఉన్న ఖాళీ స్థలంలో సచివాలయములు 66.67 నిర్వహణకు అనుగుణముగా గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు నిర్మించుటకు కృష్ణలంక 20 వ డివిజన్ నందు APSRMC స్కూల్ రోడ్డు లోని డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ ప్రక్కన ఖాళీ స్థలంలో క్రొత్త భవనము నిర్మించుటకు రామలింగేశ్వర నగర్ 15వ డివిజన్ నందు బాలాజీ నగర్ లో ఉన్న ఖాళీ స్థలంలో సచివాలయ భవనము నిర్మించుటకు మరియు SBI కాలనీలో సచివాలయములు 64, 272 నిర్వహణకు క్రొత్త భవనము నిర్మించుటకు అంచనాలు తయారు చేయడము జరిగినది. పైన తెలిపిన సచివాలయముల నిర్వహణకు క్రొత్త భవనము నిర్మిచుటకు ఈ క్రింది పట్టికలో పని వివరము దానికి ఎదురగా అంచనా వ్యయములను పొందుపరచడమైనది.

| Sl.No. | Name of Work | Est. Amount in Rupees |
|---|---|---|
| 1 | Construction of Ward Sachivaalayam (G+1) building (Sachivaalayam Nos.66, 67) at Brindavan colony in 19th Division. | 69,90,000.00 |
| 2 | Construction of New Sachivaalayam building at Old sanitary office building besides DP Station, Krishnalanaka in 20th Division. | 63,94,000.00 |
| 3 | Construction of Model Ward Sachivaalayam building at Balaji nagar katta road, Ramalingeswwaranagar in 15th Division. | 67,18,000.00 |
| 4 | Construction of Model Ward Sachilvaalaym (G+1) building Sachivaalayam Nos: 64, 272 at SBI Colony in 8th Division. | 71,40,000.00 |

పైన తెలిపిన క్రమ సంఖ్య 1 వ పనికి అగు అంచనా వ్యయము రూ.69,90,000/-, 2వ పనికి అగు అంచనా వ్యయము రూ.63,94,000/-, 3వ పనికి అగు వ్యయము రూ.67,18,000/- మరియు 4వ పనికి అగు వ్యయము రూ.71,40,000/- లను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియాంబులు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

29/458- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న వర్షపు నీటి డ్రైన్లను పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు విజయవాడ వారు 462 కోట్ల రూపాయలతో పనులు చేపట్టటం జరిగినది. దానిలో భాగంగా మహానాడు రోడ్డునకు అనగా NH రోడ్డు నుండి ఆటోనగర్ రోడ్డు వరకు రోడ్డుకి ఇరువైపులా కొంతమేర డ్రైన్ల పనిని పూర్తి చేసి యున్నారు. కానీ, పూర్తి కానివి వినియోగం లోకి తేవడం జరగలేదు.

ఇందు నిమిత్తము విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరు గారు ఇరుప్రక్కలా బ్యాలెన్సు ఉన్న డ్రైన్ల పని పూర్తి చేసి వినియోగము లోకి తీసుకురావడానికి అంచనాలు తయారు చేయవలసినదిగా ఆదేశాలు ఇచ్చియున్నారు.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరు గారి ఆదేశముల ప్రకారము మహానాడు రోడ్డునకు అనగా NH రోడ్డు నుండి ఆటోనగర్ రోడ్డు వరకు బ్యాలెన్సు డ్రైన్ల పనికి అంచనాలు తయారు చేసి ఈ క్రింది పట్టికలో పొందుపరచడమైనది.

| Sl.No. | Name of Work | Est. Amount in Rupees |
|---|---|---|
| 1 | Construction of Balance strom water drains to Mahanadu road from NH Junction to Autonagar road in 3rd Division.<br>(Rc.EE-III/103080/2020) | 1,98,70,000.00 |

పైన తెలిపిన పనికి అగు అంచనా వ్యయం రూ.1,98,70,000/-లను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం కోరుతూ వ్రాసిన ప్రియాంబులు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.EE-III/103080/2020)

30/459- ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.ఎస్.నెం.51, తేది.31-07-2021లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మునిసిపల్ కార్పోరేషన్ ఉద్యోగులకు, కరువు భత్యము 30.392% నుండి 33.536% వరకు పెంచుతూ, తేది.01-01-2019 నుండి తేది.31-07-2021 వరకు ప్రావిడెంట్ ఫండ్

ఖాతాలో మూడు వాయిదాల పద్దతిలో జులై, 2021 నుండి జమ చేయుటకుగాను మరియు తేది.01-07-2021వ నెల జీతము నుండి పెంచిన కరువు భత్యమును నగదు రూపములో చెల్లించుటకు ఉత్తర్వులు ఇచ్చినారు.

ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.ఎస్.నెం.50, తేది.31-07-2021 నందు పింఛనుదారులకు పింఛనుపై చెల్లించు డియర్ నెస్ రిలీఫ్ ను ఈ దిగువ తెలిపిన విధముగా పెంపుదల చేయుచూ సదరు ఉత్తర్వులు రాష్ట్రములోని అన్ని నగరపాలక సంస్థలకు వర్తింపచేయుచూ ఉత్తర్వులను జారీ చేసినారు.

1. 2015 పి.ఆర్.సి. ప్రకారము పింఛను పొందు పింఛనుదారులకు 30.392% నుండి 33.536% వరకు పెంచుతూ,
2. 2010 పి.ఆర్.సి. ప్రకారము పింఛను పొందు పింఛనుదారులకు 112.992% నుండి 118.128% వరకు పెంచుతూ,
3. 2005 పి.ఆర్.సి. ప్రకారము పింఛను పొందు పింఛనుదారులకు 259.05% నుండి 269.412% వరకు పెంచుతూ,
4. 1999 పి.ఆర్.సి. ప్రకారము పింఛను పొందు పింఛనుదారులకు 255.216% నుండి 264.214% వరకు పెంచుతూ,

సదరు డియర్ నెస్ అలవెన్సు పెంపుదలను తేది.01-01-2019 నుండి తేది.30-06-2021 వరకు గల బకాయిలను మూడు సమాన వాయిదాల పద్దతిలో జులై, 2021 నుండి పింఛనుతో పాటు చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు.

కావున ప్రభుత్వము వారు జారీ చేసిన ఉత్తర్వుల నందు సూచించినట్లు విజయవాడ నగరపాలక సంస్థలోని జనరల్ ఫండ్ నుండి జీతములు పొందు అందరు మునిసిపల్ కార్పోరేషన్ ఉద్యోగులకు కరువు భత్యము / విజయవాడ నగరపాలక సంస్థలోని అందరు సర్వీసు పింఛనుదార్లకు మరియు కుటుంబ పింఛనుదార్లకు డియర్ నెస్ రిలీఫ్ ను వర్తింప చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(C1-120905-15 ; ENo-18700)

31/460- విజయవాడ నగరపాలక సంస్థ యందు 17 సూపరింటెండెంటు పోస్టులు శాంక్షన్ కాబడియున్నవి. 2021-2022 సంవత్సరమునకు గాను ఖాళీ అయిన సూపరింటెండెంట్ పోస్టులను భర్తీ చేయుటకుగాను ఫీడరు క్యాటగిరీ అయిన సీనియర్ అసిస్టెంట్ క్యాడరు నుండి ప్యానలును తయారు చేయవలసియున్నది.

2021-2022 ప్యానల్ సంవత్సరము నందు ఈ క్రింది తెలిపిన ఖాళీలు ఏర్పడు అవకాశము కలదు.

<u>ప్రస్తుతము ఖాళీగా వున్న సూపరింటెండెంట్ పోస్టులు:</u>

| | | |
|---|---|---|
| 1 | పదవీ విరమణ సందర్భముగా ఖాళీ అయిన సూపరింటెండెంట్ పోస్టులు | 3 |
| 2 | మరణించిన సందర్భముగా ఖాళీ అయిన సూపరింటెండెంట్ పోస్టు | 1 |
| | ప్రస్తుతము ఖాళీగా వున్న సూపరింటెండెంట్ పోస్టులు | 4 |

<u>ప్రమోషన్ ద్వారా ఏర్పడబోవు సూపరింటెండెంట్ ఖాళీలు:</u>

| | | |
|---|---|---|
| 1 | అడిషనల్ అకౌంటెంట్ పదవీ విరమణ కారణముగా ఏర్పడిన ఖాళీ | 1 |
| 2 | అసిస్టెంట్ కమీషనర్ పదవీ విరమణ కారణముగా ఏర్పడిన ఖాళీ | 1 |
| | | 2 |

<u>భవిష్యతులో ఏర్పడబోవు ఖాళీలు:</u>

| | | |
|---|---|---|
| 3 | 2021-2022 లో అసిస్టెంట్ కమీషనర్ పదవీ విరమణ కారణముగా ఏర్పడబోవు ఖాళీలు (డిసెంబర్-21, మార్చి-22) | 2 |
| 4 | మార్చి,2022 లో అకౌంటెంట్ పదవీ విరమణ సందర్భముగా ఏర్పడబోవు ఖాళీ | 1 |
| 5 | మార్చి, 2022 లో రెవిన్యూ ఆఫీసర్ పదవీ విరమణ కారణముగా ఏర్పడబోవు ఖాళీ | 1 |
| 6 | ఏప్రిల్, 2022 లో సూపరింటెండెంట్ పదవీ విరమణ కారణముగా ఏర్పడబోవు ఖాళీ | 1 |
| | | 5 |

**మొత్తము పోస్టులు - 11**

ప్రభుత్వము వారి జి.ఓ.యం.యస్.నెం.366, యం.ఎ.అండ్ యు.డి. డిపార్టుమెంటు, తేది:17-04-1982 ప్రకారము సూపరింటెండెంట్ మరియు తత్సమాన స్కేలు గల పోస్టులలో నియమించుటకు కౌన్సిల్ వారికి అధికారము కలదు.

కావున, సీనియారిటీ ప్రకారము ఈ దిగువ తెలిపిన 39 మంది సీనియర్ అసిస్టెంట్లతో కూడిన 2021-22 సంవత్సరమునకు గల ప్యానల్ ను తయారు చేయడమైనది.

STATEMENT SHOWING THE CONFIRMED SENIORITY LIST TAKING INTO CONSIDERATION OF CONSEQUENTIAL SENIORITY OF SENIOR ASSISTANTS (22460-66330) WORKING IN VIJAYAWADA MUNICIPAL CORPORATION for promotion of Superintendents (Rc.C1-38970/93 Eno.15516).

| Sl. No. | Name of the employee | Present place of working | Date of Birth | Date of Appointment of as Sr.Asst. | Social Status (Whether SC/ST/ OC/BC | Date of Retirement @60yrs. | Eductional qualification | Whether passed L.B.E. Test or not as on 1.9.2003 | Disciplinary cases pending if any with file Nos. | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | U.S.H. Venu Gopal | Deputed to GWSA Department | 05-06-1970 | 06-04-2011 | OC | 30/06/2030 | Intermediate | Passed | | **Not eligible** |
| 2 | G.V. Sai | B26, Audit | 12-08-1969 | 14-03-2013 | OC | 31/08/2029 | Intermediate | Passed | | **Not eligible** |
| 3 | B. Naga Mani | R.I-VIII, Circle (R) | 24-06-1962 | 30-08-2014 | OC | 30/06/2022 | BA | Passed | | **Relinquished** for further promotions. |
| 4 | B.Shobha Devi | Education | 12-08-1968 | 30-08-2014 | SC | 31/08/2028 | B.A. | Passed | Charges pending | **Not eligible**<br><br>Charges framed on delayed in disposing the files and demanding huge amounts as bribe for disposing the files. Rc.C1-110117/2020, E.No. 881062, date 17.06-2021 |
| 5 | M.Lalitha Devi | Secretary Cell | 15-08-1968 | 30-08-2014 | OC | 31/08/2028 | B.Sc | Passed | | **Eligible** |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 6 | P.Sabitha | B27,<br>Audit,<br>010 Cell | 15-06-1968 | 30-08-2014 | BC | 30/06/2028 | Intermediate | Passed | | **Not eligible**<br>Sr.Asst. Promotion kept abeyance vide C1-38970/93 ENo.15516-3, Dt.21-07-2020. |
| 7 | D.Eswar | DC (R)<br>Chamber | 13-09-1966 | 30-08-2014 | SC | 30/09/2026 | Intermediate | Passed | | **Not eligible**<br>Sr.Asst. Promotion kept abeyance vide C1-38970/93 ENo.15516-3, Dt.21-07-2020. |
| 8 | Ch.Suryam | R.I-XIII,<br>Circle-II | 20-09-1964 | 30-08-2014 | OC | 30/09/2024 | B.Com | Not passed | | **Not eligible**<br>Sr.Asst. Promotion was given 45 years crossed. Account test was not passed. |
| 9 | K.Madhavi | R.I-XI,<br>Circle-III | 15-01-1963 | 30-08-2014 | OC | 31/01/2023 | BA | Passed | | **Eligible** |
| 10 | B.Hari Krishna | G1,<br>TP Section | 16-01-1968 | 30-08-2014 | OC | 31/01/2028 | B.Sc | Passed | | **Eligible** |
| 11 | P.Anjani | Ward Secretary Special Cell | 03-06-1974 | 06-02-2016 | OC | 30/06/2034 | MA | Passed | | **Eligible** |
| 12 | A. Prasada Rao | RI-II<br>Circle-II | 02-01-1962 | 18-04-2017 | OC | 31/01/2022 | Intermediate, | Passed | | **Not eligible**<br>Sr.Asst. Promotion kept abeyance vide C1-38970/ 93 ENo.15516-3, Dt.21-07-2020. |
| 13 | M.Mehar Baba | R.I-V,<br>Circle-II | 22-07-1964 | 18-04-2017 | OC | 31/07/2024 | B.Com | Passed | | **Eligible** |
| 14 | N.Srilakshmi | G.D.E.<br>T.M.C.H.<br>School | 09-09-1964 | 18-04-2017 | OC | 30/09/2024 | BA | Passed | | **Eligible** |
| 15 | M.Ramana | 010 Cell | 24-06-1975 | 21-04-2017 FN | ST | 30/06/2035 | BA | Passed | | **Eligible**<br>Got promotion as Sr.Asst. To fulfil adequacy at Roster Point of ST representation. |
| 16 | B.S. Bhaskar | F1, Health | 05-01-1973 | 15-07-2020 | OC | 31.01.2033 | B.Com | Passed | | **Eligible**<br>Original Seniority restored |
| 17 | K.Dhana Lakshmi | Estates Section | 26-07-1965 | 04-07-2017 AN | OC | 31/07/2025 | BA, | Passed | | **Eligible** |
| 18 | P.Srinivasa Chakravarthy | L1,<br>Legal Cell | 10-11-1963 | 18-04-2017 | OC | 30/11/2023 | BA | Passed | | **Eligible**<br>Physically Handicapped |
| 19 | K.Jhansi Rani | C4,<br>C-Section | 02-12-1972 | 07-09-2019 | SC | 31.12.2032 | MA | Passed | | **Eligible** |
| 20 | P.Madhusudana Rao | R.I-XII,<br>Circle-III (R) | 28-10-1967 | 07-09-2019 | OC Kapu | 31.10.2027 | B.Com | Passed | | **Eligible** |
| 21 | D.Roselene | C7,<br>C-Section | 10-08-1973 | 07-09-2019 | BC-C | 31.08.2033 | BSc. B.Ed., & M.A. | Passed | | **Eligible** |
| 22 | V. Lakshmi Narayana | Education | 14-05-1962 | 07-09-2019 | BC-D | 31.05.2022 | Intermediate | Not passed | | **Not eligible**<br>Sr.Asst. Promotion was given 45 years crossed. Account test was not passed. Sr.Asst. Promotion kept abeyance vide C1-38970/93 ENo.15516-3, Dt.21-07-2020. |
| 23 | M. Madhuri | R.I-IV,<br>Circle-I | 25-01-1977 | 07-09-2019 | SC | 31.01.2037 | BA | Passed | | **Eligible** |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 24 | V.S. Uma Maheswari | F2, Health | 17-08-1973 | 07-09-2019 | SC | 31.08.2033 | MA | Passed | | **Eligible** |
| 25 | K.Vinay Kumar | C1, C-Section | 01-06-1975 | 07-09-2019 | BC-C | 31.05.2035 | BA | Passed Account Test Paper code 146,148, 8 & 10 | | **Eligible** |
| 26 | V.Srinivasa Raju | R.I-VII, Circle-II | 04-06-1965 | 07-09-2019 | OC | 30.06.2025 | B.Com | Passed | | **Eligible** |
| 27 | B.Srinivasa Rao | C5, C-Section | 20-11-1964 | 07-09-2019 | SC | 30.11.2024 | B.Com | Passed Account Test Paper- I only | | **Not eligible** Sr.Asst. Promotion was given 45 years crossed. Account test Paper-II was not passed. |
| 28 | B.Uday Bhaskar | B1, Accounts | 30-01-1978 | 07-09-2019 | OC | 31.01.2038 | Intermediate | Passed | | **Not eligible** Sr.Asst. Promotion kept abeyance vide C1-38970/93 ENo.15516-3, Dt.21-07-2020. |
| 29 | K.Surendra Kumar | Profession Tax & Census | 15-01-1968 | 07-09-2019 | SC | 31.01.2028 | Intermediate | Passed | | **Not eligible** Sr.Asst. Promotion kept abeyance vide C1-38970/93 ENo.15516-3, Dt.21-07-2020. |
| 30 | K. Mahadeva Sarma | Estates Section | 27-08-1976 | 07-09-2019 | OC | 31.08.2036 | BA | Passed | | **Eligible** |
| 31 | Syed Mahaboob | C24, C-Section | 16-04-1975 | 07-09-2019 | OC | 30.04.2035 | B.Com | Passed | | **Eligible** |
| 32 | Rajulapati Srinivasa Rao | R.I-VI, Circle-II | 06-06-1965 | 07-09-2019 | BC-B | 30.06.2025 | B.Com | Passed | | **Eligible** |
| 33 | V.Izak Lenin | RTI Cell | 22-02-1974 | 15-07-2020 | SC | 28.02.2034 | Intermediate | Passed | | **Not eligible** Sr.Asst. Promotion kept abeyance vide C1-38970/93 ENo.15516-3, Dt.21-07-2020. |
| 34 | M.Jagadeesh Kumar | 010 Cell | 12-08-1966 | 15-07-2020 | OC | 31.08.2026 | Intermediate | Passed | | **Not eligible** Sr.Asst. Promotion kept abeyance vide C1-38970/93 ENo.15516-3, Dt.21-07-2020. |
| Sl. No. | Name of the employee | Present place of working | Date of Birth | Date of Appointment of as Sr.Asst. | Social Status (Whether SC/ST/ OC/BC | Date of Retirement @60yrs. | Eductional qualification | Whether passed L.B.E. Test or not as on 1.9.2003 | Disciplinary cases pending if any with file Nos. | Remarks |
| 35 | K Rambabu | Ward Secretary Special Cell | 05-05-1972 | 15-07-2020 | BC-D | 31.05.2032 | B.Com | Not passed | | **Not eligible** Sr.Asst. Promotion was given 45 years crossed. Account test was not passed. |
| 36 | K. Kalyana Chakravarthy | B13, Accounts | 01-11-1975 | 15-07-2020 | BC-D | 30.11.2035 | Intermediate | Passed | | Sr.Asst. Promotion kept abeyance vide C1-38970/93 ENo.15516-3, Dt.21-07-2020. |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 37 | J.Maruthi Rao | B19, Accounts | 05-08-1972 | 15-07-2020 | ST | 31.08.2032 | BA | Passed | | **Eligible** Got promotion as Sr.Asst. To fullfil adequacy at Roster Point of ST representation. |
| 38 | N.Nagaraju | F3, Health | 15-01-1964 | 30-09-2020 | SC | 31/01/2024 | BA | Passed | | **Eligible** |
| 39 | A.Rama Mohan | G9, TP Section | 15-01-1962 | 23-01-2021 | OC | 31.01.2022 | B.Com | Passed | | **Eligible** |

ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రమోషన్లలో ఆయా క్యాడర్లలో **SC, ST** అభ్యర్ధుల ప్రాతినిధ్యము వరుసగా **15%** మరియు **6%** లకు తగ్గకుండా నిర్వహించవలసియున్నదని మరియు ఆ విధముగా మంజూరు చేయబడిన **17** సూపరింటెండెంట్ల పోస్టులకుగాను **3** పోస్టులకు **SC** సామజిక వర్గ అభ్యర్ధులు మరియు **1** పోస్టునకు **ST** సామాజిక వర్గ అభ్యర్ధి ఉండవలసియున్నదని, ప్రస్తుతము **SC** అభ్యర్ధులు ముగ్గురు, **ST** ముగ్గురు అభ్యర్ధులు కలరు. కావున అడక్వసీ పూర్తి అయినది. రోష్టరు పాయింట్ నెం.**59** నుండి భర్తీ చేయవలసి ఉన్నది. ఇళ్ళు

ప్రభుత్వము వారు **Memo No. F-MAU01-MUNA/517/2019-D/2019, MA & UD (D) Department,** ది.**10-07-2000**వ సంవత్సరములో ఇచ్చిన వివరణ ప్రకారము పైన పేర్కొనబడిన సీనియారిటీ లిస్టు నందు డిగ్రీ పూర్తి చేయని వారు సూపరింటెండెంట్ పదోన్నతికి అర్హులు కారు. అందువలన ది.**02-06-2014** నుండి అనగా ప్రత్యేకాంధ్రప్రదేశ్ ఏర్పడిన తేదీ నుండి డిగ్రీ అర్హత లేని రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్-**2,** సూపరింటెండెంట్లు-**4** మరియు సీనియర్ అసిస్టెంట్లు-**10** వెరసి-**16** మంది యొక్క పదోన్నతులను పునర్విచారణ చేసి నిలుపుదల చేయడమైనది. మరియు ది.**16-12-2020**న ఈ కార్యాలయము వారి లేఖ ద్వారా ప్రభుత్వము వారిని తదుపరి ఉత్తర్వులు కోరడమైనది. ఇంతవరకు ఏ విధమైన ఉత్తర్వులు వచ్చియుండలేదు.

అయితే, ప్రస్తుతము ప్రభుత్వము వారు విద్యార్హతల విషయములో ఇవ్వబడిన వివరణ ప్రకారము, పైన పేర్కొనబడిన సీనియారిటీ లిస్టు నందు డిగ్రీ ఉతీర్ణత పొందనివారు సూపరింటెండెంట్ పదోన్నతికి అర్హులు కారు.

కావున, సూపరింటెండెంట్ పదోన్నతికి ఫీడర్ కేటగిరి అయిన సీనియర్ అసిస్టెంట్ క్యాడర్ లో పై తెలిపిన **39** మంది అభ్యర్ధులతో గల **2021-2022** సంవత్సర ప్యానల్ ను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(**ఆర్.సి.సి**1-38970/93 E.No.15516)

32/461- విజయవాడ నగర పరిధిలో పటమట ఆర్.ఎస్. నెంబరు.6-2A(P) & 7-1(P) లో పాలిటెక్నిక్ కాలేజీ వారి స్వాధీనములో గల స్థలము నందు ఎకర 4.09 సెంట్ల స్థలమును నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ విభాగం (Skill Development & Training Department) వారికి YSR కాలేజి నిర్మాణము కొరకు భూమిని ఇచ్చుటకు గాను కౌన్సిల్ తీర్మానమును సమర్పించవలసినదిగా కృష్ణా జిల్లా కలెక్టరు మరియు డిస్ట్రిక్ట్ మాజిస్ట్రేట్, కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారు లేఖ నెంబరు: File No. REV-ESEC0ALN(ALN)/39/2021-SA-(E6)-KCO, Rc.No.E6-1757/2020, Dt.07-09-2021 ద్వారా కోరియున్నారు.

టౌన్ సర్వేయరు గారి రిమార్కుల ప్రకారము సదరు ప్రతిపాదిత స్థలము ప్రభుత్వము వారు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజి నిమిత్తం స్థలమును సమీకరించి (అక్వైర్ చేసి) కేటాయించినారనియు, ప్రస్తుతము వారి ఆధీనములోనే వున్నదనియు తెలియజేయుచూ ప్రతిపాదిత స్థలము ఎకర 4.09 సెంట్ల భూమి పటమట లోని 1) ఆర్.ఎస్.నెం.5/2B పార్ట్ లో ఎకర 1.50 సెంట్లు,

2) ఆర్.ఎస్.నెం. 6/2A పార్ట్ లో ఎకర 2.56 సెంట్లు, 3) ఆర్.ఎస్.నెం.7/1 పార్ట్ లో ఎకర 0.03 సెంట్లు వెరశి మొత్తము ఎకర 4.09 సెంట్ల భూమిగా కలిగియున్నదని తెలియజేసినారు.

తదుపరి ప్రతిపాదిత స్థలమును తనిఖీ చేయగా నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ విభాగం (Skill Development & Training Department) వారికి YSR కాలేజి నిర్మాణము కొరకు ఎకర 4.09 సెంట్ల భూమి సమీకరించుటకు గాను, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజి వారి ఆధీనము లో గల భూమి నందు పాలిటెక్నిక్ కాలేజి తూర్పు భాగమున (ఆర్.ఎస్.నెం.6) ఎకర 2.56 సెంట్లు మరియు పాలిటెక్నిక్ కాలేజి పడమర భాగమున (ఆర్.ఎస్.నెం.5 & 7) ఎకర 1.53 సెంట్లు వెరశి మొత్తము ఎకర 4.09 సెంట్ల భూమి రెండు భాగములుగా లభ్యముగా కలదని తెలియజేసియున్నారు.

కావున నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ విభాగం (Skill Development & Training Department) వారికి YSR కాలేజి నిర్మాణము కొరకు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజి వారి ఆధీనములో గల భూమి నందు 1) ఆర్.ఎస్.నెం.5/2B పార్ట్ లో ఎకర 1.50 సెంట్లు, 2) ఆర్.ఎస్.నెం.6/2A పార్ట్ లో ఎకర 2.56 సెంట్లు, 3) ఆర్.ఎస్.నెం.7/1 పార్ట్ లో ఎకర 0.03 సెంట్లు వెరశి మొత్తము ఎకర 4.09 సెంట్ల భూమి నందు, సదరు ప్రతిపాదిత స్థలమునకు తూర్పు వైపున 200'.0" జాతీయ రహదారి కలదనియు మరియు ఉత్తరము వైపున 80'.0" మాస్టర్ ప్లాన్ రోడ్ కలదనియు సదరు రోడ్ ప్రస్తుతము 63'.6" మాత్రమే వున్నందున ప్రతిపాదిత స్థలము నందు 5.00 మీటర్లు రోడ్ వెడల్పునకు మినహాయించుకొని మిగిలిన స్థలమును కేటాయించుటకు గాను గౌరవ కౌన్సిల్ వారి సమ్మతి కొరకు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-115956/2021 - ఇ.ఆఫీసు నెం:903785)

33/462- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు సచివాలయముల నిర్వహణ ఏర్పాటు చేయటము జరిగినది. కొన్ని సచివాలయములు ప్రభుత్వ భవనములలో మరియు కొన్ని సచివాలయముల నిర్వహణ అద్దె భవనములలో జరుగుచున్నది.

ఇందు నిమిత్తం విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరు గారు విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించి వున్న స్థలములలో క్రొత్త భవనములు నిర్మించుటకు అంచనాలు తయారు చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చియున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరు గారి ఆదేశముల ప్రకారం 60వ డివిజన్ లో వాంబే కాలనీలో గల 'B' మరియు 'H' బ్లాకుల యందు విజయవాడ నగర పాలక సంస్థకు చెంది వున్న ఖాళీ స్థలంలో సచివాలయములు 262, 263 కార్యకలాపాల నిర్వహణకు అనుగుణంగా గ్రౌండ్ ఫ్లోరు మరియు మొదటి అంతస్తు నిర్మించుటకు అంచనాలు తయారు చేయడం జరిగినది. పైన తెలిపిన సచివాలయముల నిర్వహణకు క్రొత్త భవనము నిర్మించుటకు అగు అంచనా వ్యయముల వివరములను ఈ క్రింది పట్టిక లో పొందుపరచడమైనది.

| S. No | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of Ward Sachivalayam (G+1) building for Sachivalayam No.263 at 'B' Block of Vambay Colony in 60$^{th}$ Division.<br>(Rc.E11-116210/2021) | 69.90 |
| 2 | Construction of Ward Sachivalayam (G+1) building for Sachivalayam No.262 at 'H' Block of Vambay Colony in 60$^{th}$ Division.<br>(Rc.E11-115934/2021) | 69.90 |

పైన తెలుపబడిన పనులు, ఆయా పనులకు ఎదురుగా చూపబడిన అంచనా విలువ ప్రకారం నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి పరిపాలనా ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E11-116210/2021)

34/463- విజయవాడ మధ్య నియోజకవర్గము నందు గల అయోధ్యా నగర్ డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్ నుండి దేవీ నగర్ డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్ వరకు గల పాడైపోయిన డ్రైనేజి పంపింగ్ మెయిన్ స్థానము నందు క్రొత్తగా పంపిగ్ మెయిన్ వేయుటకు 14వ ఆర్ధిక సంఘ నిధులు 2017-18 బేసిక్ గ్రాంట్ నందు రూ.80.00 లక్షలు మంజూరు చేయబడినవి. సదరు పనికి 10 సార్లు టెండర్లు పిలువగా కాంట్రాక్టర్లు ఎవరూ టెండర్ల యందు పాల్గొని యుండలేదు.

| వరుస సంఖ్య | పని పేరు | అంచనా విలువ (రూ. లక్షలలో) |
|---|---|---|
| 1 | Replacement of existing damaged Sewerage Pumping main (DI) from Ayodhya Nagar DP Station to Devi Nagar DP Station. (Rc.E11-116540/2020) | 80.00 |

సదరు పంపింగ్ మెయిన్ తీవ్రముగా పాడైపోయినందు వలన పలుమార్లు డ్రైనేజి వాటరు లీకు అయ్యి ప్రజారోగ్యమునకు భంగము వాటిల్లుచున్నది.

14వ ఆర్ధిక సంఘ నిధుల వినియోగ గడువు 31.03.2022 వరకు ఉన్నది. పైన తెలుపబడిన పనిని అత్యవసరముగా చేయవలసి ఉన్నందున, సదరు పనికి సంబంధించిన 14వ ఆర్ధిక సంఘ నిధులు గడువు తేది.31.03.2022 లోగా విడుదల అయిన యెడల వాటి నుండి భరించుటకు, అట్లు విడుదల కాని యెడల సదరు పనికి అగు అంచనా వ్యయము రూ.80.00 లక్షలు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి భరించుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది.

(Rc.E11-116540/2020)

35/464- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I పరిధిలో గల వివిధ రోడ్లకు గాను 14th ఫైనాన్సు కమిషన్ గ్రాంట్ ఉత్తర్వుల నెం.5946/2016/B4-BG07, తేది.23.01.2020 నందు ఈ క్రింది పనులు మంజూరు కాబడినవి మరియు టెండర్లు పిలుచుట జరిగినది. ఈ మూడు పనులకుగాను ఒక్క పని ఇంకను టెండర్ల దశలోనే వున్నది. గవర్నమెంట్ వారి నుండి 14th ఫైనాన్సు కమిషన్ గ్రాంట్ నిధులు మంజూరు చేయబడి, నిధుల విడుదల జాప్యము అగుచున్నది. అందువలన టెండర్లు దాఖలు చేయుటలేదు, దాఖలు చేసిన పనులు ప్రారంభించి పని పూర్తి చేయుటలో జాప్యము జరుగుచున్నది.

| క్రమ సంఖ్య | పనిపేరు | పని స్థితి | అంచనా మొత్తము లక్షలలో | కాంట్రాక్టర్ పేరు |
|---|---|---|---|---|
| 1 | డివిజన్ నెం.32,34,35 & 37 నందు కె.టిల్. రోడ్డు చిట్టినగర్ జంక్షన్ నుండి గణపతి రావు రోడ్ జంక్షన్ (నెహ్రూ బొమ్మ) వరకు సి.సి రోడ్డు మరియు పేవ్మెంట్ వేయుట (క్రొత్త డివిజన్ నెం. 48, 51, 49 మరియు 50) Rc.E6-102940/2020 | టెండర్ దశ | 350.00 | ---- |

| | | | | |
|---|---|---|---|---|
| 2 | 38 వ డివిజన్ లోని కుమ్మరి బజార్ క్రాస్ రోడ్లు ఎ) ఒకటవ లైన్ డోర్ నెం. 9-60-26 నుండి 9-51-8 వరకు<br>బి) రెండవ లైన్ డోర్ నెం. 9-60-23 నుండి 9-50-9 వరకు<br>సి) మూడవ లైన్ సాయిబాబా గుడి నుండి 9-49-10 వరకు<br>డి) నాలుగవ లైన్ డోర్ నెం. 9-60-19 నుండి 9-48-8 వరకు<br>ఇ) ఐదవ లైన్ డోర్ నెం. 9-60-17 నుండి 9-47-7/A వరకు<br>యఫ్) అరవ లైన్ డోర్ నెం. 9-60-14 నుండి 9-46-11/D వరకు<br>జి) ఏడవ లైన్ డోర్ నెం. 9-60-9 నుండి 9-45-10 వరకు మరియు<br>హెచ్) ఎనిమిదవ లైన్ డోర్ నెం. 9-44-1 నుండి 9-44-9 వరకు కు సి సి రోడ్డు వేయుట (క్రొత్త డివిజన్ నెం. 51) Rc.E6-102936/2020. | పని ప్రారంభించబడినది | 75.00 | రవి తేజ ప్రాజెక్ట్స్ |
| 3 | 29 వ డివిజన్ ఊర్మిళా నగర్ మెయిన్ రోడ్డు బైపాస్ రోడ్డు జంక్షన్ నుండి కటేళ రోడ్డు జంక్షన్ వరకు హాట్ మిక్స్ ప్రాసెస్ తో బి.టి. రోడ్డు వేయుట. (క్రొత్త డివిజన్ నెం. 43) Rc.E6-102932/2020. | పని ప్రారంభించబడినది | 110.00 | జి.యస్. ఇన్ఫ్రా |

14వ ఆర్థిక సంఘు నిధుల వినియోగ గడువు ది.31-03-2022 వరకు ఉన్నది. పైన తెలుపబడిన 3 పనులను అత్యవసరముగా చేయవలసి యున్నందున సదరు పనులకు సంబంధించిన 14వ ఆర్థిక సంఘు నిధులు గడువు తేది.31-03-2022 లోగా విడుదల అయిన యెడల వాటి నుండి భరించుటకు, మరియు సదరు పనులను తేది.31-03-2021 లోపుగా పూర్తి కాబడి, 14వ ఆర్థిక సంఘు నిధులు విడుదల కాని యెడల సదరు పనులకు అగు అంచనా వ్యయమును తేది. 31-03-2022 తదుపరి నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు గాను అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E6-102936/2020)

36/465- విజయవాడ నగరపాలక సంస్ద సర్కిల్-I పరిధిలో గల వివిధ అబివృద్ది పనులకు గాను ఉత్తర్వుల నెం.65, తేది.03.02.2020 మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ డిపార్టుమెంటు (బడ్జెట్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు రూ.100.00 కోట్ల గ్రాంట్ క్రింద సర్కిల్-I విద్యాధరపురం లో ఇండోర్ మరియు అవుట్ డోర్ స్టేడియం నిర్మాణము కొరకు రూ.8.00 కోట్లు మంజూరు కాబడినది.

మరియు వీటి నిర్మాణపు అంచనాలు తయారు చేయుటకు M/s.RV అసోసియేట్స్, హైదరాబాద్ వారికి టెండర్ల ద్వారా అప్పగించుట జరిగినది. అందుపై M/s. RV అసోసియేట్స్, హైదరాబాద్ వారు తయారుచేసిన నిర్మాణపు అంచనాలు ప్రకారము అంచనా మొత్తము రూ.14.00 కోట్లు తయారు చేసియున్నారు. అందుపై ఈ క్రింది తెలియజేసిన విధముగా స్టేడియం నందు సౌకర్యములు కలవు.

<u>విస్తీర్ణము:</u> 8.908 ఎకరాలు

<u>సౌకర్యములు</u>

1.ఇండోర్ బాడ్మింటన్ కోర్ట్స్ 4 నెం.
2. క్రికెట్ పిచ్ 6 నెం.
3. కరాటే ప్రాక్టీసు ఏరియా
4. పబ్లిక్ టాయిలెట్ బ్లాక్
5. స్కేటింగ్ రింక్
6. టెన్నిస్ కోర్ట్ 2 నెం.
7. బాస్కెట్ బాల్ కోర్ట్
8. కబాడీ కోర్ట్
9. 2 వీలర్ పార్కింగ్
10. జాగింగ్ ట్రాక్ మరియు సైకిల్ ట్రాక్
11. 200 మీటర్స్ రన్నింగ్ ట్రాక్
12. లాంగ్ జంప్ & త్రిపుల్ జంప్
13. ఖో-ఖో
14. యోగ పవేలియన్
15. ఓపెన్ జిమ్
16. వాలీ బాల్
17. 4 వీలర్ పార్కింగ్

కనుక సర్కిల్-I విద్యదరపురంలో ఇండోర్ మరియు అవుట్ డోర్ స్టేడియం నిర్మాణము కొరకు మొత్తము అంచనాల విలువ రూ.14.00 కోట్లు ఇందులో రూ.8.00 కోట్లు ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు రూ.100.00 కోట్ల గ్రాంట్ నందు మంజూరు చేసినారు. మిగిలిన రూ.6.00 కోట్లు విజయవాడ నగరపాలక సంస్ధ సాధరణ నిధుల నుండి చెల్లించుటకు గాను అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి మందుంచటమైనది.

(ఆర్.సి. ఇ6-116379/2021)

37/466- శ్రీమతి నూర్జహాన్ బేగం, సెకండరీ గ్రేడ్ టీచర్, మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, గొల్లపల్లి, నూజివీడు మండలం తమ అర్జీ నందు తాను ది.29.06.2016 నుండి సెకండరీ గ్రేడ్ టీచర్ గా గొల్లపల్లి గ్రామము నందు పని చేయుచున్నానియు మరియు తన భర్త: శ్రీ షేక్ అబ్దుల్ ఖుద్దూస్, విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన గాంధీజీ మునిసిపల్ హై స్కూల్ నందు స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్) నందు టీచర్ గా పని చేయుచున్నారని మరియు తమ అత్త గారు పెరాలిసిస్ వ్యాధితో బాధ పడుచున్నందున వైద్య సహాయము రీత్యా తాను విజయవాడలో ఉండుట అత్యవసరము అయినదని తెలియచేసినారు మరియు మునిసిపల్ కౌన్సిల్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ వారి నిరభ్యంతర లేఖ కొరకు కోరి యున్నారు.

గౌరవ హోమ్ శాఖ మంత్రివర్యులు తమ లేఖ తేది.23.06.2021 నందు శ్రీమతి మొహమ్మద్ నూర్జహాన్ బేగం, సెకండరీ గ్రేడ్ టీచర్, MPPS గొల్లపల్లి గ్రామము, నూజివీడు మండలము గారిని విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ నందు ఏదయినా పాఠశాలకు సదరు టీచర్ గారి భర్త విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ నందు గాంధీజీ మునిసిపల్ హై స్కూల్ నందు స్కూల్ అసిస్టెంట్ టీచర్ గా పని చేయుచున్నందున Spouse Grounds ను అనుసరించి బదిలీ చేయవలసిందిగా కోరియున్నారు. ప్రస్తుతం సుమారుగా 39 SGT టీచర్ పోస్టులు విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ నందు ఖాళీగా ఉన్నాయి. మరియు కొన్ని పాఠశాల లలో విద్యార్ధుల సంఖ్య ఎక్కువగా ఉండి టీచర్ల కొరత ఎక్కువగా ఉండి టీచర్ల కొరత తీవ్రముగా ఉన్నందున మరియు డైరెక్ట్ రిక్రూట్మెంట్ పై కొత్త టీచర్లు నూతన DSC ద్వారా వచ్చుటకు ఇంకనూ సమయము పట్టు విషయమును అనుసరించి శ్రీమతి నూర్జహాన్ బేగం, సెకండరీ గ్రేడ్ టీచర్, మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, గొల్లపల్లి, నూజివీడు మండలం గారిని విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ నందు ప్రస్తుతము ఉన్న SGT టీచర్ల సీనియారిటీ లిస్టు నందు చివరి ర్యాంకు నందు తీసుకొను పద్ధతి పై మరియు గౌరవ హోమ్ శాఖా మంత్రివర్యుల సిఫారసును అనుసరించి విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ నందు ఉన్న ఏదైనా ఎలిమెంటరీ పాఠశాలకు బదిలీ

కొరకు మునిసిపల్ కౌన్సిల్, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.K2-116168/2021)

38/467- కౌన్సిల్ నకు తెలియచేయునది ఏమనగా విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు TDR మునిసిపల్ కార్పోరేషన్ ఎలిమెంటరీ స్కూల్ నందు సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేయుచున్న శ్రీ నీలం జోయల్ కుమార్ తన భార్య అనంతపురం పట్టణము నందు రూరల్ వాటర్ సప్లై స్కీం డిపార్ట్మెంట్ నందు అసిస్టెంట్ ఇంజనీర్ గా పని చేయుచున్నారనియు మరియు తన భార్యకు కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆపరేషన్ జరిగినందున తన సహాయం అత్యవసరము అయి ఉన్నదని తెలియచేసారు.

కావున spouse grounds పై మరియు మెడికల్ గ్రౌండ్స్ పై విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నుండి అనంతపురం మునిసిపల్ కార్పోరేషన్ లోని ఏదయినా స్కూల్ నకు బదిలీ కొరకు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నుండి NOC ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

కావున spouse grounds పై మరియు మెడికల్ గ్రౌండ్స్ పై శ్రీ నోయెల్ జోయల్ కుమార్, సెకండరీ గ్రేడ్ టీచర్, మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్, విజయవాడ గారిని అనంతపురం మునిసిపల్ కార్పోరేషన్ కు బదిలీ కొరకు No Objection Certificate ఇచ్చుట కొరకు మునిసిపల్ కౌన్సిల్ ఆమోదం కొరకు సమర్పించడమైనది.

(Rc.K2-116052/2021)

39/468- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము "దసరా పండుగ" ను రాష్ట్ర పండుగగా డిక్లేర్ చేయడం జరిగినది. ప్రతి సంవత్సరము దసరా ఉత్సవమును 9 రోజుల పాటు ఇంద్రకీలాద్రి కొండ పై జరుపబడును. అమ్మ వారి దర్శనము కొరకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేయుదురు.

విజయవాడ నగరపాలక సంస్థ దసరా ఉత్సవములలో భాగముగా ఘాటుల వద్ద, ఇంద్రకీలాద్రి కొండ చుట్టూ, ఒన్ టౌన్ ఏరియాలో మరియు ముఖ్యమైన కూడళ్ళలో కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులను కాంట్రాక్టరు గారి ద్వారా నియమించబడి పారిశుద్ధ్య పనులు 24 గంటలు మూడు షిఫ్టులలో నిర్వహించడం జరుగును. దసరా శరన్నవరాత్రులకు ఒక రోజు ముందుగా మరియు దసరా పండుగ తరువాత 2 రోజులు మొత్తము 12 రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

దసరా ఉత్సవములు ది.07-10-2021 నుండి 15-10-2021 వరకు 9 రోజుల పాటు ఇంద్రకీలాద్రి కొండపై విశేషముగా నిర్వహించబడును. సదరు మొత్తము పన్నెండు రోజులు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు 3 షిఫ్టులలో నిర్వహించుటకు గాను అదనముగా 650 మంది కాంట్రాక్టు వర్కర్లు అవసరమగును. సదరు వర్కరునకు రోజుకు రూ.400/- చొప్పున చెల్లించబడును. 650 మంది వర్కర్లకు అగు వ్యయం రూ.31,20,000/-లు (650 మంది X 12 రోజులు X రూ.400/- చొప్పున) = 31,20,000/- మాత్రమే మరియు ఇతర ఛార్జీలు 1,80,000/- = మొత్తము కలిపి రూ.33,00,000/-లు సదరు వర్కర్లను ఈ ప్రొక్యూర్మెంటు ద్వారా షార్టు టెండర్లు పిలిచి నియమించుకొనుటకు గాను మరియు అందులకు అగు వ్యయం సుమారు రూ.33,00,000/- (అక్షరాల ముప్పై మూడు లక్షల రూపాయలు) మాత్రమే మంజూరు చేయవలసినదిగాను సదరు మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకు గాను ముందస్తు ఆమోదము కొరకు కౌన్సిలు వారి ముందు ఉంచటమైనది. (ఆర్.సి.ఎఫ్1-116232/2021)

40/469- విజయవాడ నగరపాలక సంస్థ నగర పరిధిలో వీధి దీపముల నిర్వహణను 2015 GoI & GoAP విధానాల ప్రకారం EESL, నోయిడా, ఉత్తరప్రదేశ్ వారికి పిపిపి మోడ్ కింద అప్పగించబడినది. విజయవాడ నగరపాలక స్టాండింగ్ కమిటీ ఆమోదం ప్రకారము VMC & M/s. EESL వారికి మధ్య ఒక ఒప్పందం కూడా జరిగినది. సదరు ఒప్పందం ప్రకారం EESL వారు 30,000 పాత వీధి దీపములను మార్చికొత్త LED వీధి దీపములను ఏర్పాటు చేసి వాటి నిర్వహణ కొరకు సెంట్రల్ కంప్యూటర్ మానిటరింగ్ ద్వారా వివిధ ప్రదేశాలలో ఏర్పాటు చేసిన 520 నెం.ల CCMS బాక్స్ లను 7 సంవత్సరముల కాలములో 95% లైట్లు వెలిగించే విధముగా నిర్వహణ చేయవలసి యున్నది.

తదుపరి M/s. EESL వారు మే 2015 నుండి ప్రారంభించి ఫిబ్రవరి 2016 నాటికి 30,628 పాత వీధి దీపముల స్థానములో కొత్త LED వీధి దీపములను ఏర్పాటు చేసి, మార్చి 2016 నుండి విజయవాడ నగరంలో వీధి దీపముల నిర్వహణను M/s.EESL వారు స్వయంగా చేయుచున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ అభ్యర్థన మేరకు M/s. EESL వారు అదనముగా 4,500 కొత్త LED వీధి దీపములను ఏర్పాటు చేసినారు. సదరు M/s.EESL మొత్తం 34,500 వీధి దీపముల నిర్వహణ చేయుచున్నది. ప్రస్తుతం M/s.EESL వారికి 32,296 వీధి దీపములకు మాత్రమే నగపాలకసంస్థ ద్వారా చెల్లింపులు జరుగుచున్నవి. ప్రతి నెల M/s.EESL వారికి సుమారు రూ.55.00 లక్షల వరకు నెలవారీ ఛార్జీలు చెల్లించబడుతున్నవి. ఇంకనూ రూ.11.00 కోట్లను చెల్లించవలసియున్నది. M/s.EESL వారు వీధి దీపముల నిర్వహణలో కొన్ని లోపాలను గమనించిడమైనది.

- CCMS బాక్స్ లు సరిగా పనిచేయకపోవడం వలన 60% ఆన్ & ఆఫ్ లను మాన్యువల్ ఆపరేషన్ చేయవలసి వస్తున్నది.
- మాన్యువల్ ఆపరేషన్ వలన వీధి దీపముల ఆన్ & ఆఫ్ లకు ఆలస్యము అగుచున్నది. అలాగే విద్యుత్ వినియోగం పెరుగుదల వలన నెలవారీ C.C ఛార్జీలు పెరుగుచున్నవి.
- వీధి దీపముల మరమ్మతులకు హాజరు కావడానికి తక్కువ సిబ్బందిని నియమించడం మరియు ఆన్ & ఆఫ్ చేయడం వలన వీధి దీపముల మరమ్మతులకు హాజరు కావడం ఆలస్యం అవుతుంది. ఇది ప్రజలకు చాలా అసౌకర్యం కలుగుతుంది.
- సిబ్బందికి అవసరమైన నిర్వహణ విడి భాగాలను సరఫరా చేయకపోవడం అంటే డ్రైవర్లు, SPD లు, వైర్ కాయిల్ MCB లు & కండక్టర్లు మొదలైనవి లేకపోవడం వలన (దాదాపు 85%) వీధి దీపములు మాత్రమే వెలుగుచున్నవి.
- EESL నిర్వహణ సిబ్బందికి సక్రమంగా జీతాలు చెల్లించకపోవడం వలన సిబ్బంది హాజరు శాతం తక్కువగా ఉంటుంది.

M/s.EESL నిర్వహణలో పైన పేర్కొన్న లోపాల కారణంగా విజయవాడ నగరపాలక సంస్థ క్రింది వాటిని గమనిస్తోంది:

- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు వీధి దీపములు వెలిగించకపోవడంపై ఫోన్ కాల్స్, వాట్సాప్, పురసేవ, స్పందన మొదలైన వాటి ద్వారా అనేక ఫిర్యాదులు అందుతున్నాయి మరియు ఫిర్యాదులు సుదీర్ఘకాలం పెండింగ్ లో ఉంటున్నవి.
- వీధి దీపములు వెలగకపోవడం గురించి సంబంధిత డివిజన్ల కార్పోరేటర్లు VMC అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.
- M/s.EESL నిర్వహణ సరిగా చేయని కారణంగా విజయవాడ నగరపాలక సంస్థపై ప్రజలలో చెడు అభిప్రాయం పెరుగుతోంది.

పైన పేర్కొన్న అంశములతో ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు సమీక్షా సమావేశంలో సూచనల ప్రకారం వెలగని వీధి దీపములను పునరుద్ధరించడానికి మరియు LED వీధి దీపములకి సంబంధించిన ఇతర మరమ్మతులకు సామగ్రిని కొనుగోలు చేయాలని ప్రతిపాదించడమైనది.

ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారి సూచన మేరకు వీధి దీపముల సామగ్రిని కొనుగోలు చేయుటకు తయారు చేసిన అంచనా మొత్తము రూ.2.0 కోట్లగా వచ్చినది. సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి వెచ్చించుటకు అనుమతి కోరడమైనది.

కావలసిన సామాగ్రి వివరములు:

| క్రమ సంఖ్య | సామాగ్రి వివరము | Qty | రేటు | అమౌంట్ |
|---|---|---|---|---|
| 1 | 20W డ్రైవర్స్ | 4500 | 397.65 | 17,89,425 |
| 2 | 45W నుంచి 90W డ్రైవర్స్ | 7200 | 908.92 | 65,44,224 |
| 3 | 120W నుంచి 180W డ్రైవర్స్ | 4000 | 1590.61 | 63,62,440 |
| 4 | 2.5 Sqmm WPSC (వెదర్ ప్రూఫ్ సింగల్ కోర్) ISI అల్యూమినియం | 30000 Rmt | 8.62 | 2,58,600 |
| 5 | PVC టేప్ రోల్ | 10000 | 22.72 | 2,27,200 |
| 6 | 6-32A SP MCB | 2000 | 237.45 | 4,74,900 |
| 7 | 40-63A FP MCB | 500 | 2293.88 | 11,46,940 |
| | | మొత్తము | | 1,68,03,729 |
| | | GST, QC & NAC | | 31,96,271 |
| | | మొత్తము | | 2,00,00,000 లేదా Rs.2.00 కోట్లు |

పైన తెలుపబడిన రూ.2.00 కోట్లు మొత్తమును M/s.EESL వారికి చెల్లించవలసిన చెల్లింపుల నుండి తిరిగి రికవరీ చేయబడును.

కావున పైన తెలిపిన వీధి దీపముల సామగ్రిని కొనుగోలు చేయుటకు తయారు చేసిన అంచనా మొత్తము రూ.2.0 కోట్లను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి వెచ్చించుటకు మరియు పరిపాలన అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(ఆర్.సి.ఇ3-116383/2021)

41/470- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం నందు ప్రధాన ప్రవేశ మార్గము పైన 30 మీటర్ల పరిధిలో 70 KWp సోలార్ రూఫ్ టాప్ సిస్టం ఏర్పాటు చేయుటకు NRDCAP కృష్ణాజిల్లా వారిచే అంచనాలు ఈ క్రింది విధముగా ఉన్నవి.

| క్రమ సంఖ్య | పని వివరము | అంచనా విలువ రూపాయలలో |
|---|---|---|
| 1 | సోలార్ పవర్ ప్లాంట్ ఖర్చు (అన్ని ఖర్చులతో కలిపి) | 32,22,250.00 |
| 2 | Bi-Directional మీటర్, ఎక్స్ ట్రా కేబుల్ ఎక్స్ ట్రా సివిల్ వర్క్, మొదలగునవి (అన్ని ఖర్చులతో కలిపి) | 9,50,000.00 |
| 3 | వాటర్ ప్రూఫ్ సీలేంట్ | 20,000.00 |
| 4 | NRDCAP సర్వీస్ చార్జెస్ @ 3% | 96,668.00 |
| 5 | GST చార్జెస్ 18% | 17,401.00 |

| | | |
|---|---|---|
| 6 | పానెల్స్ శుభ్ర పరచుటకు స్పింకేలెర్ ప్రెషర్ మోటర్ | 3,48,000.00 |
| 7 | ప్రొవిజన్ | 781.00 |
| | మొత్తము ఖర్చు | 46,55,100.00 |
| 8 | స్టేడియం ప్రధాన మార్గములో ఉన్న రూఫ్ ను తొలగించి స్ట్రెంగ్తెనింగ్ సోలార్ రూఫ్ ఏర్పాటు చేయుటకు. | 14,86,900.00 |
| | 70 KWP సోలార్ రూఫ్ టాప్ సిస్టం ఏర్పాటుకు మొత్తము ఖర్చు | 61,42,000.00 |

70 KWP సోలార్ రూఫ్ టాప్ సిస్టం ద్వారా ఉత్పత్తి చేయు విద్యుత్తు ఉత్పత్తి వివరములు:

| | |
|---|---|
| ఒక సంవత్సరం ఉత్పత్తి చేయు యూనిట్లు | 78,000 యూనిట్లు |
| ఒక సంవత్సరం కాలానికి ఉత్పత్తి చేయు విద్యుత్తు @ 8/- చొప్పున | 6,24,000.00 |
| పెట్టుబడి తిరిగి వచ్చు కాల పరిమితి | 5.8 సంవత్సరములు |
| ఒక సంవత్సర కాలమునకు తగ్గించు కార్బన్ ఉద్గారాలు | 54.6 మీటర్ల |
| అవసరమగు స్థలము | 600 Sq.Mts. |

NREDCAP జిల్లా మేనేజర్, కృష్ణాజిల్లా వారు లేఖలో పేర్కొన్న విధముగా రూ.61,42,000.00 మొత్తమును వారి యొక్క బ్యాంకు ఖాతాలో జమచేయవలసినదిగా తెలిపియున్నారు.

IGMC స్టేడియంలోని 800 చదరపు అడుగుల విస్తీర్ణంకు గాను ప్రధాన ద్వారం మీద ట్రస్‌లు తొలగించి 70 KWP సోలార్ రూఫ్‌టాప్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయు నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తం రూ.61,42,000.00 (46,55,100+14,86,900) తో NREDCAP, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ద్వారా VMC అధికారుల పర్యవేక్షణలో పనిని చేపట్టుచున్నారు.

జిల్లా మేనేజర్, NREDCAP వారి లేఖ ప్రకారము పై తెలిపిన ప్రాజెక్ట్ పెట్టుబడి మొత్తము 5.8 సంవత్సరాలలో తిరిగి వస్తాయి అని, కార్బన్ ఉద్గారాలు 54.6 Mts మేరకు తగ్గుతాయి అని, అలాగే ఏడాదికి 70 KWP ఉత్పత్తి చేయబడిన విద్యుత్తుతో స్టేడియం ఆవరణలో 2 రిజర్వాయర్లు నింపడానికి మరియు గుప్త కళ్యాణమండపం ప్రాంగణం వద్ద 1 రిజర్వాయర్ నింపుటకు ఉపయోగపడును. దీని కోసం విజయవాడ నగరపాలక సంస్థ నెలకు సగటున 24,000 పవర్ యూనిట్లను వినియోగిస్తోంది, దీని వలన APCPDCL కి సగటున రూ.2,20,000/- చెల్లిస్తోంది.

70 KWP సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్ట్ అవుట్‌పుట్ యొక్క వివరములు.

| | |
|---|---|
| రోజుకు కనీస విద్యుత్ ఉత్పత్తి | 280 యూనిట్లు (70 x 4 యూనిట్లు ఒక KWPకి) |
| నెలకు కనీస విద్యుత్ ఉత్పత్తి | 8400 యూనిట్లు (280 x 30 రోజులు) |
| సోలార్ ప్లాంట్ నిర్మాణం వల్ల పొదుపు | నెలకు రూ.70,000/- (లేదా) సంవత్సరానికి రూ .8.40 లక్షలు |
| పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని తిరిగి వచ్చే కాలం | 5.8 సంవత్సరాలు |

కావున, IGMC స్టేడియంలో నెట్ మీటరింగ్ సిస్టమ్‌తో గ్రిడ్ కు కనెక్ట్ చేయబడిన 70KWP లీక్‌ప్రూఫ్ సోలార్ రూఫ్‌టాప్ సిస్టంను రూ.61,42,000.00 (అక్షరాల అరవై ఒక్క లక్షల నలబై రెండు వేలు మాత్రమే) వ్యయంతో ఏర్పాటు చేయుటకు పరిపాలన అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(ఆర్.సి.ఇ3.116385/2021)

42/471- విజయవాడ నగరములో జె.యన్.యన్.యు.ఆర్.యం పధకం క్రింద జక్కంపూడి నందు 20 యం.యల్.డి సామర్థ్యం గల సీవేజి ట్రీట్మెంట్ ప్లాంటు నిర్మాణము కొరకు 'E"ప్రొక్యురుమెంట్ పద్ధతి ద్వారా విజయవాడ నగరపాలక సంస్థ టెండర్లు ఆహ్వానించడము జరిగినది. తదనుగుణముగా ఈ ప్లాంటు నిర్మాణము చేపట్టుటకు విజయవాడ నగరపాలక సంస్థతో సదరు గుత్తేదారు సంస్థ M/s. APR Projects Pvt Ltd, Hyderabad వారు **1375.00** లక్షల రూపాయిలతో అగ్రిమెంటు అయిఉన్నారు.

దీనిప్రకారము సదరు గుత్తేదారు సంస్థ 20 MLD సీవేజి ట్రీట్మెంట్ ప్లాంటు జక్కంపూడి నందు నిర్మాణము చేపట్టడం జరిగినది. ఇప్పటివరకు సదరు గుత్తేదారు సంస్థ చేపట్టిన సివిల్ పనుల నిమిత్తము 992.10 లక్షలు పేమెంట్ చెల్లింపు జరిగినది. తదుపరి గుత్తేదారు సంస్థ కోటి రూపాయల విలువ గల పని చేసియున్నారు. దీనికి సంబంధించిన పేమెంట్ చెల్లించవలసి యున్నది.

ఈ పరిస్థితులలో జె.యన్.యన్.యు.ఆర్.యం పధకం క్రింద నిధులు అందుబాటులో లేనందున సదరు గుత్తేదారు సంస్థ నిర్మాణము ఆపివేయడం జరిగినది. ఈ ప్లాంటు నిర్మాణము పూర్తిచేసి వినియోగములోనికి తీసుకొనిరావడానికి కావలసిన నిధులు మొత్తము క్రింద తెలిపిన స్టేట్మెంట్ ఆధారముగా తెలియజేయడమైనది.

| VIJAYAWADA MUNICIPAL CORPORATION | |
|---|---|
| STATEMENT SHOWING THE REQUIREMENT OF BALANCE AMOUNT FOR COMPLETION OF 20 MLD STP AT JAKKAMPUDI | |
| Total Payment paid to the Contract Agency | Rs. 992.10 Lakhs |
| Balance Amount | Rs.3,82,90,000.00/- |
| Add GST @12% on balance amount | Rs. 45,94,800.00/- |
| Add TPQC @1.99% on balance amount | Rs.7,61,971.00/- |
| Add GST@18% on TPQC | Rs.1,37,154.78/- |
| Sub Total | Rs. 4,37,83,925.78/- |
| Add for unforeseen items and power charges | Rs.12,16,074.22/- |
| Balance Total Amount required for completion of STP | **Rs. 4,50,00,000.00/-** |

విజయవాడ నగరము నందు 2011 సెన్సస్ ప్రకారము 150 యం.యల్.డి సీవేజి జనరేట్ అవుతున్నది. ప్రస్తుతం కేవలం130 యం.యల్.డి మాత్రమే సీవేజి ట్రీట్మెంట్ చేయడం జరుగుతున్నది. ఆంధ్ర రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి మరియు యన్.జి.టి వారి నిబంధనల అనుగుణముగా సీవేజిని ట్రీట్మెంట్ చేసిన తరువాత మాత్రమే సమీప కాలువలోకి విడుదల చేయవలసిఉన్నది. కావున ఈ 20 MLD Jakkampudi ప్లాంటు నిర్మాణము పూర్తిచేసి కరకట్ట, విద్యాధరపురం, భవానీపురం, ఊర్మిళానగర్, చిట్టినగర్, కె.యల్.రావు నగర్, కటేళా, మరియు హెచ్.బి.కాలనీల నుండి వచ్చే సీవేజిని ట్రీట్మెంట్ చేయవలసి ఉన్నది. దీనివలన సుమారు 1,68,173 మంది ప్రజలు లబ్ధి పొందగలరు.

కావున పైన తెలిపిన కారణముల ఆధారముగా జె.యన్.యన్.యు.ఆర్.యం పధకం క్రింద నిధులు అందుబాటులో లేనందున సీవేజి ట్రీట్మెంట్ ప్లాంటు నిర్మాణము కొరకు కావలసిన నిధులు **450.00** లక్షలు నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి ఖర్చు చేయుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ముందుంచడమైనది. (Rc.E9-106440/2008)

43/472- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2020- 2021 సంవత్సరానికి 15 వ ఆర్థిక సంఘు నిధుల క్రింద రాష్ట్రంలో మిలియన్ ప్లస్ మరియు నాన్ మిలియన్ ప్లస్ నగరములకు 1) మంచినీటి సరఫరా, వర్షపు నీరు శుద్ధి 2) సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ మున్నగు కార్యక్రముల క్రింద మొదటి త్రైమాసికం క్రింద రూ.165186.60 లక్షలు ట్రేజరీ పద్దుల క్రింద మంజూరు చేసియున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక సంచాలకులు వారి ఉత్తర్వులు నెం.1175034/2020/Q2, తేది:18-12-2020 ద్వారా రూ.165186.60 లక్షలు ఆంధ్రప్రదేశ్ లోని 16 మిలియన్ ప్లస్ మరియు నాన్ మిలియన్ ప్లస్ నగరములు మంచి నీరు, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కార్యక్రమముల క్రింద ఖర్చు చేయుటకు గాను మొదటి విడత నిధులను విడుదల చేయడమైనది. అందులో విజయవాడ నగరపాలక సంస్థకు రూ.3100.00 లక్షలు కేటాయించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి నెం.520, తేది: 17.11.2020 ఆఫ్ యం.ఎ & యు.డి (యు.బి.ఎస్) ప్రకారం 1) సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ / పారిశుధ్యం 2) ఎయిర్ క్వాలిటీ మెరుగుదల క్రింద రెండవ త్రైమాసిక నిధుల 15వ ఆర్థిక సంఘం క్రింద రూ.6750.00 లక్షలు మంజూరు చేయడమైనది. సదరు నిధుల యందు విజయవాడ నగరపాలక సంస్థకు 2020-2021 సంవత్సరం 15వ ఆర్థిక సంఘు నిధుల క్రింద 2వ వాయిదా క్రింద రూ.3100.00 లక్షలు మంజూరు కాబడినవి. మొత్తం రూ.6200.00 లక్షల మొదటి మరియు రెండవ వాయిదాల క్రింద మంజూరు కాబడినవి. సదరు నిధులు విజయవాడ నగరపాలక సంస్థకు పి.డి ఎక్కౌంటు (015) క్రింద సర్దుబాటు చేయబడియున్నవి.

సదరు ప్రభుత్వం వారి ఉత్తర్వులు ప్రకారం 2020-2021 సంవత్సరం 15వ ఆర్థిక సంఘు నిధుల క్రింద మంజూరు చేయబడిన నిధుల నుండి విజయవాడ నగరంలో పారిశుద్ధ్య ప్రయోజనం (అంటే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్) కొరకు 1 నెం. 4000 లీటర్ల సామర్ధ్యం గల వాహన-మౌంట్ కంబైన్డ్ సక్షన్ కమ్ జెట్టింగ్, వాటర్ రీసైక్లర్ మెషిన్ BS-VI మోడల్ కొనుగోలు చేయుటకు గత కౌన్సిల్ C.R. No.MC/2021-2022/416, తేది.15-07-2021, వరుస సంఖ్య 49 నందు పొందుపరచగా, పర్యవేక్షణ అనంతరము కొనుగోలు చేయవలసినదిగా కౌన్సిల్ వారు తీర్మానించినారు.

కావున చీఫ్ ఇంజనీర్ గారు మరియు కార్పోరేటర్ల బృందము పైన తెలియజేసిన వాహనము యొక్క పనితీరు తెలుసుకొనుటకు నిపుణల పర్యవేక్షణలో భాగంగా పూణే వెళ్లి, వాటి పని తీరును క్షుణ్ణంగా పర్యవేక్షించి ఈ రకమైన వాహనము నగరపాలక సంస్థ, విజయవాడ పారిశుద్ధ్య ప్రయోజనమునకు ఉపయోగకరముగా ఉన్నదని భావించి అంచనాలను తయారుచేయగా అంచనాల మొత్తము రూ.2,22,95,000/-.

పైన పేర్కొనబడిన అంచనాలను కమీషనర్ & డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆంధ్రప్రదేశ్ వారికి ఇంజనీర్ – ఇన్ – చీఫ్ (ప్రజారోగ్య శాఖ) వారి ద్వారా సమర్పించవలసియున్నది.

కావున విజయవాడ నగరపాలక సంస్థకు 1 నెం. 4000 లీటర్ల సామర్ధ్యం గల వాహన-మౌంట్ కంబైన్డ్ సక్షన్ కమ్ జెట్టింగ్, వాటర్ రీసైక్లర్ మెషిన్ BS-VI మోడల్ ను 15వ ఆర్థిక సంఘు నిధులతో కొనుగోలు కొరకు రూ.222.95 లక్షలు అంచనా తయారు చేయడమైనది. సదరు వాహన కొనుగోలు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు ఉంచడమైనది. తదుపరి ఆమోదిత అంచనా ఖర్చును ADP క్రింద చేపట్టుటకు, కమీషనర్ & డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గోరంట్ల, వారికి సమర్పించడానికి అనుమతి కోరుచున్నాము.

(ఆర్.సి.వి1-116409/2021)

44/473- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I పరిధిలో కె.యల్. రావు నగర్ 46వ డివిజన్ నందు గల కె.యల్.రావు పార్కు పునర్నిర్మాణము, అభివృద్ధి పరచుట, ఇండోర్ స్టేడియం, వాకింగ్ ట్రాక్, మ్యూజికల్ ఫౌంటైన్, ఎంట్రీ ప్లాజా, పిల్లల ఆట పరికరములు, మోడ్రన్ ఎలక్ట్రికల్ లైట్స్, బోట్ కెనాల్ మరియు పార్కు మరమత్తులు చేసి, అదనపు సదుపాయములు కల్పించి, ఆచుట్టు ప్రక్కల నివసించు ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రదేశముగా ఏర్పాటు చేయుట మొదలగునవి చేయవలసినదిగా గౌరవనీయులైన విజయవాడ నగర మేయరు గారు కె.యల్. రావు పార్కును ది.07-09-2021న సందర్శించి సూచించి యున్నారు.

పైన పేర్కొనబడిన ఆదేశముల ప్రకారము తయారు చేయబడిన ప్రతిపాదనలు అనగా పార్కు పునర్నిర్మాణము, అభివృద్ధి మరియు అదనపు సదుపాయములు కల్పించుటకు మరియు వివిధ మరమత్తులకు సంబంధించి కన్సల్టెంట్ సూచనలను అనుసరించి, మరియు వారు ఇచ్చిన డిజైన్స్ మరియు ప్రణాళిక ననుసరించి, రూ.200.00 లక్షలతో అంచనాలు తయారుచేసి కౌన్సిల్ వారి ముందు పరిపాలన ఆమోదము కొరకు ప్రతిపాదించడమైనది.

సదరు అంచనాల విలువ రూ.200.00 లక్షలు సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారిని కోరడమైనది.

(Rc.E3-PD-III(Parks)-116126/2021)

45/474- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అజిత్ సింగ్ నగర్ నందు గల 12 ఎకరములలో వున్న డంప్ సైట్ ను పార్క్ గా అభివృద్ధి చేయుటకు మరియు పార్కునకు సరిహద్దు గోడ నిర్మించుట, ఆట ప్రదేశములు మరియు పిల్లల ఆట పరికరములు ఏర్పాటు చేయుటకు 14వ ఆర్థిక సంఘు నిధుల ద్వారా రూ.5.00 కోట్లతో మంజూరు చేయుట జరిగినది. మరియు ఆ డంప్ సైట్ పార్కును మోడల్ పార్కుగా పునరుద్ధరించి దానిలో పచ్చదనమును ఏర్పాటు చేసి మౌళిక వసతులైన నీటి సరఫరా, డ్రైనేజ్ మరియు ఎలక్ట్రికల్ సదుపాయములు ఏర్పాటు చేయుటకు 14వ ఆర్థిక సంఘు నిధుల ద్వారా మరో రూ.5.00 కోట్లను మంజూరు చేసి యున్నారు. ఈ రెండు పనులకు గాను M/s. Ravitej Projects, Hyderabad వారు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ద్వారా ఆ పనులను పూర్తి చేయుటకు అగ్రిమెంట్ అయివున్నారు.

ప్రస్తుతము పై రెండు పనులకు గాను డంప్ సైట్ ను చదును చేసి గ్రావెల్ తో నడక ప్రదేశములు ఏర్పాటు చేయుట, పార్కునకు సరిహద్దు గోడ నిర్మించుట, ఆట ప్రదేశములు, పిల్లల ఆట పరికరములు ఏర్పాటు చేయుట మరియు పచ్చదనము అభివృద్ధి చేయుట జరుగుచున్నది. సదరు పనులకు గాను రూ.2.03 కోట్లకు బిల్లులు పంపడమైనది, ఇప్పటి వరకు సదరు కాంట్రాక్టర్ కు 14వ ఆర్థిక సంఘు నిధుల నుంచి బిల్లులు చెల్లించి యుండలేదు.

కావున, పైన తెలిపిన రెండు పనులకు అగు వ్యయము మార్చి 2022వ సంవత్సరము లోపల ప్రభుత్వము నుండి నిధులు విడుదల కాని యెడల ఆ వ్యయము రూ.5.00 కోట్ల వరకు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదము కోరుచూ సదరు ప్రతిపాదనను కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.

(Rc.U7-PD-III(Parks)-106895/2020)

**శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు మరియు YSRCP ఫ్లోర్ లీడర్ మరియు గారి ప్రతిపాదన:**

46/475- నగర అభివృద్ధిని దృష్టి నందుంచుకొని ప్రతి వార్డునకు రూ.30,00,000/-లు కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

స్థానిక కార్పోరేటరుగారి సూచనలను పరిగణన లోకి తీసుకొని సదరు పనులను చేపట్టవలసినదిగా తీర్మానించుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

47/476- 13వ డివిజన్ లో అమృత్ పధకం క్రింద క్రొత్త వాటర్ లైన్లు వేయటం జరిగినది. దాని వల్ల ఉన్న సిమెంట్ రోడ్లను ఒక ప్రక్క కొంత భాగం కట్ చేసి మంచినీటి పైపులను వేశారు. లైన్లు వేశాక సిమెంట్ రోడ్డు ఆ కట్ చేసిన భాగం వరకు రోడ్డును ఏర్పాటు చేయాలని కోరుచున్నాను.

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

48/477- 5వ డివిజన్ లో గంగిరెద్దుల దిబ్బ ఏరియాలో ఉన్న వాటర్ ట్యాంక్ రోడ్డు (మైత్రీనగర్) ఏరియాలో ఉన్న మరియు 10 MGD వాటర్ ప్లాంట్ ప్రక్కన ఉన్న Roads, U.G.D.Pipe line మరియు Roads కి కొత్తగా Estimation చేయించి Roads ను మరియు U.G.D.Pipe line వేయించగలరు.

49/478- 5వ డివిజన్ లో మొత్తము Hill ఏరియా కావున సున్నపు బట్టీల సెంటరు నుండి గంగిరెద్దుల దిబ్బ వరకు ఉన్న కొండ మీద మెట్లు కానీ సైడ్ డ్రైన్ కానీ బాగా పాడై పోయినవి. కావున, Roads, Side drains మరియు మెట్లు రిపేర్లు చేయించగలరు.

**శ్రీ మండేపూడి ఛటర్జీ, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

50/479- 37వ డివిజన్ నందు గాంధీ మునిసిపల్ స్కూల్ నందు ఖాళీ స్థలము క్యాంటిన్ నిర్మించినచో అక్కడ స్కూల్ లో కాలేజీలో చదువుతున్న 2000 మంది విద్యార్థులకు ఉపయోగపడును. కావున క్యాంటీన్ నిర్మాణమునకు ప్రతిపాదన చేయుచున్నాను.

51/480- 37వ డివిజన్ నందు గల రజకపేట స్కూలు నిర్మాణం జరిగి 75 సం.లు దాటినది. ప్రస్తుతం ఆ స్కూల్ శిధిలావస్థకు చేరినది. ప్రస్తుతం అందులో 20 మందికి పైగా విద్యార్థులు విద్యాభ్యాసం చేయుచున్నారు. కావున ఆ నిర్మాణాన్ని తొలగించి ఆ ప్రదేశంలో నూతన నిర్మాణం చేపట్టిన యెడల కార్పోరేషన్ కు ఆదాయం, విద్యార్థులకు నూతన స్కూలు సదుపాయం కలుగుతుంది అని నేను ప్రతిపాదిస్తున్నాను.

52/481- 37వ డివిజన్ నందు గల P.S.M.Complex నందు పైన ఇంకో అంతస్తు నిర్మాణం చేసినచో కార్పోరేషన్ కు ఆదాయం వచ్చును. కావున ఇంకో అంతస్తు నిర్మాణం కొరకు ప్రతిపాదన చేయుచున్నాను.

53/482- 37వ డివిజన్ కాటూరి వారి వీధి నందు దివంగత నేత Y.S.Rajasekhara Reddy గారి విగ్రహం నిర్మాణమునకు మా సొంత నిధులతో నిర్మించుటకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

54/483- 37వ డివిజన్ లోని దళవాయి సుబ్బరామయ్య స్కూలు నందు గల నిరుపయోగముగా ఉన్న ఖాళీ స్థలాన్ని అభివృద్ధి చేయడం వలన మన కార్పోరేషన్ కు ఆదాయం సమకూరుతుందని ప్రతిపదించుచున్నాను.

55/484- 37వ డివిజన్ లోని K.B.N. కాంప్లెక్స్ పైన నూతనంగా ఫ్లోర్ నిర్మాణం చేయడం వలన కార్పోరేషన్ కు ఆదాయం సమకూరుతుందని ప్రతిపాదిస్తున్నాను.

56/485- 37వ డివిజన్ నందు గల చిట్టూరి కాంప్లెక్స్ ఎదురుగా గల శానిటరీ ఆఫీసు శిధిలావస్థకు చేరినది. దీనిని అభివృద్ధి చేసిన యెడల నూతన భవన సముదాయం వలన కార్పోరేషన్ కు ఆదాయం, నూతన శానిటరీ ఆఫీసు ఏర్పడగలదని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, డిప్యూటీ మేయర్ గారి ప్రతిపాదనలు:**

57/486- 58 డివిజన్ లోని భారతమాత గుడి రోడ్డులో ఉన్న అడ్డరోడ్డులు మరియు ఇందిరానాయక్ నగర్ వెనుక ఉన్న వీధులకు మంచినీటి సౌకర్యము మరియు UGD సౌకర్యము కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

58/487- 58 డివిజన్ లోని R&B కాలనీ మరియు భారతమాత గుడి రోడ్డుకు ఇరుపైపులా ఉన్న రోడ్డులు పూర్తిగా పాడయిపోయి కనీసం ఫార్మేషన్ కూడా లేకుండా నడవటానికి వీలు లేని పరిస్థితులలో ఉన్నవి కావున వాటికి రబ్బిష్ మరియు డస్ట్ తో తాత్కాలికంగా రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

59/488- బ్రహ్మానందరెడ్డి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో ఉన్న సచివాలయములపై భాగంలో కమ్యూనిటీ హాల్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

60/489- B.R.నగర్ '2' వ లైన్ '3' వ లైను కలుపుతూ CC రోడ్లు నిర్మాణము నిమిత్తము భూమి పూజ చేసియున్నారు. వెంటనే పని పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

61/490- భగత్ సింగ్ నగర్ రోడ్డు (మోడరన్ మార్కెట్ వద్ద) వాటర్ ప్రాబ్లమ్ ఎక్కువగా ఉన్నది. కావున, వాటర్ ట్యాంక్ కెపాసిటీ పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

62/491- మొగల్ రాజపురం గంగానమ్మ గుడి రోడ్డులో మెట్లు, సైడు కాల్వ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తిగా పాడై పోయినవి. త్వరగా రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

63/492- బందుల దొడ్డి RCM చర్చి దగ్గర "2" వ లైను, "3" వ లైను అమ్మవారి గుడి రోడ్డు మెట్లు, సైడు కాలువలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మొదలుగునవి రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

64/493- విజయవాడ నగరంలో గాలి నాణ్యతను పెంచటానికి వాహనముల నుండి వెలువడే కాలుష్యాన్ని తగ్గించుటకు "15" వ ఆర్థిక సంఘం నిధుల నుండి అధునాతన, సాంకేతిక పరిజ్ఞానం ఉన్నటువంటి కొత్త వాహనములు కొనుగోలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

65/494- 23వ డివిజన్ సూర్యారావు పేట లోని "దాసరి" వారి వీధి గుంటలతో బాగా పాడయి పోయినది. స్థానికులు, వాహనదారులు, పాదచారులకు చాలా అసౌకర్యముగా ఉన్నది. కావున, కొత్త CC రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.

ఈ రోడ్డు కాళేశ్వరరావు రోడ్డు నుండి నరసింహ నాయుడు వీధి వరకు కొత్త CC రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాము.

66/495- 23వ డివిజన్ లో గవర్నర్ పేట నందు గల వెంకటేశ్వర రావు వీధి బాగా పాడై పోయినది. గుంటలు పడి మరియు గుంటలో వర్షపు నీరు నిలిచి స్థానికులు మరియు వాహనదారులకు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున, వెంటనే CC రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

67/496- విజయవాడ నగరపాలక సంస్థలో గత 8 సం.ల నుంచి రిటైర్ అయిన ఉద్యోగులకు రావలసిన మానిటరీ బెనిఫిట్స్ అన్నీ చెల్లించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

68/497- NTR సెంటర్ నుంచి పాత చెక్ పోస్టు వరకు ఉన్న బందరు రోడ్డు 100 అ. రోడ్డుగా వెడల్పు చేయుటకు గతంలో ప్రతిపాదించి Land Marking జరిగి కొంతమందికి నష్ట పరిహారం కింద Bonds కూడా ఇవ్వటం జరిగినది. ప్రస్తుతం దీని గురించి అధికారులు పూర్తి చర్యలు

తీసుకొనుట లేదు. పటమటలో పెరిగిన జనాభాను దృష్టిలో ఉంచుకొని బందరు రోడ్డును యుద్ధ ప్రాతిపదికన వెడల్పు చేయవలసిన అవసరం ఉన్నది. కావున, 100 అ. వెడల్పు చేసి నష్టపోయిన స్థల యజమానులకు నష్ట పరిహారాన్ని ఇచ్చి బందరు రోడ్డును వెడల్పు చేయవలసినదిగా కోరుచున్నాను.

69/498- వార్డు సచివాలయ కార్యదర్శుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చేటటువంటి పధకాలు ఇవ్వటం లేదు. అలాగే రేషను కార్డులు కూడా రద్దు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. దీనివల్ల రాష్ట్రంలో చాలా కుటుంబాలు నష్ట పోవటం జరుగుతుంది. ఈ కుటుంబాల వారికి గతంలో కూడా అమ్మఒడి, విద్యా దీవెన పధకాలు ఆపివేశారు. సచివాలయ కార్యదర్శుల కుటుంబాల వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేటటువంటి పధకాలకు అర్హత వుండే విధముగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదన చేయాలని కోరుచున్నాను.

70/499- TIDCO లో డబ్బులు చెల్లించి ఇళ్ళు రాని వారందరికి, 5341 మంది కుటుంబాలకు షుమారు 16 కోట్లు 23 లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలని కోరుచున్నాను.

**<u>శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

71/500- మన విజయవాడ నగరములో CC Cameras ఎక్కడా సరిగ్గా పని చేయడంలేదు. Night vision cameras install చెయ్యాలి. ప్రతి పాయింట్ లో లేదా సెంటర్స్ లో ఉన్న Camera command control వైపు వచ్చేటట్లు చూడాలి. ఈ CC Cameras సరిగ్గా పని చేసిన యెడల మన నగర ప్రజలకు ప్రాణాలకు, ఆస్తులకు మహిళలకు ఎంతో రక్షణగా ఉంటుంది. కావున, CC Cameras పని చేసే విధముగా అనగా సరిగ్గా maintain చేసే విధముగా ఏర్పాటు చేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

72/501- 8వ డివిజన్ లో వాసిరెడ్డి శివరామకృష్ణయ్య వీధికి CC Road వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. ఈ వీధి విక్రమ్ అపార్టుమెంట్స్ నుండి భాష్యం స్కూల్ వరకు కలదు.

73/502- 8వ డివిజన్ లో BSRK School వెనుక Road, Co-operative employees colony Road No.1, Canara Bank Road కు CC Road వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

74/503- Co-operative employees colony Kanakamedala Seshagiri Rao వీధికి CC Road వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

75/504- Co-operative employees colony Veenus collections Road నకు CC Road వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ సెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు మరియు టి.డి.పి ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

76/505- 23వ డివిజన్ లోని "బాలాజీ వీధి" (సూర్యారావు పేట) రోడ్డు గుంటలు పడి పాడైపోయినది. అలాగే వర్షాకాలం వర్షపు నీటితో రోడ్డు మునిగిపోయి స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. కావున CC రోడ్డు కొత్తగా వేయవలసినదిగా కోరుచున్నాను. ఈ రోడ్డు కోపెలమూడి వారి వీధి నుండి వేముల శ్యామలా దేవి రోడ్డు వరకు చాలా చిన్న రోడ్డు 60 మీటర్లు ఉంటుంది. కావున CC రోడ్డు వేయమని కోరుచున్నాను.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

77/506- 58వ డివిజన్ నందు గల వడ్డెర కాలనీ నందు ఒక పురాతన కమ్యూనిటీ హాల్ కలదు. అది పూర్తిగా శిధిలావస్థకు చేరి కూలిపోవుటకు సిద్ధముగా ఉన్నది. కావున దానిని తొలగించి దాని స్థానంలో కొత్తది నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

78/507- యారం వారి వీధి సైడ్ డ్రైయిన్లు మరియు ఈ వీధిలోని మెట్ల మార్గం పూర్తిగా శిధిలావస్థకు చేరినది. ఈ వీధిలో 24వ సచివాలయమునకు వెళ్ళుటకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కావున ఈ వీధి సైడ్ డ్రైయిన్లు, ర్యాంపు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మించవలసినదిగా కోరుచున్నాము.

79/508- కార్మిక నగర్ లోని గత 30 సంవత్సరాల క్రితం నిర్మించిన 8 క్రాస్ రోడ్స్ మరియు సైడ్ డ్రైయిన్లు పూర్తిగా శిధిలమై ఉన్నాయి. కావున వాటిని పునర్నిర్మించవలసినదిగా కోరుచున్నాము.

80/509- దేవినేని నగర్ కొండ ప్రాంతం లోని రోడ్లు, సైడ్ డ్రైయిన్లు పూర్తిగా శిధిలావస్థకు చేరుకున్నాయి. కావున డ్రైనేజీ సౌకర్యముతో పాటు రోడ్లు, సైడ్ డ్రైయిన్లు వెయ్యవలసినదిగా కోరుచున్నాము.

81/510- బెత్లెహెం నగర్ RCM చర్చి పక్కన గల కొండ మీది నివాసితులకు డ్రైనేజీ సౌకర్యము కల్పించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

82/511- 8వ డివిజన్ లో మినర్వా గ్రాండ్ బ్యాక్ సైడ్ ఆదర్శ వీధి రోడ్, కుశలవ వీధి రోడ్ వర్షం వచ్చినప్పుడు రోడ్లు సరిగ్గా లేక ఆక్కడి నివాసితులు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున రోడ్డు సరిచేసి సైడ్ డ్రైన్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

83/512- 8వ డివిజన్ లో ఇబ్రాయిల్ పేట చర్చి రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం త్రవ్వి షుమారు 7 సం.లు అయినది. అక్కడి ప్రజలు, సగంలో పని ఆపడం వలన ఇబ్బంది పడుచున్నారు. వారి సమస్యను వెంటనే పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

84/513- 8వ డివిజన్ శ్యామ్ నగర్ మొదటి రోడ్డును CC రోడ్డుగా వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

85/514- విజయవాడ నగరములో వైరల్ ఫీవర్స్, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరములు అధికముగా ఉన్నాయి. దోమలు అధికముగా ఉన్నాయి. దోమల వలన మలేరియా జ్వరములు ఎక్కువ అయ్యే ప్రమాదం ఉన్నది. కనుక, దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

86/515- 8వ డివిజన్ శ్యామ్ నగర్ లోని శేషసాయి కళ్యాణమండపం నుండి బాంబే జ్యూవెలరీ వరకు ఉన్న రోడ్డు చాలా పాడైపోయినది. కావున దానికి సిమెంట్ రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

87/516- 8వ డివిజన్ సిద్దార్థ నగర్ కలగర నాగబాబు వీధిలో L & T వారు సైడ్ డ్రైన్స్ నిర్మించి మధ్యలో ట్రాన్స్ ఫార్మ్స్ షిఫ్ట్ చేయకుండా సైడ్ డ్రైన్స్ గ్యాప్ అట్టిపెట్టారు. దానివలన నీటి పారుదల (వర్షపు) సరిగా లేక నీళ్ళు ఇళ్ళలోకి వస్తున్నాయి. కావున L & T వారు డ్రైన్ పూర్తి చేయవలసినదిగా మరియు ట్రాన్స్ ఫార్మ్స్ షిఫ్ట్ చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

88/517- 8వ డివిజన్ లో UGD మ్యాన్ హోల్స్ మూతలు సరిగ్గా లేక ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. మరియు రోడ్డు లెవెల్ కంటె కొన్ని చోట్ల డౌన్ ఉండటం వలన వాహనములు నడిపే వారు రాత్రిపూట ఈ గోతులను (మ్యాన్ హోల్స్ డౌన్ గా) గమనించలేక పడిపోవుచున్నారు. కావున మ్యాన్ హోల్స్ సరిచేసి మూతలు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

89/518- విజయవాడ నగరములో వీధి కుక్కలు ఎక్కువగా ఉండి ప్రజలు, వాహనములు నడుపు వారు తెల్లవారు ఝూమున వాకింగ్ వెళ్ళేవారిని వెంటపడి కరవటం వలన ఇబ్బంది పడుచున్నారు, యాక్సిడెంట్స్ అవుతున్నవి. మన శానిటేషన్ డిపార్టుమెంటు వారు కూడా ఈ ప్రాబ్లమ్స్ ఫేస్ చేసియున్నారు. తెల్లవారు ఝూమున కుక్కలు వెంట పడి కరవటం కూడా జరిగినది. కావున, వీధి కుక్కలకు షెల్టర్స్ ఏర్పాటు చేసి ప్రజలను రక్షించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

90/519- 8వ డివిజన్ లో UGD ప్రాబ్లమ్ ఎక్కువగా ఉన్నది. రిజిస్ట్రార్ ఆఫీసు రోడ్డు, సాయి నగర్, సిద్ధార్థ నగర్, ఓల్డ్ 5 రూటు ఇంకా కొన్ని ప్రాంతములు నిత్యము పొంగుతూ ఉన్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

91/520- 8వ డివిజన్ లో స్ట్రీట్ లైట్స్ సమస్య ఎక్కువగా ఉన్నది. వర్కర్స్ లేక కొంత సమస్య, డ్రైవ్స్, మెటీరియల్, లైట్స్ లేక ఈ సమస్య తీరటం లేదు. నైట్ టైమ్ లో మహిళలు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నామని అన్ని ఏరియాల నుండి కంప్లైంట్ చేస్తున్నారు. లైట్స్ లేకపోవుట వలన తాగుబోతులు, జులాయి వాళ్ళు ఉండటంతో మహిళలు భయభ్రాంతులకు లోను అవుతున్నారు. కావున, ఈ సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

92/521- 8వ డివిజన్ లో కలగర నాగబాబు వీధి, మోడరన్ సూపర్ మార్కెట్ ప్రక్క రోడ్డు పూర్తిగా పాడైపోయినది. కావున ఈ రోడ్డును సిమెంట్ రోడ్డుగా వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

93/522- నగరములో ఇటీవల కాలములో కొంత మంది వృద్ధులకు EKYC పేరున పెన్షన్స్ ఆపివేయటం జరిగినది. ఎన్నో సంవత్సరములుగా పెన్షన్స్ తీసుకుంటున్న వృద్ధులు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున EKYC పేరున ఆపివేసిన వారికి పెన్షన్స్ ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

94/523- 13వ డివిజన్ లో పాడైపోయిన వీధి లైట్ల స్థానములో కొత్త లైట్స్ వేయాలని, రిపేర్ చేయవలసిన వాటికి రిపేరు చేయించి వీధి లైట్ల సమస్యను పరిష్కరించవలసినదిగా కోరుచున్నాను.

95/524- నగరంలో పెన్షన్స్ తీసుకునే వృద్ధులకు EKYC ఐరీష్ లు పడకపోతే పెన్షన్లను ఆపివేయకుండా ఫోటో ద్వారా RBIC ద్వారా ఇవ్వవలసినదిగా కోరుచూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన చేయవలసినదిగా కోరుచున్నాను.

96/525- Tru-up charges పేరిట వసూలు చేస్తున్న కరెంటు బిల్లులను ఎత్తివేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి తీర్మానం చేయవలసినదిగా కోరుచున్నాను.

97/526- నగరంలో ప్లాన్ లు పెట్టినపుడు నాన్ - లే అవుట్ అయితే Betterment charges కింద 14% కట్టవలసి ఉన్నది. చాలామంది నగరంలో ఈ ఛార్జీలు కట్టకుండా ప్లాన్ లు పెట్టి short falls కింద వున్నవి. చాలామంది RCC కాకుండా పెద్ద షెడ్డులు రూపంలో వేసుకుని

ఈ Betterment charges కట్టకుండా ఉన్నారు. కావున pending ఉన్న వారందరి దగ్గర నుంచి ఈ ఛార్జీలను వసూలు చేయాలని ప్రతిపాదన చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్, 12వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

98/527- 12వ డివిజన్ లో యున్న పండరీపురం "5"వ రోడ్డు మరియు "6"వ రోడ్డు లను సిమెంట్ రోడ్డులుగా వేయుటకు ప్రతిపాదించుచున్నాను. కావున ఆ పనులకు ఎస్టిమేట్లు తయారు చేయుటకు మరియు పనులు చేయుటకు ఇంజనీరింగ్ డిపార్టుమెంటు వారికి ప్రతిపాదన పంపవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

99/528- విజయవాడ నగరంలో కనకదుర్గా ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణమునకు అడ్డుగా ఉన్నదని మన జాతిపిత మహాత్మాగాంధీ గారి నిలువెత్తు కాంస్య విగ్రహమును తొలగించడం జరిగింది. అలాగే కృష్ణా పుష్కరాల నిర్వహణకు ఆటంకంగా ఉన్నదని స్వాతంత్ర్య సమర యోధుల స్మారక చిహ్నంగా నిర్మించిన మ్యూజియం భవనము కూడా రాజీవ్ గాంధీ పార్కు గేటు ఎదుట కృష్ణా నది పద్మావతి ఘాట్ స్థలం నుండి తొలగించబడినది. ప్రస్తుతం ఆ ప్రదేశములో CNG గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ నిర్మాణం చేయబడినది.

కృష్ణా నది ప్రక్కన కనకదుర్గా ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తి అయినందున నగరపాలక సంస్థ కార్యాలయం పడమర వైపు పాత పోలీస్ క్వార్టర్స్ బిల్డింగ్స్ తొలగించబడిన ప్రదేశములో స్వాతంత్ర్య ఉద్యమం నిర్వహించిన మన జాతిపిత మహాత్మాగాంధీజీ గారి నిలువెత్తు కాంస్య విగ్రహమును ఏర్పాటు చేసి చుట్టూ మిగిలిన ప్రదేశమును ఉద్యానవనముగా పర్యాటకుల్ని ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కౌన్సిల్ ద్వారా కోరుతూ ప్రతిపాదించడమైనది.

100/529- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు 2018 జూలై నుండి అమలు జరపవలసిన 11వ వేతన సవరణ చట్టం ప్రకారం వేతనాలు సవరించుటకు తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కౌన్సిల్ తీర్మానం ద్వారా కోరాలని ప్రతిపాదించడమైనది.

101/530- విజయవాడ నగరంలో అన్ని డివిజన్ లలో వర్షాకాలంలో వర్షాలకి పాడైన రోడ్లు, గోతుల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున నగరంలో పాడైన రోడ్లు అన్నింటినీ వెంటనే తగిన మరమ్మత్తులు చేపట్టుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

102/531- విజయవాడ నగరంలో 461 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ పూర్తిగా నిర్మించుటకు తగు చర్యలు చేపట్టగలరని మిక్కిలిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

103/532- విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో చిట్టినగర్ ప్రాంతంలో ఉన్న కొండ సొరంగమునకు రెండు వైపులా ప్రయాణములు జరుగుచున్నవి. వర్షాకాలంలో కొండ రాళ్ళు వర్షానికి సొరంగ మార్గములో జారిపడుచున్నవి. దీనివలన పెద్ద ప్రమాదాలు జరుగుటకు అవకాశములు ఉన్నవి. ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురి అవుచున్నారు.

కావున చిట్టినగర్ సొరంగం (టన్నెల్) ఇరువైపులా కొండరాళ్ళు జారిపడుటకు అవకాశం ఉన్న రాళ్ళను వెంటనే తొలగించుటకు తగిన చర్యలు చేపట్టగలరని మిక్కిలిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

104/533- రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికులు రిటైర్ అయ్యాక శేషజీవితంలో ఆర్ధికంగా ఉపయోగపడు "పాత పెన్షన్ విధానము" ను తొలగించి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమును ప్రభుత్వం తీసుకురావడం వలన వారు అనేక ఆందోళనల ఫలితంగా సాధించిన హక్కు కోల్పోవటం జరిగింది.

"YSRCP" ఎన్నికల మేనిఫెస్టోలో "CPS విధానం రద్దు చేస్తాం ; పాత పెన్షన్ విధానం పునరుద్ధరిస్తాం" అని మన ముఖ్యమంత్రి గారు పాదయాత్ర సందర్భముగా హామీ ఇవ్వడంతో పాటు ప్రధమ మంత్రివర్గ సమావేశములోనే ఆ మేరకు నిర్ణయం చేసి, శాసన సభ తీర్మానం కూడా చేసి రెండు సంవత్సరాలు పూర్తి అవుచున్నది. కానీ అది ఆచరణలో అమలు చేయబడలేదు.

కావున "CPS విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానమును పునరుద్ధరణ చేయునట్లు" రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

105/534- విజయవాడ నగరంలోని కొండ ప్రాంత డివిజన్లలో అవసరమైన ప్రదేశాలలో రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టుటకు తగు చర్యలు చేపట్టగలరని కోరుతూ ప్రతిపాదించడమైనది.

106/535- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ పాఠశాలల యందు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ వెంటనే భర్తీ చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

107/536- విజయవాడ నగరపాలక సంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా చేపట్టిన "అమృత్ పధకం" అమలులో భాగంగా 24x7 వాటర్ సప్లై పధకమును అమలు జరుపుటకు నగరంలోని 3 నియోజకవర్గ పరిధులలో కొన్ని డివిజన్లు చొప్పున నిర్ధేశించబడిన డివిజన్ లలో వాటర్ కుళాయిలకు నీటి మీటర్లు విధానం ద్వారా ప్రవేశపెట్టి పరిశీలన జరపాలని ప్రయోగాత్మకంగా చేపట్టాలని నిర్ణయించుచూ కార్పోరేటర్లకు కమీషనరు గారు అవగాహన మీటింగ్ లో వివరించడం జరిగింది.

ఈ విధంగా నీటి మీటర్లు ద్వారా కుళాయి నీటికి పన్ను విధించు చర్యలను వెంటనే ఉపసంహరించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

108/537- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో ఉద్యోగ, కార్మికులుగా ఉద్యోగ విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకి న్యాయంగా చెల్లించవలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించుటకు ఉద్యోగ విధులు నిర్వహిస్తూ మరణించిన ఉద్యోగుల వారి వారసులకు చెల్లించవలసిన బెనిఫిట్స్ బకాయిలు మొత్తం వెంటనే చెల్లించుటకు అవసరమైన ఒక ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి, ఆ విభాగమునకు అవసరమైన సిబ్బందిని నియమించుటకు తగు చర్యలు చేపట్టగలరని కోరుతూ ప్రతిపాదించడమైనది.

109/538- విజయవాడ నగరం లోని అన్ని డివిజన్లలో ప్రజలు ఎక్కువ మంది మలేరియా, డెంగ్యూ, విష జ్వరాలకు గురైనారు. దీనివలన కోవిడ్-19 విస్తరించిన సమయములో వైరల్ జ్వరాలు వ్యాపించడం నగర ప్రజల్ని తీవ్ర భయాందోళనలకు గురి చేస్తుంది. ప్రైవేట్ లేబొరేటరీల వద్ద వ్యాధిగ్రస్తులు ఎక్కువగా చేరడం వలన వివిధ రకాల వ్యాధులు విస్తరించుట ఎక్కువగా ఉన్నది.

కావున నగరపాలక సంస్థ వైద్య సిబ్బంది మరియు సచివాలయ వాలెంటీర్లు, హెల్త్ సెక్రటరీలను నగర వ్యాప్తంగా సర్వే నిర్వహణ చర్యలకు యుద్ద ప్రాతిపదికన చర్యలు చేపట్టగలరని కోరుతూ ప్రతిపాదించడమైనది.

110/539- విజయవాడ నగరంలో నివాస గృహాలు లేని లబ్దిదారులకు విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా AP టిడ్కో సంస్థ వారు నిర్మించిన గృహాలు కేటాయించినట్లు లబ్దిదారులకి కేటాయింపు పత్రాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తి అయినా వారికి నివాస గృహాలు కేటాయించబడలేదు. కావున నగరపాలక సంస్థ ద్వారా లబ్దిదారులకు కేటాయిస్తామన్న నివాస గృహాలు లబ్దిదారులందరికీ వెంటనే అప్పగించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

111/540- విజయవాడ నగరపాలక సంస్థ అన్ని డివిజన్లలో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, ఒంటరి మహిళ తదితర సంక్షేమ పింఛన్లు గత పది సంవత్సరాల నుండి లబ్దిదారునిగా పొందుచున్న పింఛన్లు ఇటీవల కాలంలో "6 స్టెప్స్" పరిశీలన పేరుతో అనేకమంది పింఛన్లు నిలుపుదల చేయడం జరిగింది. దీనివలన వృద్ధాప్యంలో వారు మానసిక క్షోభతో డివిజన్ సచివాలయాల వద్ద తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచూ అర్జీలు పట్టుకొని తిరుగుచున్నారు.

కావున నిలుపుదల చేయబడిన పింఛన్లు అన్నింటినీ లబ్దిదారుల స్థితిగతులపై ప్రాధమిక విచారణ జరిపి పొరపాట్లు సవరించి అర్హులైన లబ్దిదారులందరి పింఛన్లు పునరుద్ధరణ చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

112/541- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో గత 4 సంవత్సరాలుగా పని చేసిన వివిధ కార్మికులని వారి విధుల నుండి అర్ధాంతరంగా నిలుపుదల చేయడం జరిగింది. అలా నిలుపుదల చేయబడిన కార్మికులను నగరపాలక సంస్థ నందు నియమించబడు కార్మిక,

ఖాళీ పోస్టు లందు ఆప్కాస్ కార్మికులుగా తిరిగి పునర్నియామకం చేపట్టుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు, దేవాదాయ శాఖామాత్యులు మరియు విజయవాడ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు గారి ప్రతిపాదన:**

113/542- స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్రజ్యోతి తామ్ర పత్ర గ్రహీత, కార్మిక నాయకులు మరియు రెండు విడతలు విజయవాడ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులుగా ప్రజలకు అద్భుతమైన సేవలను అందించిన సర్దార్ శ్రీ మరుపిళ్ళ చిట్టి గారు కొన్ని వందల ఎకరాల భూములను పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ధారాదత్తం చేసిన మహోన్నత వ్యక్తి. విజయవాడ నగరంలో విజయ డెయిరీ పాల ఉత్పత్తుల కర్మాగారం ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషించారు.

ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా శ్రీ నగరాల సంఘం, ఆంధ్రప్రదేశ్ వారు కోరిన విధంగా చిట్టినగర్ కూడలి నందు సర్దార్ శ్రీ మరుపిళ్ళ చిట్టి గారి విగ్రహము ప్రతిష్ఠించుటకు తగిన స్థలం కేటాయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

114/543- 4 వ డివిజన్ యందు శ్రీనగర్ కాలనీ లో కల వివేకానంద స్టాట్యూ రోడ్ ఏ మాత్రము వర్షము పడినా మోకాలిలోతు నీటి యందు ఉంటున్నది. ఆ రోడ్ ఎత్తు పెంచుతూ రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

115/544- 4 వ డివిజన్ యందు గల అంబేద్కర్ కాలనీ, సామ్రాట్, చతుర, విపుల, భావన అపార్ట్మెంట్ లు గల ప్రాంతం శ్రీ నగర్ కాలనీ యందు రోడ్లు అన్నియూ దెబ్బతిన్నవి. ఆ ప్రాంతమందు రోడ్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

116/545- ఆయుష్ హాస్పటల్ కరెన్సీ నగర్ వద్దనుండి గురునానక్ రోడ్ వరకు కలుపు హై-టెన్షన్ వైర్లు క్రింద రోడ్ APIIC కాలనీ వద్ద గల మసీదు వరకు వచ్చి ఆగిపోయినది. అక్కడ నుండి NAC కళ్యాణమండపం ప్రక్కగా ఉన్నటువంటి రోడ్డును గురునానక్ నగర్ రోడ్డు వరకు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

117/546- గోరుముద్ద, నిరుపేదకు నిండు భోజనం, VMC మరియు అమృత హస్తం యందే సంయుక్తముగా ఏర్పాటు చేయబడి అట్టహాసంగా ప్రారంభించబడి కొద్ది రోజులు నడవకుండానే మూసివేసిన గోరుముద్ద అలంకార్ సెంటర్ వద్ద కల కేంద్రమును వెంటనే పునరుద్ధరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

118/547- 2018 నుండి కొండ ప్రాంత పట్టాదారులు వారి ఇళ్ళను అగ్రిమెంటు మీద విక్రయించారు. ఇళ్ళను కొనుగోలు చేసిన వారి పేరు మీద కరెంటు బిల్లు మార్పిడి చేసినారు. కొత్తగా కట్టుకున్న ఇళ్ళకు ఇంటిపన్ను వేయడంలేదు. ఈ విధంగా ఉండటం వలన అమ్ముకొన్న వారికి ఏ పధకాలూ రాక ఇబ్బందులు పడుతున్నారు. కావున కొత్త ఇంటి పన్ను వేయవలసినదిగా కోరుచున్నాము.

119/548- మసీదు వీధి నందు గల రోడ్లు, సైడ్ డ్రైన్లు మరమ్మత్తులు చేసి, కొండమీద నూతనంగా నిర్మించిన ఇళ్ళకు రోడ్లు, సైడు డ్రైన్లు నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

120/549- డివిజన్ పరిధిలో శ్రీలంక కొండమీద 5, మసీదు వీధిలో 2, కుమ్మరి బజార్లో 2, జమిందార్ స్ట్రీట్ లో 3, యారం వారి వీధిలో 2, దేవినేనినగర్ లో 9, బెత్లెహాం నగర్ ST కాలనీలో 5, మొత్తం 28 వీధి కరెంటు స్తంభాలు మరియు లైట్లు వేయించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

121/550- డివిజన్ లో సైడు కాలువలు అక్కడక్కడ దెబ్బతిని పాడైపోయినవి. రోడ్డు నుంచి మట్టి జారి కాలువలో పడడం వలన నీటి పారుదలకు ఇబ్బందిగా మారుతోంది. అందువలన సైడు కాలువలు రిపేరు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

122/551- శాంతినగర్ 2వ లైను ఖాసిం గారి వీధిలో సైడు కాలువలు క్రొత్తవి నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

CK Reddy రోడ్డు నుండి రాజరాజేశ్వరిపేట వెళ్ళే కట్ట రోడ్డు ప్రక్కన నివసించే వారికి త్రాగునీరు పైపు లైన్లు ఎవరికివారు ప్రత్యేకముగా చాలా దూరం నుంచి మురుగుకాలువలో గుండా తీసుకోవలసి వస్తున్నది. పైపులు డామేజి అయినప్పుడు మురుగునీరు మంచినీటి పైపులలో కలుస్తున్నవి. కనుక వారికి Water Main Line ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ వల్లూరి ఎస్.డి.ఎస్.సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33 వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

123/552- విజయవాడ నగరపాలక సంస్థలో గల ఎక్కువ మంది విద్యార్ధులు చదువుచున్న పాఠశాల ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల. ఈ పాఠశాలలో ప్రస్తుతం 1850 మంది విద్యార్ధులు చదువుచున్నారు. ప్రస్తుతం విద్యార్ధులకు సరిపడు వసతులు లేక విద్యార్ధులు ఇబ్బంది పడుచున్నారు. ఈపాఠశాల నగరంలోనే కాక రాష్ట్రంలోనే ఎక్కువమంది విద్యార్ధులు చదువుచున్నపాఠశాలగా గుర్తింపు పొందినది. ఈ పాఠశాల అనేకమంది నిష్ణాతులను సమాజానికి అందించినది అనుటలో అతిశయోక్తి లేదు. ఈ పాఠశాలలో చదివిన అనేకమంది మంచి స్థాయిలలో స్థిరపడి సమాజానికి సేవ చేయుచున్నారు.

ఈపాఠశాలలో చదవవలెనని అనేకమంది విద్యార్ధులు వస్తున్నారు. కానీ తగినన్ని తరగతి గదులు లేక వెనుతిరిగి వెళ్ళుచున్నారు.

ఈ పాఠశాల ప్రధాన భవనం 1950వ సంవత్సరంలో నిర్మించినట్లు గాను, మొదటి అంతస్తు కొంత భాగం 1986 వ సంవత్సరం లోను, మొదటి అంతస్తు మరికొంత భాగం 1997వ సంవత్సరంలో నిర్మించారు. సుమారు 72 సంవత్సరాల క్రితం నిర్మించినది అయినందున శిధిలావస్థకు చేరుకున్నది. మొదటి అంతస్తు పై కప్పు నుండి నీరు కారుచున్నది. మరియు గోడల నుండి నీరు లోపలి వైపుకు ఇంకుచున్నది.

ప్రస్తుతము 1850 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయుటకు ఏ విధమైన వసతి సౌకర్యము లేదు. ప్రస్తుతము క్రింది అంతస్తు వరండాలో కూర్చొని భోజనం చేయుచున్నారు. వర్షం వస్తే విద్యార్థులు చాలా ఇబ్బంది పడుచున్నారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడు తరగతి గదులు కూడా లేవు. ఒక్కొక్క సెక్షన్ లో 40 మందికి సరిపడు విధంగా గది నిర్మాణం చేసియుండగా 60 మంది వరకు విద్యార్థులు కూర్చొనవలసి వస్తున్నది. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్యకు 50 Sections కావలసియుండగా 35 సెక్షనులకు మాత్రమే తరగతి గదులు ఉన్నాయి. మిగిలిన 15 సెక్షన్ల వారందరూ 35 తరగతి గదులలో మాత్రమే కూర్చొని విద్యాభ్యాసం చేస్తున్నారు.

కనుక శిధిలావస్థకు చేరుకున్న భవనం ప్రదేశంలో G+3 అంచనాలతో ప్రస్తుత భవనం స్థలంలో క్రొత్త భవనం నిర్మించవలసినదిగాను, క్రింది అంతస్తులో వంట గది మరియు విద్యార్థులు భోజనం చేయుటకు భోజనశాలగాను 1,2,3 అంతస్తులు విద్యార్థుల తరగతి గదులుగాను నిర్మించవలసినదిగాను కోరుచున్నాను.

**<u>శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు మరియు TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:</u>**

124/553- 23వ డివిజన్ లో CVR Complex నందు గల IV Palace (కళ్యాణమండపము) ను గత రెండు సంవత్సరాలుగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నడుపబడుతుంది. దీనిని "ఓపెన్ ఆక్షన్" కి టెండర్స్ పిలిస్తే కార్పోరేషన్ కి ఆదాయం వస్తుంది. కావున "టెండర్స్" పిలువవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

125/554- 3వ డివిజన్ కరెన్సీ నగర్ లో కమ్యూనిటీ హాల్ పై అంతస్తు నిర్మాణము పూర్తి అయినది. సదరు అంతస్తును డ్వాక్రా గ్రూప్ మహిళా సభ్యులకు, RP లకు మరియు కాలనీ కమిటీ వారికి సమావేశములు జరుపుకొనుటకు జాయింటుగా అనుమతిస్తూ ప్రారంభోత్సవము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

126/555- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ కాలనీలలో రోడ్లు వేయుటకు మరియు వెడల్పు చేయుటకు ప్రైవేట్ స్థలాలు తీసుకొని TDR బాండ్లు ఇంతవరకు ఇవ్వలేదు. కనుక, వెంటనే పాత పద్ధతిలో లాగానే TDR బాండ్లు ఇవ్వవలసినదిగా అనగా స్థల యజమానులే రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని షరతులు పెట్టకుండా TDR బాండ్లు ఇవ్వాలని ప్రతిపాదించుచున్నాను.

127/556- 3వ డివిజన్ శ్రీరామచంద్ర నగర్ లోని కామన్ సైట్ లో కాలనీ వాసులందరూ చందాలు వేసుకొని స్థానిక ప్రజల అవసరార్థము ఒక ధ్యాన మందిరం లేదా యోగా మందిరం నిర్మించుకొని విజయవాడ నగరపాలక సంస్థ వారికే అప్పగించగలమని ఇందులకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరుచున్నందున అనుమతి ఇవ్వగలందులకు ప్రతిపాదించుచున్నాను.

128/557- 3వ డివిజన్ లోని క్రీస్తురాజపురం రోడ్డు నుండి హరిజనవాడ, ఓల్గా ఆర్చరీ అకాడమి, లైలా ఇంపెక్స్, కామినేని నగర్ ల నుండి కానూరు రోడ్డు వరకు గల 100 అడుగుల రోడ్డుకు శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రు) రోడ్డుగా పేరు పెట్టుటకు ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:</u>**

129/558- మన నగరపాలక సంస్థకు చెందిన వివిధ షాపింగ్ కాంప్లెక్స్ లలో పేరు మార్పు నిమిత్తము దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటికి వచ్చి ఎటువంటి చర్యలు తీసుకోకపోవటం వలన నగరపాలక సంస్థకు ఆదాయము తగ్గుతుంది.

కావున వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

అందరు వార్డు మెంబర్లకు,
కో-ఆప్టెడ్ మెంబర్లకు,
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గార్లకు.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు, ఐలా, జవహర్ ఆటోనగర్ గేటు వద్ద, పటమట, విజయవాడ వారికి.
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda – U/s.88(J) for the Council Meeting Dt.30-09-2021**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీ చన్నగిరి రామమోహన రావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

130/559- CK రెడ్డి రోడ్డు నుండి రాజరాజేశ్వరీ పేట వెళ్ళే కట్ట రోడ్డు ప్రక్కన నివసించే వారికి త్రాగు నీరు పైపు లైన్లు ఎవరికి వారు ప్రత్యేకముగా చాలా దూరము నుంచి మురుగు కాలువల గుండా తీసుకోవలసి వస్తున్నది. పైపులు డ్యామేజి అయినప్పుడు మురుగునీరు మంచినీటి పైపులలో కలుస్తున్నవి. కనుక, వారికి వాటర్ మెయిన్ లైను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

131/560- జాస్తి వారి వీధి చివర కాలవ కట్ట మీద ఉన్నటువంటి పబ్లిక్ టాయిలెట్స్, వాటర్ పైపులైన్లు దెబ్బతిని ప్రజలకు ఇబ్బందిగా ఉంది. వీటిని ప్రజలు ఎక్కువగా వినియోగించుచున్నారు. కావున, పైపులైన్లు త్వరితగతిన క్రొత్తవి వేసి ప్రజలకు అసౌకర్యము లేకుండా చూడవలసినదిగా కోరుచున్నాను.

132/561- 9వ డివిజన్ లోని కోగంటి వారి వీధి, నేతాజీ వీధి, డ్రైన్లు పల్లంలో ఉండి నడవడం లేదు. క్రొత్తగా వేసిన మెయిన్ డ్రైన్ ఎత్తులో ఉండుట వలన నీరు నిలవ ఉండి, దోమలు విపరీతముగా పెరిగిపోతున్నాయి. కావున క్రొత్త డ్రైన్లు నిర్మించవలసినదిగా కోరుచున్నాను. ఈ నీరు మొత్తం జాస్తి వారి వీధి డ్రైన్ లోకి వస్తున్నది. సదరు డ్రైన్ శిథిలమై అధ్వాన్నంగా ఉన్నది. కావున జాస్తి వారి వీధి లో డ్రైన్ కొత్తది నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

133/562- 9వ డివిజన్ ఈనాడు దగ్గర నుండి పెద్ద రామాలయం వరకు గల BT రోడ్డు వేసి చాలాకాలం అయినది. రోడ్డు బాగా శిథిలమై గోతులు పడి ప్రజలకు అసౌకర్యముగా ఉంది. కావున BT రోడ్డు వేయించవలసినదిగా కోరుచున్నాను. ఇదే రోడ్డుకు సైడ్ డ్రైన్లు లేవు. కావున కట్టవలసినదిగా కోరుచున్నాను.

134/563- 9వ డివిజన్ సర్కిల్-3 పరిధిలో స్ట్రీట్ లైటింగ్ సిబ్బంది జీతాలు లేక మానేశారు. ఎప్పుడు అడిగినా లేరు అని చెబుతున్నారు. కావున సిబ్బందిని కేటాయించవలసినదిగా కోరుచున్నాను. బల్బులు, లైట్లు పోయినా కూడా మెటీరియల్ లేదు వారం ఆగండి అంటున్నారు. కనుక మెటీరియల్ ఇబ్బంది లేకుండా చూడవలసినదిగా కోరుచున్నాను.

135/564- 9వ డివిజన్ కు శానిటరీ సిబ్బంది తక్కువగా ఉన్నారు. కాలువలు తీయడానికి సిబ్బంది లేరు. కనుక, 5 గురు మగవారిని కేటాయించవలసినదిగా కోరుచున్నాను. చెత్త ఎత్తుకెళ్ళడానికి బండి 2, 3 రోజులకు వస్తున్నది. చెట్టు కొమ్మలు కూడా ఎక్కువగా వస్తున్నవి. కావున పర్మినెంటుగా టిప్పర్ ఒకటి కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

136/565- 9వ డివిజన్ లోని పెద్ద రామాలయం దగ్గర నుంచి బందరు కాలువ వరకు గల CC రోడ్డు ఎక్కడికక్కడ పగిలిపోయి అధ్వాన్నంగా ఉన్నది. ప్యాచ్ వర్క్ చేయించవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

137/566- 9వ డివిజన్ లో శానిటరీ వర్కర్స్ తక్కువగా ఉండుటవలన పారిశుద్ధ్య సమస్య ఉంది. కనుక, శానిటరీ వర్కర్స్ ని ఒక పది మందిని పెంచి వెహికల్స్ కొంచెం ట్రిప్స్ ఎక్కువగా వేసే విధముగా ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

138/567- 9వ డివిజన్ లో ప్రధాన రోడ్లకు ప్యాచ్ వర్క్ చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

1) మదర్ థెరిస్సా రోడ్డు నుండి DV Manner రోడ్డు వరకు
2) BSRK స్కూల్ రోడ్డు జమ్మిచెట్టు వద్ద నుండి సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ వరకు
3) జమ్మిచెట్టు రోడ్డు నుండి కళానికేతన్ రోడ్డు వరకు
4) శ్యామ్ నగర్ రోడ్డు.

139/568- విద్యార్థుల సంఖ్యకు సరిపడా టీచర్స్ లేనందువలన, స్కూళ్ళలో విద్యార్థుల సంఖ్య పెరుగుట వలన టీచర్స్ కొరతతో పిల్లలకి ఇబ్బందిగా ఉంది. కనుక వెంటనే విద్యా వాలెంటీర్లను ఏర్పాటు చేసి పిల్లల చదువుకు ఆటంకం లేకుండా చూడవలెనని ప్రతిపాదించుచున్నాను.

140/569- ఇబ్రాయిల్ పేట చర్చి రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వటం కొరకు లైను ఏర్పాటు చేశారు. కానీ అక్కడ డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వటానికి ఆ డ్రైనేజీ కనెక్షన్ మెయిన్ రోడ్డుకి కలుపుటకు ఇబ్బందిగా ఉండుట వలన ఆ వర్క్ అక్కడితో ఆపివేశారు. కనీసము రోడ్డు త్రవ్విన చోట ప్యాచ్ వర్క్ చేస్తే అక్కడ ప్రజలకు ఇబ్బంది ఉండదు. డ్రైనేజీ కనెక్షన్ కలుపుటకు వీలుపడే మార్గము చూడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

141/570- BSRK ఎలిమెంటరీ, హై స్కూల్ నందు టాయిలెట్ ఏరియాలో టైల్స్ పగిలిపోయినవి. పిల్లలు టాయిలెట్ వెళ్ళుటకు ఇబ్బందిగా ఉంది. కనుక, టైల్స్ వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

142/571- డివిజన్ లో కొన్ని ప్రాంతములలో చీకటిగా ఉండి రాత్రి పూట సమయములో గంజాయి బ్యాచి, త్రాగుబోతు వారి వలన అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున ఆ ప్రాంతములలో క్రొత్తగా స్ట్రీట్ లైట్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. తెల్లవారుఝామున మార్నింగ్ వాకింగ్ కి వెళ్ళే మహిళలను ఇబ్బంది పెడుతున్నారు. కావున వెంటనే స్ట్రీట్ లైట్స్ క్రొత్తవి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానా రెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

143/572- 30వ డివిజన్ పరిధిలో రామకృష్ణాపురం లోని సింగ్ నగర్ కి వెళ్ళే ఫ్లై-ఓవర్ క్రింద ఫెన్సింగ్ పడిపోయి ఆక్రమణలకు గురి అవుతుంది. అల్లరి మూకలు అక్కడ చేరి అసాంఘిక కార్యకలాపాలకి ఆవాసాలుగా చేసుకొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఇబ్బంది పెడుతున్నారు. కావున దయచేసి సింగ్ నగర్ ఫ్లై-ఓవర్ క్రింద 242 సచివాలయము దగ్గర నుండి రైల్వే ట్రాక్ వరకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి గ్రీనరి ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. దీనివలన అల్లరి మూకలకు అడ్డుకట్ట వేయటంతో పాటు ఆక్రమణలను నివారించవచ్చు.

144/573- 30వ డివిజన్ నందు ఫ్లై-ఓవర్ దగ్గర నుండి దేవీనగర్ 1వ లైను వరకు ఉన్నటువంటి మెయిన్ ట్రంక్ లైను గతంలో వేసియున్నారు. అది ఇప్పుడు మూసుకుపోయింది. ట్రంక్ లైను రైల్వే స్థలము నందు ఉండుట వలన క్లీనింగ్ చేయుటకు సాధ్యపడుట లేదు. కావున దానివలన రామకృష్ణాపురము నందు UGD మ్యాన్ హోల్ పొంగుతున్నది. అందువలన దోమల సమస్య ఎక్కువగా ఉన్నది. కావున మెయిన్ ట్రంక్ లైను క్లీన్ చేయుటకు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ బుల్లా విజయ కుమార్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

145/574- 49వ డివిజన్ మెయిన్ రోడ్డు అయిన చిట్టినగర్ నుండి ఫ్రైజర్ పేట తెలుగు బాప్టిస్ట్ చర్చి వరకు క్రొత్త CC రోడ్డు వేయవలెనని ప్రతిపాదన.

146/575- 49వ డివిజన్ కొండ ప్రాంతం పైన రిటైనింగ్ వాల్ నిర్మించాలని ప్రతిపాదన.

**శ్రీ మండేపూడి ఛటర్జీ, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

147/576- 37వ డివిజన్ లోని 183, 185 సచివాలయములకు ఉన్న స్థలము సరిపోవుట లేదు. అందువలన డివిజన్ లోని గంగానమ్మ గుడి సందు నందు 115 గజాల కార్పోరేషన్ కు చెందిన నిరుపయోగముగా ఉన్న స్థలములో 183, 185 సచివాలయాల నిర్మాణము చేపట్టవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

148/577- ఎంతోమంది పేద కళాకారులు, సినిమా మరియు TV కళాకారులు నిరుపేద విద్యార్ధినీ, విద్యార్ధులకు ఎన్నో విధములుగా ఆర్ధిక సహాయములు చేసి వారి మనుగడకు చేయూత నిచ్చిన ఘంటశాల వెంకటేశ్వర రావు గారి విగ్రహ దాత, రాష్ట్రంలో శివ దీక్ష వ్యాప్తి కొరకు ఎంతో

కృషి చేసిన శ్రీ కళాభారతి సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకులు పలు ధార్మిక మరియు దేవాదాయ ధర్మాదాయ దేవాలయముల నిర్మాణానికి సహకరించిన వ్యక్తి, కన్యకాపరమేశ్వరీ కళావేదిక కన్వీనర్ గా ఎంతోమంది నిరుపేదలకు అన్నం పెట్టిన అన్నదాత. శ్రీకృష్ణ ప్రార్ధనా మందిరము ఆధ్యాత్మిక సంస్థకు ప్రధాన కార్యదర్శిగా అనేక సంవత్సరములు సేవలు అందించి సంస్థ వృద్ధికి పాటు పడ్డారు. అటువంటి అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కళాకారులకు విశేష సేవలందించిన ధార్మిక రత్న కీ.శే.సింగంశెట్టి పెద బ్రహ్మం గారి బస్ట్ సైజు విగ్రహమును తుమ్మలపల్లి కళాక్షేత్ర ప్రాంగణములో నగరపాలక సంస్థ వారి అనుమతితో ట్రస్ట్ వారి సొంత ఖర్చులతో నిర్మించుటకు అనుమతి కోరుచున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు మరియు TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

149/578- రాష్ట్ర ప్రభుత్వం ఎయిడెడ్ స్కూల్స్, కాలేజీల ఉపాధ్యాయులను GO ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులుగా తీసుకోవటం వలన ఎయిడెడ్ స్కూల్స్, కాలేజీలు విజయవాడ నగరంలో మూతపడతాయి. విద్యార్ధుల యొక్క భవిష్యత్తు దెబ్బతింటుంది. విజయవాడ నగరంలో పేరు ప్రఖ్యాతులు గల అనేక స్కూల్స్, కాలేజీలు ఉన్నాయి. కావున ప్రత్యామ్నాయంగా స్కూల్స్, కాలేజీలు మూతపడకుండా వాటిని ఉపయోగములో ఉంచి నడిపించవలసినదిగా విద్యార్ధుల యొక్క జీవితాలను కాపాడాలని కోరుతూ కౌన్సిల్ తీర్మానము చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

150/579- క్రిస్టియన్స్ కి బాప్టిజం ఇచ్చుటకు పున్నమి ఘాట్ ఏరియాలో ఒక ఘాట్ నూతనముగా నిర్మించగలరు.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

151/580- వాంబే కాలనీ 60వ డివిజన్ లో శానిటరీ ఆఫీస్ స్కూల్ లో ఉండేది. ఈ ఆఫీసును డంపింగ్ యార్డులో ఉన్న కొత్త అపార్ట్మెంట్ల లోకి తరలించారు. దీనివలన పారిశుద్ధ్య కార్మికులు ఇబ్బంది పడుచున్నారు. A బ్లాక్ లో K.K.4 వద్ద ఖాళీగా ఉన్న స్థలములో నూతన భవనము నిర్మించి శానిటరీ ఆఫీస్ అక్కడికి తరలించి శాశ్వత పరిష్కారాన్ని చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

152/581- వాంబే కాలనీ 60వ డివిజన్ లో కొన్ని చోట్ల తూములు చేసి కల్వర్టులు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

153/582- వాంబే కాలనీ 60వ డివిజన్ లో ప్రభుత్వము వారు పేదలకు ఇళ్ళు కేటాయించి షుమారు 17 సం.లు అవుతున్నది. కావున ఇళ్ళ రిజిస్ట్రేషన్లు తక్షణమే చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

154/583- వాంబే కాలనీ 60వ డివిజన్ లో జంధ్యాల దక్షిణామూర్తి హై స్కూల్ ప్రహరీ గోడ ఎత్తు తక్కువగా ఉండటం వలన గంజాయి బ్యాచి లోపలికి ప్రవేశిస్తున్నారు. కావున గోడ ఎత్తు పెంచవలెను. స్కూల్ లో క్రొత్తగా గదుల నిర్మాణం కోసం షుమారుగా 2 సం.ల క్రితం నిర్మాణపు పనులు చేపట్టారు. ఈ పనులు మధ్యలోనే నిలిపివేశారు. పూర్తి చేసి తరగతి గదులను అందుబాటులోకి తీసుకురావలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

155/584- వాంబే కాలనీ 60వ డివిజన్ లో జంధ్యాల దక్షిణామూర్తి హై స్కూల్ లో విద్యార్థులు పెరగటం వలన ఉపాధ్యాయుల కొరత ఉన్నది. కావున ఉపాధ్యాయులను పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

156/585- వాంబే కాలనీ 60వ డివిజన్ లో అంగన్వాడీ స్కూల్ నందు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు టాయిలెట్స్ లేనందున ఇబ్బంది పడుతున్నారు. కావున టాయిలెట్స్ నిర్మించవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

157/586- వాంబే కాలనీ 60వ డివిజన్ లో 'F','G' బ్లాకుల నందు ఖాళీ గ్రౌండ్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి పార్కు కట్టవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

158/587- వాంబే కాలనీ 60వ డివిజన్ లో పేద ప్రజలు ఎక్కువగా ఉండటం వలన 'D' బ్లాకు నందు ఉన్న కళ్యాణమండపం ఉచితంగా ఇవ్వవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

159/588- వాంబే కాలనీ 60వ డివిజన్ లో చెత్త డంపింగ్ యార్డు సమీపం లోని G+3 గృహ సముదాయములను లబ్దిదారులకు కేటాయించగా షుమారు 900 కుటుంబాల వారు నివసించుచున్నారు. వీరికి వార్డు సచివాలయం వాలెంటీర్ల ద్వారా పొందే ప్రభుత్వ సేవలు అందడంలేదు. అందువలన క్రొత్త సచివాలయము ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

160/589- వాంబే కాలనీ 60వ డివిజన్ లో వాంబే స్కీమ్ ద్వారా లబ్దిదారులకు ఇళ్ళు కేటాయించగా వీటి ప్రక్కన షుమారు 25 చ.గ. నుండి 40 చ.గ. విస్తీర్ణము కలిగిన స్థలాలు షుమారు 150 వరకు ఉన్నాయి. ఇవి ఇలా ఉండటం వలన ఆక్రమణలకు గురి అవుతున్నాయి. అందువలన ఈ ఖాళీ స్థలాలను ఓపెన్ ఆక్షన్ ద్వారా విక్రయించుట వలన VMC వారికి ఆదాయం సమకూరుతుందని తెలియజేస్తూ ఓపెన్ ఆక్షన్ నిర్వహించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మైలవరపు రత్నకుమారి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

161/590- భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి.ఆర్.అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల కోసం చేసిన సేవలు చిరస్మరణీయం. అణగారిన వర్గాల కోసం పరితపించి వారి అభ్యున్నతికి ఆయన జరిపిన కృషి చరిత్రలో నిలిచిపోయింది. అన్ని వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందాలనే ఉద్దేశ్యముతో భారత రాజ్యాంగాన్ని నిర్మించి ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా

నిలిపారు. డా. బి.ఆర్.అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలను భావి తరాలు స్మరించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. దీనిలో భాగంగా డా. బి.ఆర్.అంబేద్కర్ స్మృత్యర్థం మైనారిటీ ప్రజలు ఎక్కువగా నివసించే 44వ డివిజన్ లోని నాలుగు స్థంభాల సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు అనుమతించగలందులకు కోరుకుంటున్నాను.

162/591- 44వ డివిజన్ లోని యద్దనపూడి వారి వీధి, మువ్వల వారి వీధి, గంజి యలమందయ్య వీధులు షుమారు 1530 మీటర్ల CC రోడ్ల నిర్మాణానికి KPR నిర్మాణ సంస్థకు అప్పగించటం జరిగింది. పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించిన వంద కోట్ల నిధుల పనులలో భాగంగా చేపట్టిన ఈ వర్క్ ఆ నిధుల విడుదల నిలిచిపోవటంతో పనులు కూడా నిలిచిపోయాయి. ఈ రోడ్ల నిర్మాణం ప్రస్తుతం సగం వరకు మాత్రమే జరిగి నిధుల లేమితో మిగతాది పూర్తికాకపోవటంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడటంతో పాటు ప్రమాదాలకి కూడా గురి అవుతున్నారు. నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి ఈ రోడ్ల నిర్మాణానికి నిధులను కేటాయించి ప్రజల అవస్థలను తీర్చవలసినదిగా కోరుకుంటున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

163/592- విజయవాడ నగరంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబడుచున్న “దసరా మహోత్సవం” మరియు జనవరి నెలలో “భవానీ దీక్షల విరమణ” ఉత్సవం సందర్భముగా విజయవాడ నగరపాలక సంస్థ రెండు ఉత్సవాలు నిర్వహణను 2 X 12 రోజులు మొత్తం = 24 రోజులు ప్రత్యేక పారిశుద్ధ్య పనులకు ఉచిత మంచినీటి సదుపాయం కొరకు ట్యాంకర్ల ఏర్పాటు కొరకు మరియు ఉచితంగా సులభ టాయిలెట్స్ ఏర్పాటు వంటి చర్యలకు నగరపాలక సంస్థ నిధులను ఖర్చు చేసి ఆయా పనులు పూర్తి చేయుచున్నది.

విజయవాడ నగరపాలక సంస్థకు ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల రీత్యా నిధులు లేనందున పై తెలిపిన పారిశుద్ధ్య పనులకు నియమించే అదనపు సిబ్బంది ఖర్చులు, వాటర్ సప్లై సింటెక్స్ ట్యాంకులు + షామియానా ఖర్చు + సిబ్బంది ఖర్చు మరియు ఉచిత మరుగుదొడ్ల ఏర్పాటు ఖర్చుల మొత్తం దేవాదాయ శాఖ నుండి విజయవాడ నగరపాలక సంస్థ నిధులకు మంజూరు చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

164/593- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ పరిధిలో ఈ క్రింద పేర్కొన్న వీధులలో తెల్పిన డోర్ నెంబర్లు వద్ద కొత్తగా కరెంటు స్థంభాలు ఏర్పాటు చేసి వీధి లైట్లు బిగించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

1) గొల్లపాలెం గట్టు రాములు వారి గుడి వీధి డోర్ నెం.6-13/2-58 వద్ద కొత్త స్థంభం + లైటు.
2) గొల్లపాలెం గట్టు నూకాలమ్మ గుడి వీధి డోర్ నెం.6-13/2-66 వద్ద కొత్త స్థంభం + లైటు.
3) గొల్లపాలెం గట్టు క్వారీ భాగం డోర్ నెం.6-13/5-58 వద్ద కొత్త స్థంభం + లైటు.
4) గొల్లపాలెం గట్టు హేమరాజ్ వీధి పై భాగం డోర్ నెం.6-13/3-48 వద్ద కొత్త స్థంభం + లైటు.

5) గొల్లపాలెం గట్టు RCM స్కూల్ వెనుక భాగం డోర్ నెం.6-13/2-1 వద్ద కొత్త స్థంభం + లైటు.

6) మహంతీపురం మస్తాన్ వీధి డోర్ నెం.7-9-33 వద్ద కొత్త స్థంభం + లైటు.

7) మహంతీపురం దాసాంజనేయ వీధి డోర్ నెం.7-7-36 వద్ద కొత్త స్థంభం + లైటు.

పై తెల్పిన ప్రాంతాలలో కొత్త కరంటు స్థంభాలు వేసి కొత్తగా వీధి లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

165/594- నివాస గృహాలకు, వ్యాపార సంస్థలకు వినియోగించుచున్న కరంటు ఛార్జీలను సర్దుబాటు ఛార్జీలు క్రింద Tru-up charges పేరిట అదనంగా వసూలు చేయబడుచున్న కరంటు వినియోగ ఛార్జీలను వెంటనే రద్దుపరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి, 62వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

166/595- 62వ డివిజన్ లో ప్రధాన సమస్య ఇంతవరకు డివిజన్ లో కల్యాణమండపం లేదు. డివిజన్ లో ఎక్కువగా కాపు కమ్యూనిటీ ఉండటము వలన కాపు కల్యాణమండపం నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను. LBS నగర్ లోని కమ్యూనిటీ హాల్ నందు నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను. దీని ద్వారా డివిజన్ ప్రజలకు కల్యాణమండపం అందుబాటులో ఉంటుంది. కావున కల్యాణమండపం నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

167/596- 62వ డివిజన్ లో మంచి పేరున్న పాఠశాల మన పుచ్చలపల్లి సుందరయ్య హై స్కూల్. ఈ స్కూల్ నందు విద్యార్థులు అధికంగా ఉండటం వలన తరగతి గదులు సరిపోవటం లేదు. కావున దాని ప్రక్కనే ఉన్న పుచ్చలపల్లి సుందరయ్య ఎలిమెంటరీ స్కూల్ ని హై స్కూల్ గా మార్చవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను. హై స్కూల్ ఎదురుగా ఉన్న రోడ్డులో గల పార్కు నందు పుచ్చలపల్లి సుందరయ్య ఎలిమెంటరీ స్కూల్ ను నూతనముగా నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను. దీనివలన అధిక సంఖ్యలో విద్యార్థులకు మేలు కలుగుతుంది. కావున మా యందు దయ ఉంచి నూతన ఎలిమెంటరీ స్కూల్ నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

168/597- 62వ డివిజన్ లో 270వ సచివాలయముకు సంబంధించి ప్రహరీ గోడ మరియు గేట్లు అమర్చవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను. అలాగే దీనికి సంబంధించి 268 మరియు 269 సచివాలయము స్లాబు పాడైపోయినందు వలన కొత్తది కట్టించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

169/598- 62వ డివిజన్ లోని పార్కులు ఖాళీగా ఉన్నవి. వాటిలో అంగన్వాడీ పాఠశాలలను నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను. తద్వారా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చు.

170/599- 62వ డివిజన్ లో రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను. అలాగే స్పీడు బ్రేకర్లు కూడా వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

171/600- 62వ డివిజన్ లో సైడు కాలువలు అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. దానివలన మురుగునీరు పారడం లేదు. దానివలన దోమలు ఎక్కువగా ఉండటం వలన ప్రజలు మలేరియా, డెంగ్యూ వంటి రోగాల బారిన పడుతున్నారు. కావున వాటిని కొత్తగా నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

172/601- 62వ డివిజన్ నందు 7 అపార్టుమెంట్లు, రాధానగర్ దగ్గర తాగునీటి సమస్య కలదు. ఈ ఏరియాలో కొంత భాగము వాటర్ పైపు లైను లేదు. మరియు 62వ డివిజన్ లో ప్రజలు ఎక్కువగా ఉండటము వలన మంచినీరు సరిపోవడం లేదు. కావున ఈ భాగమునకు పైపులైను కానీ అక్కడక్కడా 10 బోరింగ్ పంపులను కానీ వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

173/602- 27వ డివిజన్ నందు ఎక్కువగా రజక కులము వారు నివసించుచున్నారు. వారి గృహములలో జరిగే శుభ కార్యక్రమాలకు ఏ విధమైన వేదిక డివిజన్ లో లేనందున, గతంలో సెంట్రల్ నియోజకవర్గం శాసన సభ్యుల వారిని దుర్గాపురం సచివాలయం వద్ద రజక కళ్యాణమండపం ఏర్పాటు చేయించవలసినదిగా స్థానికులు అందరూ కోరగా దీనిపై కమీషనర్ గారు కళ్యాణమండపం ఏర్పాటుకు సుముఖత తెలిపియున్నారు.

కావున దుర్గాపురం సచివాలయం వద్ద రజక కళ్యాణమండపం ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసికొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

174/603- 27వ డివిజన్ నందు గల శ్రీ టి.వెంకటేశ్వర రావు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల భవనము చాలా పురాతనమై సిమెంట్ పెళ్లలు ఊడి పడుతున్నవి. దానివలన పాఠశాలలో విద్య నభ్యసించు విద్యార్థులకు ఏమైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నందున పాఠశాల భవనమునకు యుద్ధ ప్రాతిపదికన మరమత్తులు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

175/604- 27వ డివిజన్ STVR పాఠశాలలో ఉపాధ్యాయులు కొంతమంది పదవీ విరమణ చేసినందున విద్యార్థినీ విద్యార్థుల బోధనకు ఇబ్బందిగా ఉన్నది. కనుక పాఠశాలలో కొత్తగా ఉపాధ్యాయులను తీసుకొనుటకు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

176/605- STVR నగరపాలక సంస్థ పాఠశాలలో ఇప్పటివరకు Watchman (కాపలాదారుడు) లేకపోవడం వలన రాత్రి సమయములో బ్లేడ్ బ్యాచ్ పాఠశాలలో ప్రవేశించి పాఠశాల తలుపులు విరగగొట్టటం మరియు అసాంఘిక కార్యకలాపాలు చేయడం జరుగుతున్నది.

కావున Watchman ను వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

177/606- 27వ డివిజన్ నందు చాలా ప్రాంతములలో వీధి దీపాలు ఏర్పాటు చేయుటకు ఆవశ్యకత ఉన్నది. కనుక 27వ డివిజన్ నందు వివిధ ప్రదేశములలో 20 వీధి దీపాల ఏర్పాటు కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

178/607- 27వ డివిజన్ లో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వలన వాహన చోదకుల వలన పాదచారులకు ప్రమాదములు జరుగుచున్నవి. వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుకు ప్రతిపాదించుచున్నాను.

179/608- 27వ డివిజన్ నందు ఏ విధమైన పనులు చేపట్టినా, అధికారులు తనిఖీలకు వచ్చిన స్థానిక కార్పోరేటర్ వారికి తెలియచేయునట్లు చర్యలు తీసికొనుటకు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

180/609- పాత 41 మరియు 48 డివిజన్ ల సచివాలయాలను ఫిల్మ్ గోడౌన్ స్ట్రీట్ కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసినారు. అన్ని సచివాలయములు 189, 190, 191, 220, 221 సచివాలయాలు ఒకేచోట ఉండటం వలన అక్కడ నివసిస్తున్న ప్రజలకు ఇబ్బందికరముగా మరియు వాహనాలు నిలపడానికి ఇబ్బందికరముగా ఉన్నది. కావున బాప్టిస్టుపాలెం స్కూలు నందు నూతనముగా సచివాలయాలు నిర్మించి మరియు ప్రజల సౌకర్యార్థం ఒక కమ్యూనిటీ హాలు కూడా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

181/610- CK రెడ్డి రోడ్డు అంబేద్కర్ బొమ్మ వద్ద గల పాత వంతెన మీద మూడు చక్రాల వాహనాలు మరియు నాలుగు చక్రాల వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉండడం వలన రోడ్డు వైడనింగ్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

182/611- CK రెడ్డి రోడ్డు బాగా పాతది అవ్వడం వలన మరియు లారీలు తిరగడం వలన అక్కడక్కడా రోడ్డు కుంగి పోయినది. కావున కొత్త రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. సి.కె.రెడ్డి రోడ్డు వెంబడి ఉంటున్న కొన్ని ఇళ్ళకు UGD కనెక్షన్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున కొత్త రోడ్డు మరియు అదే సమయములో UGD కనెక్షన్ కూడా వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

183/612- గాంధీబొమ్మ సెంటర్, చిన్న రైస్ మిల్ రోడ్డు, రామాలయం వీధి మొదలగు రోడ్లు వాటర్ లైన్స్ మరియు గ్యాస్ లైన్స్ వేయుటకు రోడ్లను త్రవ్వటం వలన పాడైపోయినవి.

కావున, వెంటనే మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

184/613- ESI హాస్పటల్ ఎదుట ఉన్న స్మశాన వాటిక లో కోవిడ్ వలన మరణించిన వారిని పూడ్చి పెట్టడం మరియు దహనాలు చేయటం వలన సదరు ప్రాంతము అంతయూ అపరిశుభ్రముగా, గుంటలమయంగా తయారైనది.

గతకాలంలో సదరు ప్రాంతము అంతయూ పూల మొక్కలతో, చెట్లతో ఎంతో సుందరంగా వుండేది. కావున వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మొహమ్మద్ రెహానా నాహిద్, 19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

185/614- ఫకీర్ గూడెం పంపుల కృష్ణ వీధి నందు ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ మరియు రోడ్డు ఇబ్బందిగా ఉన్నందున CC రోడ్డు మరియు డ్రైనేజీ ఏర్పాటు చేయమని ప్రతిపాదించుచున్నాను.

186/615- లబ్బీపేట మౌలీ సాహెబ్ రోడ్డు బాగా పాడైపోయినందున CC రోడ్డు ఏర్పాటు చేయమని ప్రతిపాదించుచున్నాను.

187/616- బృందావన్ కాలనీలో నిరుపయోగముగా ఉన్నటువంటి 80 గజాల కామన్ సైట్ లో ఓపెన్ జిమ్ మరియు డివిజన్ కి దూరంగా ఉన్నటువంటి 66వ సచివాలయములకు భవనము ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

188/617- గ్రీన్ ల్యాండ్ హోటల్ వెనుక ప్రాంతములో డ్రైనేజీ వ్యవస్థ పురాతనమైనందున పైపులు పగిలిపోయి ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కావున కొత్త డ్రైనేజీ పైపులను అమర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

189/618- 19వ డివిజన్ మొత్తం ఒక్క కమ్యూనిటీ హాల్ కూడా లేకపోవడంతో ప్రభుత్వ కార్యకలాపాలకు చాలా ఇబ్బందిగా ఉంది. కాలువ గట్టుపై ఉన్నటువంటి ఖాళీ స్థలాన్ని సర్వే చేయించి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయమని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

190/619- 10వ డివిజన్ హై స్కూల్ రైతు బజార్ క్రాస్ రోడ్డు లో విజయనగర్ కాలనీకి వెళ్ళు క్రాస్ రోడ్డు నుండి పంట కాలువ రోడ్డుకి వెళ్ళు రోడ్డు (పాత 80 అడుగుల రోడ్డు) HT తీగల క్రింద రోడ్డు ఆఖరి భాగం షుమారు 200 మీటర్లు రోడ్డు వెయ్యకుండా మట్టిరోడ్డుగానే ఉంది. ఇది బాగా గుంటలు పడిపోయి వాహనదారులకు ఇబ్బందిగా ఉంటున్నది. కాబట్టి వెంటనే ఈ రోడ్డుకు BT వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

191/620- 10వ డివిజన్ విజయనగర్ కాలనీ నందు గల STP ప్లాంటు నందు well పై నున్న చెక్కలు అన్నీ ఊడిపోయినవి. ఇందు పనులు నిర్వహించే సిబ్బందికి ప్రమాదము కలిగే అవకాశము ఉన్నందువలన వెంటనే వీటిని తీయించివేసి కాంక్రీట్ స్లాబ్ వేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

192/621- విజయనగర్ కాలనీ వర్మీ కంపోస్ట్ పార్కునకు గల ప్రహరీ గోడ కూలిపోయినది. దీనిని వెంటనే పునః నిర్మించవలసినదిగా కాలనీ వారు కోరుచున్నారు కావున ప్రతిపాదించడమైనది.

**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:**

193/622- 3వ డివిజన్ నాగార్జున నగర్ లోని 4వ రోడ్డు డోర్ నెం.48-18-1 నుండి డోర్ నెం.48-16-10 వరకు మరియు 6వ రోడ్డు డోర్ నెం.48-13-6 నుండి డోర్ నెం.48-16-6A వరకు సిమెంట్ రోడ్లు వేయుటకు మరియు మంజూరై కూడా పనులు ప్రారంభించబడని 5వ రోడ్డును వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

194/623- ఎయిడెడ్ పాఠశాలల లోని ఉపాధ్యాయులను ప్రభుత్వం తీసుకోవటం వల్ల నగరం లోని పలు విద్యా సంస్థలు అర్ధాంతరంగా మూసివేయాలని నిర్ణయం తీసుకోవటం వల్ల వేలాది మంది విద్యార్థులు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి విద్యా సంవత్సరం పాడవకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.

195/624- గతంలో ప్రభుత్వం ద్వారా వివిధ పథకాలలో ఇల్లు పొంది బకాయిలు ఉన్నటువంటి పేద ప్రజల వద్ద నుంచి OTS పేరుతో వసూలు చేసే కార్యక్రమాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానము చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ కొంగితల లక్ష్మీపతి, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

196/625- నేతాజీ కాలనీ హనుమంతరావు రోడ్డులో అద్దె భవనములలో ఉన్నటువంటి 4 సచివాలయాలను నేతాజీ కాలనీ 7వ రోడ్డులో ఉన్న డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నందు గల ఖాళీ స్థలములో 209, 210 సచివాలయములను నిర్మించవలసినదిగా మరియు 207, 208 సచివాలయములను మధురానగర్ మునిసిపల్ కార్పోరేషన్ కాంప్లెక్స్ లో ఉన్నటువంటి ఖాళీ స్థలములో నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

197/626- డివిజన్ లో మంచినీటి పైపు లైను వేసి చాలా సంవత్సరాల కాలం అయి వుండటం వలన మంచినీటి పైపు లైను డ్రైన్ కింద నుంచి వెళ్ళడం, డ్రైనేజీ నీరు, మచినీరు కలవటం వలన, మంచినీరు దుర్వాసన రావటం వలన తాగటానికి ఇబ్బందికరముగా ఉంది. కావున ఈ రోడ్ల పైపు లైన్లు మార్చవలసినదిగా కోరుతున్నాను.

న్యూ రాజరాజేశ్వరీ పేట, కుమార్ టీ స్టాల్, 1వ రోడ్డు, 2వ రోడ్డు, 5వ రోడ్డు, మసీదు ఎదురు రోడ్డు మరియు న్యూ రాజరాజేశ్వరీ పేట 2555 నుండి 2584 వరకు గల రోడ్డులో డ్యామేజీ అయిన పైపు లైను మార్చవలసినదిగా కోరుచున్నాను.

198/627- డివిజన్ లో ఒక క్రొత్త మంచినీరు పైపు లైను కావలెను. తాగటానికి నీరు లేక న్యూ రాజరాజేశ్వరీ పేట లో మొత్తం 11 రోడ్ల ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కావున ఈ రోడ్లకు మంచినీటి పైపు లైను వేయవలసినదిగా కోరుచున్నాను.

1) పేపరు కొట్టు రోడ్డు
2) బేతేలు ప్రార్థనా మందిరం రోడ్డు
3) బేతేలు ప్రార్థనా మందిరం పక్క రోడ్డు
4) చెకోడీ కంపెనీ రోడ్డు
5) సెల్ టవర్ రోడ్డు
6) 10 అడుగుల రోడ్డు
7) బీరువాల కంపెనీ రోడ్డు
8) నెయ్యి కంపెనీ రోడ్డు
9) సీతారామ కాలనీ 4వ రోడ్డు
10) సీతారామ కాలనీ 5వ రోడ్డు
11) సీతారామ కాలనీ 6వ రోడ్డు

ఈ వీధులకు కొత్త పైపు లైను వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

199/628- డివిజన్ లో కాలువలు చాలా సంవత్సరాల క్రింద కట్టటం వలన కాలువల కల్వర్ట్ లు విరిగి పోయినవి. కాలువలో మురికినీరు సరిగా వెళ్లక కాలువలు మునిగిపోతున్నాయి. కాలువలు తీయటానికి ఇబ్బందిగా ఉన్నది. ఈ రోడ్లలో న్యూ రాజరాజేశ్వరీ పేటలో కుమార్ టీ స్టాల్ దగ్గర, ప్రభువు ప్లాస్టిక్ కంపెనీ దగ్గర, మసీదు రోడ్డు, అక్కమ్మ హోటల్ దగ్గర కేర్ & షేర్ స్కూల్ బ్యాక్ రోడ్డు, కనకదుర్గమ్మ గుడి దగ్గర, పోలీస్ స్టేషన్ వెనకాల రోడ్డు, రాంబాబు టీ స్టాల్ రోడ్డు, గాయత్రీ చికెన్ రోడ్డు, దేవినేని వెంకట రమణా రోడ్డు. ఈ పైన తెలుపబడిన రోడ్లలో కల్వర్ట్లు విరిగిపోయి, కిందికి దిగిపోయి సరిగ్గా కాలువలో నీళ్ళు వెళ్ళటం లేదు. కావున కొత్త కల్వర్టులను వేయవలసినదిగా కోరుచున్నాను.

200/629- డివిజన్ లో పోలీస్ స్టేషన్ ఎదురుగా 9 రోడ్లు, న్యూ రాజరాజేశ్వరీ పేట లో అపార్టుమెంట్స్ బ్యాక్ సైడ్ 8 రోడ్లు, సీతారామనగర్ ఆంజనేయస్వామి గుడి రోడ్డులలో **అండర్ గ్రౌండ్ డ్రైనేజీ** వేయవలసినదిగా కోరుచున్నాను.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

**Council Addl.Agenda (U/s.88K) for the Council Meeting Dt.30-09-2021**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

***

201/630- 14 ఆర్థిక సంఘ నిధులతో LPG గ్యాస్ ద్వారా నడపబడు హిందూ బరియల్ గ్రౌండ్ దహన వాటికల ప్రాజెక్టును 38వ డివిజన్ లోని భవానీపురం నందు మరియు 60వ డివిజన్ లోని అజిత్ సింగ్ నగర్ నందు రూ.247.00 లక్షలతో ప్రాజెక్టు నిర్మాణము చేయడమైనది. ప్రస్తుతము ఈ రెండు దహన వాటికలు నిర్మాణము పూర్తి చేసుకొని వినియోగించుకొనుటకు సిద్ధముగా ఉన్నవి. కౌన్సిల్ వారి CR.No.293, dt.15-07-2021 ప్రకారం సదరు అంశముతో పాటు విద్యాధరపురంలో నిర్మించిన దహన వాటికకు సంబంధించిన నిర్వహణ సిబ్బంది ఏర్పాటు నిమిత్తము, ఆఫీసు వారు తీసుకున్న చర్యలతో తదుపరి సమావేశము ముందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. సదరు కౌన్సిల్ వారి తీర్మానము ప్రకారం ఈ రెండు దహన వాటికల నిర్వహణ కొరకు ఈ క్రింది సిబ్బందిని ఏర్పాటు చేసి షిఫ్టుల వారీగా నిర్వహణ చేపట్టవలసియున్నది. సిబ్బంది వివరములు మరియు ఒక నెలకు అగు వేతనములు ఈ క్రింది విధముగా ఉండును.

| క్రమ సంఖ్య | దహన వాటిక పేరు | ప్లాంట్ ఆపరేటర్లు | హెల్పర్లు (మృతదేహాన్ని ఫర్నేస్ లలో ఉంచడానికి) | సెక్యూరిటీ గార్డ్స్ | సిబ్బంది వేతనము | ఒక నెలకు అగు ఖర్చు |
|---|---|---|---|---|---|---|
| 1 | భవానీపురం దహన వాటిక | 1 (ఒక్కరికి 15,000 చొప్పున) | 4 (ఒక్కొక్కరికి 12,000 చొప్పున) | 1 (ఒక్కరికి 12,000 చొప్పున) | 1 x 15000 = 15,000<br>4 x 12000 = 48,000<br>1 x 12000 = 12,000 | 75,000.00 |
| 2 | అజిత్ నగర్ దహన వాటిక | 1 (ఒక్కరికి 15,000 చొప్పున) | 4 (ఒక్కొక్కరికి 12,000 చొప్పున) | 1 (ఒక్కరికి 12,000 చొప్పున) | 1 x 15000 = 15,000<br>4 x 12000 = 48,000<br>1 x 12000 = 12,000 | 75,000.00 |
| | **మొత్తము (12 మంది) ఒక నెలకు** | | | | | **1,50,000.00** |

ఈ రెండు దహన వాటికలలో సిబ్బందితో ఒక సంవత్సర కాలము నిర్వహణకు అగు వేతనములు ఖర్చు వివరములు:

| **భవానీపురం దహన వాటిక** | **అజిత్ సింగ్ నగర్ దహన వాటిక** |
|---|---|
| (12 x 75,000 / ఒక నెలకు) = 9,00,000.00 | (12 x 75,000 / ఒక నెలకు) = 9,00,000.00 |
| ESI @ 3.25% = 29,250.00 | ESI @ 3.25% = 29,250.00 |
| EPF @ 13% = 1,17,000.00 | EPF @ 13% = 1,17,000.00 |
| GST @ 18% = 1,62,000.00 | GST @ 18% = 1,62,000.00 |
| సర్వీస్ ఛార్జెస్ 5% = 45,000.00 | సర్వీస్ ఛార్జెస్ 5% = 45,000.00 |
| **మొత్తము = 12,53,250.00** | **మొత్తము = 12,53,250.00** |

పై తెలిపిన పట్టిక నందలి సిబ్బందిని 38వ డివిజన్ లోని భవానీపురం నందు మరియు 60వ డివిజన్ లో అజిత్ సింగ్ నగర్ నందు నిర్మించిన హిందూ బరియల్ గ్రౌండ్స్ ను LPG గ్యాస్ ద్వారా నడపబడు దహన వాటిక నిర్వహణకు 12 మంది సిబ్బందిని ఒక సంవత్సరము పాటు వినియోగించుకొనుటకు తయారు చేసిన అంచనా మొత్తము రూ.25,06,500/- (12,53,250 + 12,53,250) (అక్షరాలా ఇరవై ఐదు లక్షల ఆరు వేల ఐదు వందలు మాత్రమే) ను నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుంచి వెచ్చించుటకు అవసరమగు పరిపాలన అనుమతి మంజూరు కొరకు మరియు సిబ్బందిని ఏజెన్సీ ద్వారా టెండర్లు పిలిచి నియమించుకొనుటకు తయారు చేసిన ప్రియాంబుల్ ను కౌన్సిల్ ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.E3-107487/2021)

సెక్రటరీ i/c,

విజయవాడ నగరపాలక సంస్థ.

**Council Addl.Agenda (U/s.88K) for the Council Meeting Dt.30-09-2021**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి 30వ వార్డు మెంబరు గారైన శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి గారు మరియు స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీ తంగిరాల రామిరెడ్డి 2) శ్రీ కొంగితల లక్ష్మీపతి 3) శ్రీ కలపాల అంబేద్కర్ 4) శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ గార్లచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

***

202/631- గౌరవనీయులైన సెంట్రల్ శాసన సభ్యులు శ్రీ మల్లాది విష్ణు గారి సూచనల మేరకు నగర అభివృద్ధి కొరకు ఈ క్రింద ఉదహరించిన ఆక్రమణలు తొలగించవలసినదిగా కోరున్నాము.

1) మధ్యకట్ట బుడమేరు (వరద ముంపు ప్రాంతం) లోని ఆక్రమణలు
2) భాను నగర్ ప్రైవేటు స్థలం మరియు రోడ్డు మార్జిన్ లు
3) రామకృష్ణాపురం – దేవీనగర్ (పార్కు వైపు)
4) SRR & CVR గవర్నమెంట్ కాలేజి వెనుక వైపు (రైవస్ కాలువ గట్టు)
5) వంతెన ప్రతిపాదన కొత్త వంతెన దగ్గర (నీటి పారుదల శాఖ)
6) దేవీనగర్ 4వ రోడ్డు చివర ఉన్న అవుట్ ఫాల్ డ్రైన్ దగ్గర ఉన్న ఆక్రమణ ఇళ్ళు తొలగించవలెను.
7) వంతెన నిర్మాణ ప్రతిపాదన గుణదల బుడమేరు మీద (నీటి పారుదల శాఖ)
8) ప్రతిపాదిత వంతెన విజయవాడ సిటీ పరిధిలో బుడమేరు కాలువ మీద (నీటి పారుదల శాఖ)

కావున, దయచేసి పైన ప్రతిపాదించిన వాటిని తక్షణమే ఆక్రమణలు తొలగించి పై అంశములకు తదుపరి చర్యలు ప్రారంభించవలసినదిగా కోరుచున్నాము.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

ది.30-09-2021 గురువారం ఉదయం గం.10-30 ని.లకు జరిగిన

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

సభ్యుల హాజరు

| | | | |
|---|---|---|---|
| 1) | **శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి,** | 31) | శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానా రెడ్డి |
| | మేయరు మరియు సభాధ్యక్షులు. | 32) | శ్రీమతి పెనుమత్స శిరీష |
| | | 33) | శ్రీ చన్నగిరి రామమోహన రావు |
| 2) | **శ్రీమతి బెల్లం దుర్గ,** | 34) | శ్రీ వల్లూరి ఎన్.డి.ఎస్.ఎస్.మూర్తి |
| | డిప్యూటీ మేయరు. | 35) | శ్రీమతి బండి శివ శక్తి నాగేంద్ర పుణ్యశీల |
| | | 36) | శ్రీమతి బలసాని మణెమ్మ |
| 3) | **శ్రీమతి అవుతు శ్రీశైలజ,** | 37) | శ్రీ మండేపూడి ఛటర్జీ |
| | డిప్యూటీ మేయరు. | 38) | శ్రీమతి షేక్ రహమతున్నీసా |
| | | 39) | శ్రీ గుడివాడ నరేంద్ర రాఘవ |
| 4) | ఉద్దంటి సునీత | 40) | శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి |
| 5) | శ్రీమతి అంబడిపూడి నిర్మలకుమారి | 41) | శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్ |
| 6) | కుమారి భీమిశెట్టి ప్రవల్లిక | 42) | శ్రీమతి పడిగపాటి చైతన్యా రెడ్డి |
| 7) | శ్రీ జాస్తి సాంబశివ రావు | 43) | శ్రీ బాపటి కోటిరెడ్డి |
| 8) | శ్రీ కలపాల అంబేద్కర్ | 44) | కుమారి మైలవరపు మాధురీ లావణ్య |
| 9) | శ్రీ వియ్యపు అమరనాథ్ | 45) | శ్రీమతి గంగ గోదావరి |
| 10) | శ్రీమతి మెరకనపల్లి మాధురి | 46) | శ్రీమతి అత్తలూరి ఆదిలక్ష్మి |
| 11) | శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి | 47) | శ్రీ బుల్లా విజయకుమార్ |
| 12) | శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ | 48) | శ్రీ బోయి సత్యబాబు |
| 13) | శ్రీమతి దేవినేని అపర్ణ | 49) | శ్రీ మరుపిళ్ళ రాజేష్ |
| 14) | శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్ | 50) | శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు |
| 15) | శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్ | 51) | శ్రీ అబ్దుల్ అకీబ్ అర్షద్ |
| 16) | శ్రీ చింతల సాంబశివ రావు | 52) | శ్రీ శీరంశెట్టి పూర్ణచంద్రరావు |
| 17) | శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక | 53) | శ్రీ యలకల చలపతి రావు |
| 18) | శ్రీ తంగిరాల రామిరెడ్డి | 54) | శ్రీమతి ఇసరపు దేవి |
| 19) | శ్రీ వెంకట సత్యనారాయణ | 55) | శ్రీమతి మొహమ్మద్ షాహీనా సుల్తానా |
| 20) | శ్రీమతి మొహమ్మద్ రెహానా నాహిద్ | 56) | శ్రీమతి కంచి దుర్గ |
| 21) | శ్రీ అడపా శేషగిరి | 57) | శ్రీమతి ఉమ్మడి రమాదేవి |
| 22) | శ్రీమతి పుప్పాల నరసకుమారి | 58) | శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి |
| 23) | శ్రీ తాటిపర్తి కొండారెడ్డి | 59) | శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ |
| 24) | శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి | 60) | శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ |
| 25) | శ్రీమతి కుక్కల అనిత | | **కో-ఆప్టెడ్ మెంబర్లు:** |
| 26) | శ్రీమతి బంకా శకుంతలా దేవి | 1) | శ్రీ నందెపు జగదీష్ |
| 27) | శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి | 2) | శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ |
| 28) | శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి | 3) | శ్రీ ముసునూరు సుబ్బారావు |
| 29) | శ్రీమతి వీరమాచనేని లలిత | 4) | శ్రీ సయ్యద్ అలీమ్ |
| 30) | శ్రీ కొంగితల లక్ష్మీపతి | 5) | శ్రీమతి జి.సుభాషిణి |

**ఎక్స్-అఫీషియో సభ్యులు:**

| | |
|---|---|
| 1) | శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు, దేవాదాయ శాఖ మంత్రివర్యులు మరియు విజయవాడ పశ్చిమ నియోజక వర్గపు శాసన సభ్యులు. |
| 2) | శ్రీ మల్లాది విష్ణువర్ధన్, విజయవాడ మధ్య నియోజక వర్గపు శాసన సభ్యులు. |
| 3) | శ్రీమతి ఎమ్ డి. కరీమున్నీసా, శాసన మండలి సభ్యులు. |

సభకు గౌరవ మేయరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు అధ్యక్షత వహించినారు.

ది.28-07-2021న జరిగిన సభ తీర్మానమును శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు, శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు, శ్రీ జాస్తి సాంబశివ రావు, 8వ వార్డు మెంబర్లు వ్యతిరేకించినారు. Y.S.R.C.P. ఫ్లోర్ లీడర్ శ్రీ వెంకట సత్యనారాయణ గారు పై సభ్యుల వాదనను వ్యతిరేకించినారు.

| | |
|---|---|
| 1/430 | ధృవపరచడమైనది. |
| 2/431 | ప్రశ్నలు - జవాబులు |
| 3/432 | 2022-2023 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో సదరు అంశము సూచించవలసినదిగా ఖాళీగా వున్న షాపింగ్ కాంప్లెక్స్ లు భర్తీ చేయడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 4/433 | చీఫ్ ఇంజనీర్ గారు, సిటీ ప్లానర్ గారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారు సదరు రోడ్డును పరిశీలించి స్థల యజమానితో చర్చలు జరిపి పూర్తి వివరములతో తదుపరి సమావేశము నందు వుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 5/434 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 6/435 | ఆఫీసు సూచన ఆమోదించుచూ గ్రీన్ బెల్ట్ మరియు సెంట్రల్ మీడియన్ కు సంబంధించిన అంచనాలు ఆమోదిస్తూ ఖర్చులో విజయవాడ నగరపాలక సంస్థ ఆయా ప్రాంత పంచాయితీలను వాటాదారులుగా చేయవలసినదిగా కృష్ణాజిల్లా కలెక్టర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 7/436 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 8/437 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 9/438 | నగరపాలక సంస్థకు చెందిన పెద్ద టిప్పర్ వాహనములు సక్రమముగా పని చేయుచున్నందున వాటి ద్వారానే చెత్తను తరలించు ప్రక్రియ కొనసాగించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 10/439 | ర్యాటిఫై చేయడమైనది. |
| 11/440 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 12/441 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 13/442 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 14/443 | ర్యాటిఫై చేయడమైనది. |
| 15/444 | వాయిదా వేయడమైనది. |
| 16/445 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 17/446 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 18/447 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 19/448 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 20/449 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 21/450 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 22/451 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 23/452 | వాయిదా వేయడమైనది. |

| | |
|---|---|
| 24/453 | G.O.Ms.No.142 of Finance (HR.I-Plg. & Policy) Department, dt.27-08-2018 ను కౌన్సిల్ తీర్మానము నెం.51, తేది.22-06-2019 నందు రికార్డు చేయబడినందున అమలు చేయుటకు సదరు G.O. లో తెలుపబడిన Basic Pay Rs.13,000/- లను ది.27-08-2018 నాటి నుండి చెల్లించుటకు ఆమోదము తెలుపుచూ తీర్మానించడమైనది. |
| 25/454 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 26/455 | రికార్డు చేయడమైనది. |
| 27/456 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 28/457 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 29/458 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 30/459 | రికార్డు చేయడమైనది. |
| 31/460 | ది.16-12-2020న ఈ కార్యాలయము ద్వారా ప్రభుత్వ ఉత్తర్వులు కోరియున్నారు. తదుపరి మరియొకసారి ప్రభుత్వం ముందుకు ఈ అంశమును తీసుకు వెళ్ళవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 32/461 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 33/462 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 34/463 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 35/464 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 36/465 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 37/466 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 38/467 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 39/468 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 40/469 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 41/470 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 42/471 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 43/472 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 44/473 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 45/474 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 46/475 | నగరపాలక సంస్థ 2022-2023వ సంవత్సరం బడ్జెట్ నుండి వార్డు బడ్జెట్ నిధులు కేటాయించుటకు తీర్మానించడమైనది. |
| 47/476 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 48/477 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 49/478 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 50/479 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 51/480 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 52/481 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 53/482 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 54/483 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 55/484 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 56/485 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 57/486 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 58/487 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 59/488 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 60/489 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 61/490 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 62/491 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 63/492 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 64/493 | 10/439వ అంశము నందు సదరు కేటాయింపులు జరిగినవని సభ్యులకు తెలియజేయడమైనది. |
| 65/494 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 66/495 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 67/496 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది. |
| 68/497 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 69/498 | రాష్ట్ర ప్రభుత్వమునకు రిఫర్ చేయడమైనది. |
| 70/499 | గత కౌన్సిల్ లో TIDCO ఇళ్ళ నిర్మాణాల కేటాయింపులపై ACB ఎంక్వయిరీ కోరియున్నాము. విచారణ అనంతరము తగు చర్యలు తీసుకొనుటకు ఆమోదించడమైనది. |
| 71/500 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 72/501 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 73/502 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 74/503 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 75/504 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 76/505 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 77/506 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 78/507 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 79/508 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 80/509 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 81/510 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 82/511 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 83/512 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 84/513 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 85/514 | ఆఫీసు వారు వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదన ఆమోదించుచూ తీర్మానించడమైనది. |
| 86/515 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 87/516 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 88/517 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 89/518 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 90/519 | ఆఫీసు రిమార్క్యులు కోరడమైనది. |
| 91/520 | 40/465వ అంశము నందు వీధి దీపాల సామాగ్రిని కొనుగోలు చేయుటకు ఆమోదించడమైనది. కావున సమస్యను అధికారులు పరిష్కరించగలరని సభ్యులకు తెలియజేయడమైనది. |
| 92/521 | ఆఫీసు రిమార్క్యులు కోరడమైనది. |
| 93/522 | సాధికార సర్వే జరిపించి సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 94/523 | ఆఫీసు రిమార్క్యులు కోరడమైనది. |
| 95/524 | సాధికార సర్వే జరిపించి సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 96/525 | రాష్ట్ర ప్రభుత్వమునకు రిఫర్ చేయడమైనది. |
| 97/526 | ఆఫీసు రిమార్క్యులు కోరడమైనది. |
| 98/527 | ఆఫీసు రిమార్క్యులు కోరడమైనది. |
| 99/528 | ఆఫీసు రిమార్క్యులు కోరడమైనది. |
| 100/529 | రాష్ట్ర ప్రభుత్వమునకు రిఫర్ చేయడమైనది. |
| 101/530 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 102/531 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 103/532 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 104/533 | రాష్ట్ర ప్రభుత్వమునకు రిఫర్ చేయడమైనది. |
| 105/534 | ఆఫీసు రిమార్క్యులు కోరడమైనది. |
| 106/535 | 12/441వ అంశము నందు కేటాయింపులు జరిగినవి. |
| 107/536 | ఆఫీసు రిమార్క్యులు కోరడమైనది. |
| 108/537 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది. |
| 109/538 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 110/539 | గత కౌన్సిల్ లో TIDCO ఇళ్ళ నిర్మాణాలు, కేటాయింపులపై ACB ఎంక్వయిరీ కోరియున్నాము. విచారణ అనంతరము తగు చర్యలు తీసుకొనుటకు ఆమోదించడమైనది. |
| 111/540 | సాధికార సర్వే జరిపించి సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 112/541 | ఆఫీసు రిమార్క్యులు కోరడమైనది. |
| 113/542 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 114/543 | ఆఫీసు రిమార్క్యులు కోరడమైనది. |
| 115/544 | ఆఫీసు రిమార్క్యులు కోరడమైనది. |
| 116/545 | ఆఫీసు రిమార్క్యులు కోరడమైనది. |
| 117/546 | ఆఫీసు రిమార్క్యులు కోరడమైనది. |
| 118/547 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 119/548 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 120/549 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 121/550 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 122/551 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 123/552 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 124/553 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 125/554 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 126/555 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 127/556 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 128/557 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 129/558 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

**సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండా లోని అదనపు అంశములు**

| | |
|---|---|
| 130/559 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 131/560 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 132/561 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 133/562 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 134/563 | 40/469వ అంశము నందు సమస్య పరిష్కరించడమైనది. |
| 135/564 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 136/565 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 137/566 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 138/567 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 139/568 | 12/441వ అంశము నందు విద్యా వాలెంటీర్లను ఏర్పాటు చేయడమైనది. |
| 140/569 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 141/570 | వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 142/571 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 143/572 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 144/573 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 145/574 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 146/575 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 147/576 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 148/577 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 149/578 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 150/579 | స్థలం పరిశీలించి ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 151/580 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 152/581 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 153/582 | రాష్ట్ర ప్రభుత్వమునకు రిఫర్ చేయడమైనది. |

| | |
|---|---|
| 154/583 | నాడు-నేడు పనులలో సదరు పనులు వెంటనే పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 155/584 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 156/585 | నాడు-నేడు పనులలో సదరు పనులు వెంటనే పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 157/586 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 158/587 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 159/588 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 160/589 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 161/590 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 162/591 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 163/592 | లక్షలాది భక్తులు విజయవాడ వచ్చు సందర్భముగా కనీస వసతులు కల్పించడం మన అందరి అదృష్టంగా భావించుచూ సదరు ప్రతిపాదనను తిరస్కరించడమైనది. |
| 164/593 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 165/594 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 166/595 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 167/596 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 168/597 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 169/598 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 170/599 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 171/600 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 172/601 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 173/602 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 174/603 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 175/604 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 176/605 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 177/606 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 178/607 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 179/608 | ప్రతిపాదన ఆమోదించడమైనది. TDP సభ్యులు ఈ అంశముపై నిరసన వ్యక్తము చేయుచూ వాక్ అవుట్ చేసినారు. |
| 180/609 | ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము స్కూల్ ప్రాంగణములో సచివాలయాలు నిర్మించరాదు. సచివాలయం నిర్మాణం కోసం మరియు కమిటీ హాలు కోసం స్థల పరిశీలన చేసి ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశము ముందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 181/610 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 182/611 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 183/612 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 184/613 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 185/614 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 186/615 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 187/616 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 188/617 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 189/618 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 190/619 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 191/620 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 192/621 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 193/622 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 194/623 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 195/624 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 196/625 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 197/626 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 198/627 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 199/628 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 200/629 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |

**కార్పోరేషన్ చట్టములోని సెక్షన్ – 88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే**

**ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

| | |
|---|---|
| 201/630 | ఆమోదించడమైనది. |
| 202/631 | ఆమోదించడమైనది. |

గౌరవ మేయరు గారి ప్రకటనతో సాయంత్రం గం.04-30 ని.లకు సమావేశము ముగిసినది.

సం./- రాయన భాగ్యలక్ష్మి,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.